ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

సోమవారము, మార్చి 22, 2010

13 వ శా. స. IV సమావేశము, వాల్యూం -- IV నంబరు --6

శక సంవత్సరము – 1932, చైత్రం – 1

## MONDAY, THE 22nd MARCH, 2010

**13 L.A. IV SESSION, VOL—IV No. - 6**

**1 - Chaitra, 1932 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీ పి. రవీందర్ రెడ్డి<br>శ్రీమతి ఎ. బెనడిక్టా స్వామి<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎల్. తిరుమలరావు |

------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

**( 13వ శాసనసభ : )**

**(4వ సమావేశము : 24 వ రోజు)**

**సోమవారము, మార్చి 22, 2010**

**సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )**

----------

## విషయ సూచిక

**1.** సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల అనుమతి గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

4. 2010–2011 సంవత్సరానికి వార్షిక ఆదాయ–వ్యయ పట్టిక (బడ్జెట్)

i) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు

ii) సంక్షేమ డిమాండ్లపై చర్చ (కొనసాగింపు)

5. ప్రకటన

2009–2010 సంవత్సరపు సప్లిమెంటరీ ఎస్టిమేట్లపై చర్చను 29.3.2010న చేపట్టడం గురించి

--------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల అనుమతి గురించి

(తెలుగుదేశంపార్టీకి చెందిన గౌరవసభ్యులు తమతమ సీట్లలో నిలబడి ఉన్నారు.)

శ్రీ ఎర్రబెల్లి దయాకరరావు(పాలకుర్తి): సభ రోజులకు రోజులు వాయిదా వేస్తే ఎలా సర్? సమస్యలు ఎట్లా పరిష్కారం అవుతాయి?

MR.SPEAKER: Adjournment Motion given notice of by Sri P. Ramesh Babu and others regarding the reported ill effects of cervical cancer vaccine is disallowed.

Adjournment Motion given notice of by Sri G.Mallesh Garu and others regarding the alleged non-handing over of lands to the eligible landless poor after issue of pattas is disallowed.

Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy Garu regarding the need for discussion on the allocation of funds, expenditure incurred and progress achieved in the matter of welfare of daliths during the last five years is disallowed.

Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy Garu regarding the inability of ryots in getting minimum support price for paddy from private traders since FCI, MARKFED and IKP are not coming forward to purchase paddy is disallowed.

Question No.1598 Minister for Health and Family Welfare.

శ్రీ ఎర్రబెల్లి దయాకరరావు: ఉపాధి హామీలో పెద్దయెత్తున అవినీతి జరుగుతోంది, చర్చ పెట్టండి సర్. ఏదీ డిస్కషన్‌కు రావటంలేదు సర్.

(INTERRUPTIONS FROM OPPOSITION PARTIES)

MR.SPEAKER: I will speak to the leaders in the tea break. We will decide in which form and which way they will be taken up. It is not proper. Please resume your seats.

(INTERRUPTIONS CONTINUED)

పదేపదే కోరినా మీరు హౌస్‌ను డిస్టర్బ్‌చేస్తూ నిష్కారణంగా హౌస్ ప్రొసీడింగ్స్‌ను స్టాల్ చేయటం మంచిది కాదు. పదేపదే కోరటం జరిగింది. అరగంటసేపు హౌస్‌ను ఎడ్‌జర్న్ చేసిన తరువాత కూడా మరలా కోరాను. It is not proper. I request you to take your seats. Let us take up

the question hour. We will decide as to how we will take up today. ఎంప్లాయ్‌మెంట్ గ్యారెంటీ స్కీమ్‌పైన డిస్కషన్ ఏవిధంగా తీసుకుందామనేది we will decide. Now, Minister for Health.

శ్రీ దానం నాగేందర్ (ఆరోగ్యశాఖమంత్రి): అధ్యక్షా,....................(అంతరాయం)

(శ్రీ జె. రంగారెడ్డి ఈసందర్భంగా ''వరి ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతుధర ఇప్పించాలి'' అని వ్రాసి ఉన్న ప్లేకార్డ్‌ను ప్రదర్శించారు)

(INTERRUPTIONS)

డా.డి.ఎల్.రవీంద్రారెడ్డి(రవీంద్రారెడ్డి): అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలో infant mortality rate తగ్గించేందుకు .........................(అంతరాయం)

MR.SPEAKER: It seems you are not serious about the Business of the House. I can't help it. This has been happening everyday. ప్రతిరోజు ఈవిధంగా చేసుకుంటూపోతే I can't help it. Yes, D.L.Ravindra Reddy Garu.

DR.D.L. RAVINDRA REDDY: It is an important question Sir. హౌస్ ఆర్డర్‌లో ఉంటే ఉపయోగం జరుగుతుంది.

MR.SPEAKER: They are not listening to my appeal. What to do? మీరే చెప్పండి. Yes, Minister for Legislative Affairs.

శ్రీ ధర్మాన ప్రసాదరావు(రెవిన్యూశాఖమంత్రి): అధ్యక్షా, నాకు మొదటినుండి ఆశ్చర్యం వేస్తుంది. డిస్కషన్‌కు ప్రభుత్వం రెడీ అని చెప్పింది. మీరు ఏ పద్ధతిలో ఎలా చేసినా రెడీ అని చెప్పాము. ఆ డిస్కషన్ తీసుకోవటానికి ఎందుకు ప్రయత్నం చేయటంలేదు? సభలో గలాభాచేసి సభ నడవకుండా చేసినందువల్ల ప్రతిపక్షానికి ఎడ్వాంటేజ్ ఏమిటో నాకు అర్ధంకావటంలేదు. నాకు ఆశ్చర్యంగా ఉంది. ప్రభుత్వం కూడా పదేపదే చెప్పింది. మంత్రిగారు చెప్పారు, ముఖ్యమంత్రిగారు చెప్పారు, మేము చెబుతున్నాము, మీవద్దకు వచ్చి చెప్పాము. డిస్కషన్‌కు రెడీగా ఉన్నాము. క్వశ్చన్ అవర్‌లోనే డిస్కషన్ కావాలంటున్నారంటే మీకు నిజంగా ఆసక్తి లేదన్న విషయం అర్ధమౌతోంది కదా? క్వశ్చన్ అవర్ జరుపుకోకుండా దీనిని వాయిదా తీర్మానంక్రింద తీసుకోవలసిన అంశమా? కాదు కదా? అపోజిషన్ రోల్‌ను మీరు ఎలా సమర్ధించుకుంటారో నాకు అర్ధంకావటంలేదు. ఇది ఎంతమాత్రం సమర్ధనీయం కాదు. స్పీకర్‌గారు పదేపదే చెబుతున్నారు.

(ఈ సందర్భంగా తెలుగుదేశంపార్టీకి చెందిన శాసనసభ్యులు స్పీకర్ పోడియంవద్దకు దూసుకు వచ్చారు.)

శ్రీ ఎర్రబెల్లి దయాకరరావు: అధ్యక్షా,.....................(అంతరాయం)

MR.SPEAKER: Please resume your seats. Let us take up the question hour. We will decide in the tea break. I request the Members to please resume their seats.

(INTERRUPTIONS CONTINUED)

The House is adjourned for half an hour.

(Then the House adjourned at 9.06 a.m.)

ఉ.**10.20**

**(విరామానంతరం సభ మరల ఉదయం 10.25 గంటలకు సమావేశమయింది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### పి.హెచ్.సి.లకు నిధులు

**ప్రశ్న నెం.231(1598)**

డా.డి.ఎల్.రవీంద్రా రెడ్డి – గౌరవనీయులైన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ విడుదల చేసిన నిధులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఇవ్వడం లేదన్న విషయం వాస్తవమేనా;

ఆ. అయితే అందుకు గల కారణాలేమిటి?

**ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి(శ్రీ దానం నాగేందర్) ః**

అ. లేదండీ.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డాక్టర్ డి.ఎల్.రవీంద్రా రెడ్డిః అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలో అంటువ్యాధులను అరికట్టాలన్న ఉద్దేశంతో భారత ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ ద్వారా నిధులిస్తుంది. ఇందులో ఎక్కువగా శాలరీస్‌కే వాడుకుంటున్నారు. 2008-09లో రూ.700 కోట్లు ఇస్తే అందులో దాదాపు వంద కోట్ల రూపాయలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఇవ్వనందువల్ల ఆ నిధులు మురిగిపోయాయన్న సమాచారముంది. అట్లాగే 2009-10 సంవత్సరంలో జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ ద్వారా మన రాష్ట్రానికి ఎంత డబ్బు వచ్చింది? ఆ డబ్బును ఏయే విభాగాలకు ఎంత ఖర్చు పెట్టారు? ఎన్ని నిధులు మురిగిపోయాయి? ఈ ప్రశ్నలకు మంత్రి గారు సమాధానం చెబితే నేను మళ్లీ ప్రశ్నలడుగుతాను.

శ్రీ ఎల్.రమణః స్పీకర్ సర్? కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజానీకానికి సాధారణంగా వచ్చే అంటువ్యాధులు, క్షయ, అంధత్వం, కుష్టు మొదలైన వ్యాధుల నివారణ కోసం నిధులిస్తే అవి పూర్తిగా ఉపయోగించనందువలన రూ.450 కోట్ల వరకు మిగిలిపోయాయి. అ నిధులను ఎప్పటిలోగా ఖర్చు పెడతారో చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను. అదేవిధంగా గత నాలుగు సంవత్సరాలుగా రూ.673 కోట్లు అంటే 2005-06లో రూ.76 కోట్లు, 2006-07లో రూ.88 కోట్లు, 2007-08లో రూ.124 కోట్లు, 2008-09లో రూ.345 కోట్లు ఖర్చు చేయనందువల్ల మిగిలిపోయాయన్న సమాచారం మాకుంది. ఈ సంవత్సరంలో పిహెచ్‌సిలకు ఆరువేల కోట్లరూపాయలు అవసరమవుతాయని అధికారులు అంచనా వేయగా కేవలం రూ.4,294 కోట్లు మాత్రమే ఇచ్చారు.

ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు తగిన నిధులు కేటాయించకుండా మరొకవైపు కేంద్రం ఇచ్చిన నిధుల్ని ఖర్చు చేయని విషయం గురించి మంత్రి గారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను. అదేవిధంగా కేంద్రం 2003లో యూనివర్సల్ హెల్త్ స్కీం క్రింద ఒక కుటుంబానికి ఐదుగురు సభ్యులకు వర్తించే విధంగా రూ.150/-లు రాష్ట్ర ప్రభుత్వం భరించినట్లయితే రూ.300/-ల చొప్పున సబ్సిడీ ఇచ్చి ఆ కుటుంబంలోని వారు సాధారణ వ్యాధులకు స్థానిక ఆసుపత్రులలో చికిత్స పొందే విధంగా ఒక పథకాన్ని అమలు చేస్తున్నది.నేను గత సంవత్సరం కూడా దీనిపై అప్పటి ముఖ్యమంత్రి గారిని ప్రశ్నించడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ః త్వరగా పూర్తి చేయండి....

శ్రీ ఎల్.రమణః సార్, ఇది చాలా ప్రధానమైన అంశం.... నాకున్న అనుభవంతో మాట్లాడుతున్నాను. ఆ స్కీం క్రింద ఒక కుటుంబానికి సంవత్సరానికి రూ.30 వేలు సాధారణ వ్యాధుల చికిత్స కోసం ఇచ్చే అవకాశమున్నది. కాబట్టి ప్రభుత్వం అలాంటి పథకాన్ని చేపట్టే అవకాశమున్నదా చెప్పాలని కోరుతున్నాను.

ఉ.10.30

డాక్టర్ యన్. జయప్రకాశ్ నారాయణ (కూకట్‌పల్లి)ః అధ్యక్షా, ఈ దేశంలోని గ్రామీణ ప్రాంతాలలో వైద్యసేవలు, ఆరోగ్య సేవలను మెరుగుపరచడం కోసం ఈ జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్‌ను తీసుకొచ్చారు. ఆ మిషన్ కోసం డాక్యుమెంటరీ రాసింది నేను. దురదృష్టమేమంటే, ఈ రాష్ట్రంలో చూస్తే కనీసం పాము కాటు వైద్యానికి కూడా పిహెచ్‌సి లలో చాలా చోట్ల వైద్య సౌకర్యాలు లేవు. ఇది కఠోరమైన వాస్తవం . నేను స్వయంగా చాలా చోట్ల గమనించాను. పిహెచ్‌సి లలో 24 గంటలూ ప్రసూతి సేవలు, ఎమర్జన్సీ సేవలు అందుబాటులో వుండేలా ఏర్పాట్లు చేయడం ఈ National Rural Health Mission లో ప్రధానమైన భాగం . మన రాష్ట్రంలో ఈ 24 గంటలు పని చేసే హాస్పిటల్స్‌ను ఎన్ని ఏర్పాటు చేశారు? ప్రస్తుత పరిస్థితి ఏమిటి? డాక్టర్లను ఎంతవరకు ఏర్పాటు చేశారు? చాలా పిహెచ్‌సి లలో విద్యుత్ లేదు. కోల్డ్ స్టోరేజీ మెయిన్‌టెయిన్ చేయడానికి విద్యుత్ సౌకర్యం లేదు. ఆరోగ్య మంత్రులుగా వున్నటువంటి వారి నియోజకవర్గాలలోని పిహెచ్‌సిలలో కొన్ని చోట్ల నేను చూశాను, అక్కడ డాక్టర్ల నియామకాలు లేవు, నియామకాలు చేసిన చోట్ల జిల్లా

కేంద్రాలలో సొంత ప్రాక్టీసు చేస్తూ డాక్టర్లు నెలకొకసారి పిహెచ్‌సి లకు వస్తున్నారు, పట్టించుకునే వాడే లేడు. బాగా వెనుకబడిన బీహార్ వంటి రాష్ట్రాలు కూడా ఈ National Rural Heal Mission ను బాగా ఉపయోగించుకుంటున్నాయి. అయితే మన రాష్ట్రంలో దీనిమీద ఎటువంటి అవగాహన లేదు. ఏ రకమైన ఆలోచన లేదు. ఈ విషయాల మీద నిర్ధిష్టంగా సమాధానం చెప్పడానికి మంత్రిగారు శ్రద్ధ తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ దానం నాగేందర్ ః అధ్యక్షా, గౌరవ సభ్యులు డి.యల్. రవీంద్రారెడ్డిగారు అడిగిన ప్రశ్నకు సమాధానం ఏమంటే– 2005–06 లో నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ క్రింద రూ. 1742.86కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. 2009–10 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం నుండి నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ ద్వారా రాష్ట్రానికి రూ. 860.63 కోట్లు రావడం జరిగింది. గ్రామీణ ప్రాంతాలలో పిహెచ్‌సిలను అప్‌గ్రేడ్ చేయడం, కావలసిన పరికరాలు ప్రొవైడ్ చేయడం, గ్రామీణ ప్రాంతాలలో సరైన వైద్య, ఆరోగ్య సౌకర్యాలు ఏర్పాటు చేయడం ఈ నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ యొక్క ప్రధానమైన లక్ష్యం . 2009–10 సంవత్సరానికి సంబంధించి ఈ నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ క్రింద రాష్ట్రంలో రూ. 655.91కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. 2009–10 సంవత్సరంలో పిహెచ్‌సి/హాస్పిటల్ డెవలప్‌మెంటు క్రింద రూ. 23.16కోట్లు, యునైటెడ్ ఫండ్స్ క్రింద రూ. 7.40కోట్లు, యునైటెడ్ ఫండ్స్ ఫర్ సబ్‌సెంటర్స్ క్రింద రూ.14.47కోట్లు, విలేజ్ హెల్త్ శానిటేషన్ క్రింద రూ. 22.18కోట్లు, 24గంటలు పనిచేసే యంసిహెచ్‌సి ల కోసం రూ. 10.40కోట్లు, మొత్తం సుమారుగా రూ. 74.27కోట్లు విడుదల చేయడం జరిగింది. దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం అప్రూవల్ ఇచ్చిన రూ. 860కోట్లకు గాను ఇప్పటి వరకు మేము ఖర్చు పెట్టింది రూ. 655.91కోట్లు .

గౌరవ సభ్యులు రమణ గారు మాట్లాడుతూ– ఈ నిధులను సక్రమంగా వినియోగించుకోలేక పోవడంతో, అవి unspend గా వుండిపోయి, ఆ డబ్బంతా తిరిగి వెళ్లిపోతోందని అన్నారు. పిహెచ్‌సి డెవలప్‌మెంటు కమిటీలలో సభ్యులుగా యంపిటిసిలు వున్నారు. ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్‌గారి ద్వారా నేను పది, పదిహేను రోజులకు ఒకసారి వీడియో కాన్ఫరెన్స్ కండక్ట్ చేయించడం జరుగుతోంది. అక్కడ ఉన్నటువంటి పిహెచ్‌సి, సిహెచ్‌సి, ఏరియా హాస్పిటల్స్ డెవలప్‌మెంటు కమిటీ, డబ్బులు ఎలా ఉపయోగించుకోవాలి తదితర అంశాలను పరిశీలించడం జరుగుతోంది. ఇప్పటికే వంద కోట్లకు పైచిలుకు నిధులు అవైలబుల్‌గా వున్నాయి. ఈ మార్చి 31 లోపల మనం ఈ డబ్బును వినియోగించుకోవలసి ఉంటుంది. రాబోయే 2010–11 కు యన్ఆర్‌హెచ్‌యం క్రింద కేంద్ర ప్రభుత్వం రూ. 1400కోట్లు విడుదల చేయడానికి ఒక ప్రతిపాదన వచ్చింది. త్వరలో ఆ డబ్బులు కూడా వస్తున్నాయి. మా డైరెక్టర్ ద్వారా డిహెచ్‌యంఓ లకు ఆదేశాలు ఇప్పించడం జరిగింది. గౌరవ సభ్యులందరినీ రిక్వెస్ట్ చేస్తున్నాను. అధికారులను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుని, మీ మీ ఏరియాస్‌లోని పిహెచ్‌సిలు, సిహెచ్‌సిలను అప్‌గ్రేడ్ చేయడానికి హాస్పిటల్ డెవలప్‌మెంటు కమిటీల ద్వారా ప్రతిపాదనలు పంపండి. ఇప్పటికే చాలా తక్కువ సమయం వుంది, ఈ సమయంలోపల కమిటీ మీటింగులు పెట్టుకుని ప్రతిపాదనలు పంపించండి. మా డిపార్టుమెంటుకు ఇప్పటికే ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పిహెచ్‌సిలు, సిహెచ్‌సిల అప్‌గ్రెడేషన్ కొరకు గానీ, ఎక్విప్‌మెంటు కోసం గానీ, డాక్టర్ల కొరతను నివారించడానికి గానీ గౌరవ సభ్యుల నుంచి ప్రతిపాదనలు వస్తున్నాయి, వాటిని పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని మా అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఎక్కడైనా లోపాలుంటే, గౌరవ సభ్యులు చెప్పిన వాటిని పరిగణనలోకి తీసుకుని వాటిని సరిజేస్తామని మనవి చేస్తున్నాను.

గౌరవ సభ్యులు జయప్రకాశ్ నారాయణ గారు మాట్లాడుతూ, 24గంటలు పని చేసే పిహెచ్‌సిలు ఎన్ని వున్నాయని అడిగారు. అటువంటివి రాష్ట్రంలో 800 ఉన్నాయి. వాటికి కావలసిన నిధులు ఇవ్వడం జరిగింది. నా రిక్వెస్ట్ ఏమంటే నియోజకవర్గాలలో ఏవైతే హాస్పిటల్ డెవలప్‌మెంటు కమిటీలున్నాయో వాటి ద్వారా మీరు డబ్బును వినియోగించుకోవడానికి ప్రయత్నం చేస్తే తప్పకుండా అప్‌గ్రెడేషన్ జరుగుతుంది, ఎక్విప్‌మెంటు ప్రొవైడ్ చేసుకోవచ్చు . ఇప్పుడే దోర్నాల నియోజకవర్గ శాసనసభ్యురాలు పర్సనల్‌గా వచ్చి రిక్వెస్ట్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడా కూడా సిబ్బంది మరియు ఎక్విప్‌మెంటు కొరత లేకుండా చూడడం ఈ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

డా. డి.యల్. రవీంద్రారెడ్డి : స్పీకర్ సార్, మంత్రిగారు ఒప్పుకున్నారు. 2009-10 లో మనకు రూ. 860 కోట్లు వచ్చాయని, అందులో రూ.659కోట్లు మాత్రమే ఖర్చయిందని ఒప్పుకున్నారు. మరి మిగతా డబ్బును ఏవిధంగా ఖర్చు పెడతారు? యన్‌ఆర్‌హెచ్‌యం అన్నది గ్రామీణ ప్రాంతాలకు సంబంధించింది కాబట్టి ఈ డబ్బులు ఉపయోగించి మనకు కొత్తగా స్టేటిక్ ప్రైమరీ హెల్త్ సెంటర్సు అంటే స్టేటిక్ ఎయన్‌యంయస్‌లు 24గంటలు పిహెచ్‌సిలలో ఏవిధంగా సర్వీసు చేస్తారో అలాగే చేయడానికి ఏర్పాటు చేయాలని కోరుతూ గౌరవ మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి నేను ఉత్తరం రాస్తూ సలహాలు ఇచ్చాను. ఈ సందర్భంగా మంత్రిగారిని విజ్ఞప్తి చేసేదేమంటే, ఈ డబ్బులు మురిగిపోతున్నాయి కాబట్టి వచ్చే సంవత్సరం మనకు వచ్చే డబ్బులు కూడా తగ్గిపోతాయి. ఎవరైనా దాతలు బిల్డింగు కట్టించి, లేదా కార్పస్ ఫండ్ ఇచ్చి, లేకపోతే ఎక్స్‌రే మిషన్లు ఇచ్చి, ఎక్విప్‌మెంటు అంతా వుండి పిహెచ్‌సి ను రన్ చేసే అవకాశం ఉన్నదాన్ని ఉపయోగించుకుని మార్చి 31 నాటికి ఈ పిహెచ్‌సి లను ఏమైనా మొదలు పెడతారా? ఈ డబ్బులు మురిగిపోకుండా ఏమైనా మీరు ప్రయత్నం చేస్తారా? దీనికి సమాధానం చెప్పాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి (బాన్స్‌వాడ): అధ్యక్షా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలన్నవి ఎక్కువ గ్రామీణ ప్రాంతాలలోనే ఉన్నాయి. ఉదాహరణకు మా నిజామాబాదు జిల్లాలో 45 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలుంటే అక్కడ డాక్టర్ల కొరత వుందని డాక్టర్ల నియామకం కోసం నోటిఫికేషన్ ఇచ్చారు. తొమ్మిది మంది డాక్టర్స్ మాత్రమే జాయిన్ అయ్యారు, 5మంది జాయిన్ కాలేదు. నాకు తెలిసినంతవరకు వాళ్లకు నెలకు రూ. 11800లు ఇస్తున్నారు. ఆ జీతాలు తక్కువగా ఉండడం మూలంగా పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసిన డాక్టర్లు గ్రామీణ ప్రాంతాలకు వెళ్లడానికి ఇష్టపడడం లేదు. వాళ్ల వేతనాన్ని పెంచి గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించడానికి మీరు నిర్ణయం తీసుకుంటారా? అలాంటి ఆలోచన ప్రభుత్వానికి వుందా? Para-medical staff -Pharmacists, Lab technicians, staff nurses posts చాలా ఖాళీగా వున్నాయి. వాటిని త్వరలో భర్తీ చేయాలని కోరుతున్నాను.

డాక్టర్ పి. రవి(పూతలపట్టు): అధ్యక్షా, మన పొరుగు రాష్ట్రాలలో యన్‌ఆర్‌హెచ్‌యం ఫండ్స్ ఉపయోగిస్తూ పిహెచ్‌సిలను సక్రమంగా అప్‌గ్రేడ్ చేసి, ఒక్కొక్క డాక్టర్ 8గంటలు పని చేయడానికి నెలకు రూ. 25వేలు ఇస్తున్నందున చాలా మంది డాక్టర్లు ఉత్సాహంతో పిహెచ్‌సి లలో జాయిన్ అవుతున్నారు. పిహెచ్‌సి లలో డాక్టర్స్ 24 గంటలు అందుబాటులో ఉంటున్నారు. అలాగే అన్ని పిహెచ్‌సి లు కూడా అప్‌గ్రేడ్

చేయబడుతున్నాయి.  పొరుగు రాష్ట్రాలలో చేసినట్లుగా చేస్తే, మన రాష్ట్రంలో కూడా చాలా మంది డాక్టర్లు పిహెచ్‌సిలలో  చేరడానికి ముందుకొచ్చే అవకాశం వుంది.  24గంటలు హాస్పిటల్స్‌లో పని చేయడానికి సిద్ధపడతారు.  నా నియోజవర్గంలో గల పూతలపట్టు మండలంలో  30 పడకల ఆసుపత్రి కట్టారు, దాన్ని ఇనాగురేషన్ చేసి సంవత్సరం పూర్తయింది.  ఇంతవరకు అక్కడ డాక్టర్లు లేక, మెడికల్ ఎక్విప్‌మెంటు లేక ఆ బిల్డింగు మూసేయబడింది. అలాగే బంగరుపాలెం మండలంలో ఒక హాస్పిటల్ అప్‌గ్రేడ్  చేశారు, కానీ డాక్టర్స్ లేరు, ఎక్విప్‌మెంటు లేదు.  కావున డాక్టర్ల పోస్టులను భర్తీ చేసి ఎక్విప్‌మెంటు ప్రొవైడ్ చేయాలని కోరుతున్నాను. థ్యాంక్యూ సార్.

ఉ 10.40

శ్రీ కె. రాంభూపాల్ రెడ్డి (పాణ్యం)ః స్పీకర్ సర్, మీద్వారా మంత్రిగారిని అడిగేదేమంటే ఎంఎల్ఏ.,లు ఏవైనా రిప్రజెంటేషన్‌లు ఇస్తే ఆ పిహెచ్‌సి హాస్పిటల్స్‌ను అభివృద్ధి చేస్తామని మంత్రిగారు చెప్పడం జరిగింది. కల్లూరు పిహెచ్‌సి హాస్పిటల్ ఫ్లడ్స్‌లో డ్యామేజీ అయింది, దానికి సంబంధించి నేను ఒక సంవత్సరం నుండి మంత్రిగారిని అడుగుతున్నాను. మొన్న వరదలలో కూడా డ్యామేజీ అయింది. ఇంతవరకు కూడా ఆ హాస్పిటల్ డెవలప్‌మెంట్ గురించి ఆలోచన చేయడం లేదు. పాణ్యం మండలంలోని హాస్పిటల్‌లో పేషెంట్ పోవడానికి, నిల వడానికి కూడా ఇబ్బందిగా వుండే పరిస్థితి వుంది. ఆ బిల్డింగ్ గురించి గత మూడు సంవత్సరాల నుండి అక్కడ వుండే బిల్డింగ్ పడగొట్టి, ఆ ప్లేస్‌లో కొత్త బిల్డింగ్ కట్టమని రిప్రజెంటేషన్ చేస్తే ఇంతవరకూ దానిని పట్టించుకున్న పాపాన పోలేదు. కనీసం ఇప్పుడైనా ఈ డబ్బులు ఖర్చు చెయ్యండి. ఇంకొకటి కూడా మీద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రోజు గ్రామ పంచాయితీలకు శానిటేషన్ గురించి, అదే విధంగా పిహెచ్‌సి హాస్పిటల్స్ డెవ లప్‌మెంట్ గురించి మీరు డబ్బులు శాంక్షన్ చెయ్యడం జరుగుతుంది. దీని మిస్‌యూజ్ గురించి మీరు ఏ విధ మైన యాక్షన్ తీసుకుంటున్నారు? ఇప్పటికే మిస్‌యూజ్ చేసిన వాళ్ల మీద మీరు ఏమి యాక్షన్ తీసుకున్నారు? ఎంతమంది మీద మీరు యాక్షన్ తీసుకున్నారు?

డా.యస్. శైలజానాథ్ (శింగనమల)ః నమస్కారం. పిహెచ్‌సిలలో ఏయన్‌యం క్వార్టర్స్ పడిపోయాయి. నా నియోజక వర్గంలోని నార్తల్‌లో , కరిమెళ్లలో పడిపోయాయి. డిమాలిష్ అయ్యే పరిస్థితిలో వున్నాయి. అంతే గాకుండా 24 గంటలు పనిచేసే హాస్పిటల్స్‌లో స్టాఫ్ ఏ మాత్రం రాత్రిపూట వుండడం లేదు. కాబట్టి వాటిని సరిచే యమని కోరుతున్నాను. అదే సమయంలో ఒక విషయం గుర్తుపెట్టుకోవాలి. ఎన్నడూ లేని విధంగా ఆ రోజున, దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు ఇప్పటి ముఖ్యమంత్రి రోశయ్య గారు ప్రత్యేకంగా మీటింగ్ ఏర్పాటు చేసి ప్రైవేటు ప్రాక్టీసు మీద బ్యాన్ తీసివెయ్యడం గానీ, పి.జి. సీట్లలో 50 శాతం నాన్-లోకల్, నాన్-క్రిటి కల్, 30 శాతం క్రిటికల్ సీట్లు ఎన్‌హేన్స్ చెయ్యడం గానీ అనేక ప్రోత్సాహకాలు ఇచ్చారు. రూరల్ ఏరియాలలో శాలరీ ఇప్పటికే తక్కువగా వుంది. కనుక ఈ ప్రోగ్రాం ఉపయోగించుకొని వారికి ఇన్‌సెంటివ్స్ క్రింద శాలరీ డబుల్ చేసే విధంగానూ, అట్లాగే ఈ డబ్బులు సరిగా ప్లాన్‌అప్ చేయకుండా ఆఖరు పది రోజులలో దీని గురించి మాట్లాడే పరిస్థితి కల్పించిన అధికారుల గురించి ఆలోచన చేయాలి. ఈ పది రోజులలో ప్రపోజల్స్ ఇస్తే మాకు శాంక్షన్ ఇస్తామని మంత్రిగారిని చెప్పమని కోరుతున్నాను.

శ్రీ దానం నాగేందర్ ః అధ్యక్షా, గౌరవ సభ్యులు డి.యల్. రవీంద్రారెడ్డి గారు కొన్ని క్వొశ్చన్‌లు ప్రత్యే కంగా అడగడం జరిగింది. గతంలో కూడా వారు ఒక రిప్రజెంటేషన్ ద్వారా ఇవ్వడం జరిగింది. అయితే

అప్పుడు కావలసినటువంటి నిధులు అన్నీ పూర్తిగా పరిశీలించి రిలీజ్ చెయ్యాలనే ఉద్దేశ్యంతోనే మేము రిలీజ్ చేయడం జరగలేదు. అయితే ఇప్పుడు తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేసేదేమంటే సుమారు 40 నుండి 50 కోట్ల రూపాయలు మేము దీనికి కావలసినటువంటివి ఇమ్మీడియట్‌గా రిలీజ్ చెయ్యడం జరిగింది. మార్చి, ఏప్రిల్ వరకు పిహెచ్‌సి మీద మీరు ఏవైతే ప్రతిపాదనలు ఇచ్చారో వాటిని అప్‌గ్రేడ్ చేసి దానికి కావలసిన సౌకర్యాలు కూడా ఇస్తామని నేను గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అన్‌స్పెండ్ మనీ గురించి వారు అడ గడం జరిగింది. వంద కోట్ల రూపాయలు వుంటే ఎక్కువ డబ్బు మీరు శాలరీస్‌కి ఉపయోగిస్తున్నారని చెప్పి రమణ గారు, డి.యల్. రవీంద్రారెడ్డి గారు అడగడం జరిగింది. అయితే శాలరీస్‌కి సంబంధించినది శాలరీస్‌కి ఉపయోగిస్తున్నాము. అయితే హాస్పిటల్ డెవలప్‌మెంట్ గానీ, అప్‌గ్రేడ్ చెయ్యడం గానీ, సబ్ సెంటర్స్‌ను కొత్త సెంటర్స్ ఇవ్వడం గానీ ఇలాంటి విషయాలలో ఎటువంటి కాంప్రమైజ్ కాకుండా మేము ముందుకు పోతున్నా మని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు డి.యల్. రవీంద్రా రెడ్డి గారికి మనవి చేసేదేమంటే ఈయొక్క మార్చి, ఏప్రిల్ లోపల మీరు ఏవైతే ఇచ్చారో, అవే కాకుండా ఏవైతే సుమారు 90 అప్లికేషన్స్ మాదగ్గర పెండింగ్‌లో వున్నాయో. అవన్నీ మార్చి, ఏప్రిల్ లోపల అప్‌గ్రేడ్ చెయ్యడానికి కూడా మేము పంపిస్తున్నాము. హాస్పిటల్స్‌లో వున్నటువంటి డాక్టర్స్ కొరత విషయం గురించి గౌరవ సభ్యులు శ్రీనివాస రెడ్డి చెప్పడం జరిగింది. ఇదే క్వొశ్చన్ గతంలో కూడా రావుల చంద్రశేఖర రెడ్డి గారు అడగడం జరిగింది. అయితే మేము దీనికి సంబంధించి స్పెషల్ ఇన్‌సెంటివ్స్ కూడా ఇవ్వాలనే ఆలోచనకు వచ్చాము. దీనికి సంబంధించి కూడా అందరి డాక్టర్స్‌ను వాక్–ఇన్–ఇంటర్వ్యూస్ ద్వారా గానీ మేము స్పెషల్ ఇన్‌సెంటివ్స్ ఇచ్చి సుమారు మూడు మాసాల్లో పల ఎక్కడెక్కడ అయితే ఈ ఖాళీలు వున్నాయో, ఆ ఖాళీలు భర్తీ చేస్తున్నామని నేను తమరి ద్వారా గౌరవ సభ్యు లకు మనవి చేస్తున్నాను. కల్లూరు పిహెచ్‌సి గురించి రాంభూపాల్ రెడ్డి గారు అడగడం జరిగింది. ఈ మధ్య కాలంలో వచ్చిన ఫ్లడ్స్ ద్వారా గానీ, గతంలో వచ్చిన వాటికి సంబంధించి గానీ 10 కోట్ల రూపాయలు రిలీజ్ చెయ్యడం జరిగిందని వారికి మనవి చేస్తున్నాను. ఒకవేళ ఆ పదికోట్ల రూపాయలు ఉపయోగంలోకి రాకపోతే మాకు లిఖితపూర్వకంగా ఇచ్చినట్లయితే ఏ అధికారులు అయితే నిర్లక్ష్యం చేశారో వారి పైన కూడా చర్య తీసు కుంటామని గౌరవ సభ్యులకు తమరి ద్వారా మనవి చేస్తున్నాను. ఈ యొక్క హాస్పిటల్స్‌కు సంబంధించి మిగతా సభ్యులు అడిగిన ప్రశ్నలు సిమిలర్‌గా వున్నాయి. అన్ని విషయాలలో ఎక్కడా కూడా కాంప్రమైజ్ కాకుండా ఆరోగ్య రాష్ట్రంగా వుండాలన్నదే లక్ష్యముగా మేము ముందుకు పోతున్నాము. అందుకని ఎక్కడా కూడా కాంప్రమైజ్ కాకుండా స్పాంటేనియస్‌గా గౌరవ సభ్యులు అడిగిన వాటన్నింటికీ మేము రెస్పాన్స్ చేస్తూ వారికి కావలసిన సౌకర్యాలు, ఆ జిల్లాలో వారి నియోజక వర్గంలో వున్న పిహెచ్‌సిలు, హెల్త్ సెంటర్స్ అప్‌గ్రేడ్ చెయ్యడానికి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా, ఇబ్బంది లేకుండా ప్రజలకు సంపూర్ణమైన ఆరోగ్యం ఇవ్వడమే లక్ష ్యంగా మేము ముందుకు పోతున్నామని చెప్పి తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

డా.డి.యల్. రవీంద్రా రెడ్డి : అధ్యక్షా, మీద్వారా మంత్రిగారికి థ్యాంక్స్. ఎందుకంటే నేను చెప్పిన స్టాటిక్ పిహెచ్‌సిని వారు ఓపెన్ చేస్తామని అంటున్నారు. నెల్లూరు, బళ్లారి, బాంబే హైవేలో వుంది. అందుకని నేను స్టాటిక్ పిహెచ్‌సి పర్మినెంట్‌గా కావాలని అడుగుతున్నాను. మంత్రిగారు గత సమావేశాలలో వైద్య విధాన పరిషత్‌కు సంబంధించి దాదాపు 50 కోట్ల రూపాయలు బిల్డింగ్‌లు కట్టకుండానే తినేశారని చెబితే ఎంక్వయిరీ చేస్తామని అన్నారు. కానీ తరువాత మొన్న సస్పెండ్ చేశామని అన్నారు ఎంతవరకు నిజమో తెలియదు. ఆ హామీ మాదిరిగా కాకుండా ఈ మార్చి 31 లోపల ఆ స్టాటిక్ పిహెచ్‌సిని ఓపెన్ చేయమని మీద్వారా మంత్రిగారిని కోరుతూ ఒక చిన్న రిక్వెస్ట్. ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేయించుకుంటే కేంద్ర ప్రభుత్వం వెయ్యి రూపాయలు

ఇస్తుంది, రాష్ట్ర ప్రభుత్వం 300 రూపాయలు ఇవ్వాలి. దాదాపు 8,9 నెలల నుండి మన షేర్ ఇవ్వలేదు. JSS అని ఒక పథకం వుంది జననీ సురక్షా స్కీం అని. ఇందులో కేంద్ర ప్రభుత్వం 700 రూపాయలు ఇస్తుంది హాస్పిటల్‌లో డెలివరీ అయితే. రాష్ట్ర ప్రభుత్వం 300 రూపాయలు ఇస్తుంది. మన షేర్ ఇంకా రిలీజ్ కాలేదు. దయ చేసి మంత్రిగారు ఈ 31, మార్చిలోపల ఈ బకాయిలు ఏవైతే వున్నాయో ఫ్యామిలీ ప్లానింగ్ చేయించుకున్న వాళ్లకు గానీ, లేదా JSSలో లబ్ధిదారులకు గానీ రిలీజ్ చేయాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ దానం నాగేందర్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు రవీంద్రా రెడ్డి గారు మాట్లాడుతూ గతంలో వేసినటు వంటి వైద్య విధాన పరిషత్‌లో అవకతవకలు జరిగాయని, బిల్డింగ్ కట్టకుండా కట్టినట్లుగా చూపించి ఫండ్స్ అన్నీ మిస్‌యూజ్ చేశారని చెప్పి మా దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ మధ్య కాలంలో ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలలో కూడా రావడం జరిగింది. అయితే దానికి సంబంధించి మేము వెంటనే రిపోర్టును కూడా కాల్‌ఫర్ చేసి దానికి సంబంధించినటువంటి అధికారులను కూడా 24 గంటల లోపల సస్పెండ్ చేశామని కూడా తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాము. అదే విధంగా ఇప్పుడే వారు చెప్పడం జరిగింది. పిహెచ్‌సికి సంబంధించిన దానిలో ఈ సభలో వాగ్దానం చేస్తున్నాము, దానికి వెనక్కు పొయ్యే ప్రసక్తే లేదు. ఇది In the larger interest of public. సభ్యులు అడుగుతున్నారంటే స్థానికంగా వున్న ప్రజల ఆలోచనలను దృష్టిలో వుంచుకొని అడుగుతున్నారు. కాబట్టి ఏవైతే కమిట్‌మెంట్స్ చేస్తున్నామో అన్నీ తు,చ తప్పకుండా పాటిస్తామని కూడా తమరి ద్వారా గౌరవ సభ్యులకు నేను మనవి చేస్తున్నాను.

## హైదరాబాదులోని వర్షపునీటి ప్రవాహ వ్యవస్థ

ప్రశ్న నెం.232(1804)

శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట)– గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) హైదరాబాదులో అస్తవ్యస్తమైన వర్షపు నీటి మురుగుపారుదల వ్యవస్థ కారణంగా రోడ్లు ముంపుకు గురైనందున ట్రాఫిక్ నిలిచిపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

**మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ( శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి ):**

(అ) భారీ వర్షాలు కురిసిన కాలంలో సరిపడినంతగా లేని మురుగుపారుదల సామర్థ్యం వల్ల, వరద నీరు యధేచ్ఛగా ప్రవహించడానికి అవరోధం ఏర్పడడం వల్ల స్వల్పకాల వ్యవధిలోనే స్థానిక ప్రాంతాలు జలమయమవుతున్నాయి.

(ఆ) వరదనీరు యధేచ్ఛగా పారడం కోసం వర్షాకాలానికి ముందే డ్రెయిన్లు/నాలాలలో పూడికలను తీయడానికి, అదనంగా బయటకు వెళ్లు మార్గాలను ఏర్పాటు చేయడానికి గ్రేటర్ హైదరాబాదు మునిసిపలు కార్పోరేషన్‌ను (జిహెచ్‌ఎంసి) చర్యలు తీసుకున్నది. వర్షాకాలంలో అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి వర్షాకాల అత్యవసర బృందాలను కూడా నియోగించడమయింది.

తదుపరి, మెసర్స్ కిర్లోస్కర్ కన్సల్టెంట్లతో సంప్రదించి వరద నీటి డ్రయినేజి వ్యవస్థను రీమోడ లింగ్ చేయడం కోసం ఒక సమగ్ర ప్రతిపాదనను రూపొందించడమయింది. నిధుల లభ్యతను బట్టి దీనిని దశలవారీగా అమలుచేయడమవుతున్నది.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఈ హైదరాబాదు నగరంలో పెరుగుతున్నటువంటి జనాభాకు అనుగుణంగా ఈరోజు వర్షపు నీటిపారుదల వ్యవస్థ ఏ మాత్రం కూడా లేదు. ఈ రోజు 12 మునిసిపాలిటీలు సిటీలో కలిపిన తరువాత 100 డివిజన్స్ నుండి 150 డివిజన్స్ అయ్యాయి. 13 అసెంబ్లీ స్థానాల పరిధి నుండి 23 అసెంబ్లీ స్థానాల పరిధి అయింది. అయినప్పటికీ కూడా నిధుల కేటాయింపులో గానీ, ప్రభుత్వ యంత్రాంగంలోని పనితీరు విషయంలో గానీ ఏ మాత్రం మెరుగుపడలేదు. మనం అసెంబ్లీ జరుగుచున్నప్పుడు కూడా చూశాము. చిన్నపాటి వర్షం వచ్చినప్పుడు రోడ్ల మీద నీరు ఒక లేక్‌గా మారిపోయి జమ అయిపోతుంది. ఈ రోజున వర్షాలు పడితే అదీ పరిస్థితి. గతంలో నా నియోజక వర్గంలో ఒక బ్యాంకు ఎంప్లాయి వర్షపు నీటిలో పడిపోయి కొట్టుకొని చనిపోవడం, కుత్బుల్లాపూర్‌లో ఒక టీచర్ వర్షపు నీటిలో కొట్టుకొనిపోయి చనిపోవడం, ముషీరాబాద్‌లో స్కూలు పిల్లవాడు పడి కొట్టుకొని చనిపోవడం జరిగింది. ఈ రకంగా చాలా ఇబ్బందులు పడుతున్నటువంటి నేపథ్యంలో-ఇది ఒక గ్రేటర్ హైదరాబాద్ అధ్యకా-రాష్ట్ర రాజధానిని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దుతామని ప్రచారం చేసుకుంటున్నటువంటి ఈ నేపథ్యంలో హైదరాబాద్‌కు సంబంధించి ఈ వర్షపు నీటికి సంబంధించినటువంటిది ఒక పెద్ద సమస్యగా సమస్య ఏర్పడింది.

ఉ.10.50

స్టార్మ్ వాటర్ సిస్టమ్ సరిగ్గా లేదు. అండర్ గ్రౌండ్ పైప్‌లైన్లు చాలా ప్రదేశాలలో ఉన్నాయి. సరైన సమయంలో, సక్రమమైన పద్ధతిలో సిల్ట్ తీయని కారణంగా ఇసుక పేరుకుపోయి, అవి మూసుకుపోవడం వల్ల నీరంతా రోడ్డు మీదనే ఉంటుంది. ఒక్క చుక్క కూడా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్‌కి వెళ్లడం లేదు. నాలాలన్నీ ఆక్రమించుకోబడుతున్నాయి. వారు కిర్లోస్కర్ కమిటీ గురించి చెప్పారు. కిర్లోస్కర్ కమిటీ రిపోర్ట్ ఎప్పుడు ఇచ్చింది, ఆ రిపోర్ట్ ఆధారంగా ఇంతవరకూ ఎంత ఖర్చు పెట్టారని మంత్రి గారిని అడుగుతున్నాను. కిర్లోస్కర్ కమిటీ పది సంవత్సరాల కిందటిది. ఆ రిపోర్ట్ ప్రకారం ఈరోజు పనిచేయని పరిస్థితులలో ఉన్నారు. అప్పటికీ, ఇప్పటికీ నాలాలు మరింత ఆక్రమణకు గురయ్యాయి. ఇప్పుడు కొత్తగా కమిటీని ఏర్పాటు చేయవలసిన పరిస్థితి వస్తుంది. ఏదైనా నివేదిక వచ్చినప్పుడు, ఆ నివేదిక ఆధారంగా వెంటనే తగిన చర్యలు తీసుకోవాలి. మెట్రో వాటర్‌కి నిధుల కేటాయింపులో అన్యాయం జరుగుతుంది. హైదరాబాదులో డెబ్బై లక్షల జనాభా ఉంది. ఈ డెబ్బై లక్షల జనాభాకు సుమారు డెబ్బై కోట్ల రూపాయలను కేటాయించారు. వర్షపు నీటి కాలువలకు, కిరోస్కర్ కమిటీ రిపోర్టు ఆధారంగా ప్రభుత్వం నిధులు కేటాయించలేదు. ట్యాంక్ బండ్ నుండి అంబర్‌పేట వరకు ఒక నాలా ఉంది. అది వైస్రాయ్ హోటల్ కిందిగా ఉంది. దీనికి 2004 సంవత్సరంలో కిర్లోస్కర్ కమిటీ రిపోర్ట్ ఆధారంగా నిధులు కేటాయించారు. ఫర్ధర్‌గా ఎంక్రోచ్‌మెంట్ కాకుండా రీటెయినింగ్ వాల్ కడదామని అంటున్నారు. ఇంతవరకూ అది పూర్తి కాలేదు. హైదరాబాదు నగరంలోని ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఒక సమగ్రమైన కార్యాచరణను రూపొందించడం కోసం ప్రభుత్వం దగ్గర ఎటువంటి ప్రపోజల్స్ ఉన్నాయి, కిర్లోస్కర్ కమిటీ రిపోర్ట్ ఎప్పుడు ఇచ్చింది, ఇంతవరకూ ఎంత ఖర్చుచేశారు, రానున్న రోజులలో కిర్లోస్కర్ కమిటీ

రిపోర్ట్ ఆధారంగా పనిచేయాలంటే ఎంత ఖర్చు అవుతుంది తెలియజేయాలని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI (Chandayanagutta): Hon'ble Speaker Sir, through you I would like to ask the Hon'ble Minister whether it is a fact that people are facing severe hardship due to traffic jams, since roads are submerged due to improper rain water drain system in Hyderabad? This was the reason for the traffic getting jammed and the answer given was that "due to insufficient drain capacity and obstruction to the free flow of flood water during heavy rains in short time span some of the localities are getting inundated". Sir, the question was never asked about the localities. It is so sad. I always point out whenever a question has been given in this House, kindly give a proper answer for that. It is not the Ministers who are responsible, but it is the officials who are responsible. The question I never asked about the localities. The question asked is about the junctions where we are having the problem, but about that nothing has been mentioned. I hope that Minister would have given clear-cut instructions to the Officers to provide proper replies/answers to this House.

Secondly, I would like to know one thing from the Hon'ble Minister. Has any survey been conducted in Hyderabad city in GHMC limits, as to how many junctions are there which are causing this traffic congestion, because of improper drain system? If a survey is conducted, how many junctions have been identified in this city? What are the measures that the Government is taking to over-come the problem? Sir, as far as my knowledge is concerned, a survey was conducted in GHMC limits and 124 junctions were identified, where we are having this problem of Improper drain System because of traffic getting jammed. Is my figure of 124 junctions right or wrong? if more are there, what is the action being taken?

Sir, I would like to know further from the Hon'ble Minister. A proposal was sent for the nalas to be widened and the Storm water drain, rain water to go into that nalas. What was the proposal which was sent to the Government of India on JNNURM? How much of funds were requested from the Central Government? What was the fund sanctioned? Has any work been taken up for these nalas. What is the stage? When will the works be completed?

Thirdly, I would like to ask the Hon'ble Minister that in today's Newspaper in Deccan Chronicle one news item had appeared under the Caption - "GHMC may lose Rs.260 Crores". Under JNNURM this article has come which says that Rs. 260 crores were given for nalas under JNNURM for Hyderabad GHMC limits. In that, not a single work has been allotted nor any contractors are coming forward to take up this work, because of the encroachment on the nalas, storm water drain where it goes. I request the Hon'ble Minister wherever there is encroachment, please do not remove the encroachment without first providing them alternative site.

The Government of Andhra Pradesh is taking up Housing Scheme. In Hyderabad also we are taking up Housing Scheme. All the encroachers who are there on nalas, can be rehabilitated or they can be allotted houses there. Sir, there are many nalas like Murki Nala in Old City. Murki Nala project has already been approved. It has not been taken up. Balapur talab project where Hafiz Babanagar is there, the total locality and Chadrayangutta Junction, Hashimabad Junction, Bahadurpura Junction, all these junctions of old city would get inundated. For that a proposal had been sent and it has been sanctioned but the works are not yet taken up. Ahmednagar Nala, Malkapur Nala, Shah Hatam Talab works have not been taken up.

Lastly, I would like to make one more request, whenever summer season comes, many Talabs will dry out. What happens is that, encroachment starts on the talabs. I request the Municipal Authority and the Revenue authority to please come together and protect the lakes of Hyderabad. The lakes are gradually disappearing. I hope the Minister would give specific replies to these questions sir.

శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు కిషన్ రెడ్డి గారు కిర్లోస్కర్ కమిటీ రిపోర్ట్‌ను ఏ సంవత్సరంలో ఇచ్చిందని అడిగారు. 2004 సంవత్సరంలో జిహెచ్ఎంసి కి కిర్లోస్కర్ కమిటీ రిపోర్ట్‌ను ఇవ్వడం జరిగింది. ఈ రిపోర్ట్‌ని ప్రభుత్వం పూర్తి స్థాయిలో అధ్యయనం చేసింది. దీనికి సంబంధించిన పనులను చేపట్టడానికి ప్రభుత్వం గతంలోనే చర్యలు తీసుకోవడం జరిగింది. మధ్యలో JNNURM ఫేజ్.1, ఫేజ్.2 వచ్చిన తరువాత, ఈ ప్రాజెక్టుకి సంబంధించి, ఆ రిపోర్ట్స్‌ని ఆధారం చేసుకొని కొన్ని పనులు చేపట్టాలని ప్రపోజ్ చేసి, మంజూరు చేయించుకోవడం జరిగింది. JNNURM ఫేజ్.1 కి సంబంధించి 182.36 కోట్ల రూపాయలతో అయిదు నాలాలు .... దీంట్లో నలభై కోట్ల రూపాయలకు సంబంధించి మెగా సిటీ ప్రాజెక్టు కూడా ఉంది. ఈ మెగాసిటీ ప్రాజెక్టుకు క్లోజర్ పీరియడ్ అయిపోవడంతో నలభై కోట్ల రూపాయలు ఏదైతే హుస్సేన్‌సాగర్‌కు మనం పెట్టాలనుకున్నామో, ఆ డబ్బు దానికి ఖర్చు కాలేదు. దీనికి ప్లాన్డ్ ఫండ్స్‌లో తీసుకొని మిగిలిన నాలాలతోబాటు పనులు ప్రారంభించాలని జిహెచ్ఎంసి, ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. JNNURM ఫేజ్.2కి సంబంధించి దాదాపు 124 కోట్ల రూపాయలను తీసుకోవడం జరిగింది. కేంద్రప్రభుత్వం ముప్పై అయిదు శాతం, రాష్ట్రప్రభుత్వం 15 శాతం, జిహెచ్ఎంసి యాభై శాతం నిధులతో ఈ ప్రాజెక్టును చేపట్టాలని నిర్ణయించడం జరిగింది. డీసిల్టింగ్, నాలాల ఎంక్రోచ్‌మెంట్ మీద ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారని కిషన్ రెడ్డి గారు అడిగారు. ఈ నాలాలకు ప్రస్తుత సీజన్‌లో డీసిల్టింగ్ చెయ్యాలి. ఎంక్రోచ్‌మెంట్స్ ఏమైనా ఉంటే, వాళ్లకు రిహ్యాబిలిటేషన్‌తో డీసిల్టింగ్ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నాము.

ఉ.11.00

నాలాల ఆక్రమణలను తొలగించడం ఇపుడు ప్రారంభిస్తున్నాం. ఏప్రిల్ చివరివారంలో ఆక్రమణలను తొలగించడం జరుగుతుంది. హుస్సేన్ సాగర్ నాలాకు సంబంధించి పది కోట్ల రూపాయలు ఇప్పటివరకు ఖర్చు చేసి, నాలాలలో పూడికతీత గానీ, నాలాలకు రిపేర్లు గానీ చేయడం జరిగింది. అలాగే గౌరవసభ్యులు అక్బరుద్దీన్‌గారు అడిగినటువంటివి, ఎక్కడైతే జంక్షన్లు ఇంప్రూవ్‌మెంట్లు, జంక్షన్లలో నీరు నిలుస్తున్న సమస్యలున్నాయని చెబుతున్నారో అటువంటివి గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మొత్తం 199 ఉన్నట్లుగా గుర్తించడం జరిగింది. ఈ 199 స్థలాల్లో ఇప్పటివరకు 60 చోట్ల ఇంప్రూవ్ చేయడం జరిగింది. మిగిలిన జంక్షన్ల ఇంప్రూవ్‌మెంట్సు అన్నీ ఈ సంవత్సరంలో చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. జీహెచ్ఎంసీ ఆ విధంగా పనిచేస్తున్నది. వారికి ఆ వివరాలు ఉన్న లిస్టు కావాలంటే తమద్వారా పంపిస్తాను. వాటిలో పని పూర్తి అయినటువంటివి, పని చేయాలనుకుంటున్నవి కూడా ఉన్నాయని తెలియజేస్తున్నాను. వారికి ఆ లిస్టు

పంపించడం జరుగుతుంది. అలాగే ఆక్రమణల విషయంలో పెద్దఎత్తున ఇబ్బందులున్నాయి. ఆక్రమణలను తొలగించడంలో స్థానికంగా ఉన్న పరిస్థితులు గానీ, అక్కడ ఉన్న వర్గాల ప్రజల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుంటే వారిని తొలగించడం ఇబ్బందిగా ఉంది. అయినప్పటికీ హైదరాబాదు నగర అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఆక్రమణలను తొలగించడంలో, వారికి పూర్తి స్థాయిలో అనగా నూటికి నూరు శాతం పునరావాసం ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దాని విషయంలో కూడా మీద్వారా గౌరవసభ్యులను కోరేదేమంటే, ఆక్రమణల తొలగింపులో మీరందరూ కూడా సహకరించాలని కోరుతున్నాను. మీరు సహకరిస్తే తప్పకుండా త్వరితగతిన డ్రైనేజ్ సిస్టమ్‌ను, స్టార్మ్ వాటర్ సిస్టమ్‌ను మెరుగుపరచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అలాగే మాస్టర్ ప్లాన్ నిర్ణయం ఏమైందని అడిగారు. గ్రేటర్ హైదరాబాదుకు 6245 కోట్ల రూపాయలతో మాస్టర్ ప్లాన్ తయారుచేయడం జరిగింది. దీనిని రాష్ట్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. స్టేట్ లెవల్ కమిటీ గౌరవ ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన ఉంటుంది. ఆ కమిటీ ఆమోదం పొందిన తరువాత దీనిని కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరుగుతుంది. దీనికి ఫైనాన్షియల్ క్లోజర్ కూడా తీసుకరావాలని రాష్ట్ర ప్రభుత్వం ఇవాళ ఆలోచన చేస్తుందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. అలాగే ఓల్డ్ సిటీకి సంబంధించి ముర్కినాలా గురించి గౌరవసభ్యులు అక్బరుద్దీన్‌గారు అడిగారు. ఇప్పటికే దీనికి సంబంధించిన పని జెఎన్ఎన్‌యూఆర్ఎంలో మంజూరు అయింది. ముర్కి నాలాకు సంబంధించి కొంత పని కూడా ఇప్పటికే చేపట్టడం జరిగింది. మరి కొంత పనికి టెండర్లు కూడా పిలిచాం. ఆక్రమణల తొలగింపుకు సంబంధించినంతవరకు ఏప్రిల్ మొదటి వారంలో పనులు ప్రారంభించబోతున్నాం. ఈలోగా టెండర్లు ఫైనలైజ్ చేసుకొని ముర్కినాలాకు సంబంధించి డీసిల్టింగ్ గానీ, నాలా రిపేర్లు గానీ, నాలాను వెడల్పు చేయడం గానీ జీహెచ్ఎంసీ తప్పకుండా చర్యలు తీసుకుంటుందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ జి.కిషన్‌రెడ్డిః అధ్యక్షా, నగరంలోని డ్రైనేజి మ్యాన్‌హోల్స్‌లో, స్టార్మ్ వాటర్ డ్రైయిన్లలో పూడిక తీస్తున్నారు. ఎక్కడైతే మ్యాన్‌హోల్ ఉంటుందో, అక్కడ, ఆ తరువాత మ్యాన్‌హోల్‌లో పూడిక తీస్తున్నారు కానీ మధ్యలో ఉన్న డ్రైయిన్ పైప్‌లో పూడిక తీయడం లేదు. ఆ విధంగా పైప్‌లో సిల్ట్ తీయడానికి మన గ్రేటర్ హైదరాబాదు మునిసిపల్ కార్పోరేషన్ దగ్గర టెక్నాలజీ లేదు. ఆ టెక్నాలజీ విదేశాలలో ఉంది, మన దేశంలో ముంబైలో ఉంది. దురదృష్టమేమంటే మన దగ్గర ఆ టెక్నాలజీ లేదు. ఆ పనిని ఎవరికి ఇస్తున్నామంటే చేతితో పనిచేసేవారికి ఇస్తున్నాం. పేదవారికి కూడా ఇవ్వాలి. కానీ మ్యాన్‌హోల్‌లో మట్టి తీసినంత మాత్రాన ఉపయోగం లేదు. కాబట్టి ప్రభుత్వం ఈ విషయంలో ఆలోచించాలి. ప్రభుత్వ మెటర్నిటీ ఆసుపత్రి, ఉస్మానియా ఆసుపత్రి, హైకోర్టు దగ్గర, ఎంజీబిఎస్ దగ్గర పెద్ద నాలా ఉంది. ఆ నాలా రోజురోజుకూ కుంచించుకపోతుంది. గతంలో పెద్ద వరద వచ్చినప్పుడు మొత్తం కొట్టుకపోయింది. ప్రస్తుతం ఆ నాలా సగానికి కుంచించుకపోయింది. ప్రభుత్వమే సగం ఆక్రమించి బస్ స్టేషన్ నిర్మించింది. ప్రజలు కూడా కొంత ఆక్రమించుకుంటున్నారు. కానీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ప్రస్తుత సంవత్సరం కార్పోరేషన్ బడ్జెట్‌లో బోట్లు కొనడానికి నిధులు కేటాయించాలి. ఎందుకంటే, గత సంవత్సరం వరదలు వచ్చినప్పుడు మంత్రులు వరదనీటిలో బోట్లలో తిరిగారు. కాబట్టి బోట్లకు కూడా కొంత నిధులు కేటాయించినట్లయితే సమస్య పరిష్కారమవుతుంది. ప్రజలు కూడా హైదరాబాదులో బోట్లలో తిరగడానికి అలవాటుపడతారు. లేకపోతే వారికి కూడా ఇబ్బంది అవుతుంది. ఈరోజు ఈరకంగా సమస్యను ప్రభుత్వం ఆషామాషీగా తీసుకున్నట్లయితే హైదరాబాద్‌లో వర్షపు నీటి ప్రమాదం చాలా తీవ్రరూపం దాలుస్తుంది. గత సంవత్సరం కురిసిన వర్షాలకు వచ్చిన వరదలకు నా నియోజకవర్గంలోని కొన్ని వందల ఇండ్లలోకి నీరు చేరి ప్రజలు సర్వస్వం కోల్పోయారు. నష్టపోయినవారికి ఇంతవరకు పరిహారం

చెల్లించలేదు. వరదలు ప్రతి సంవత్సరం వచ్చి ఇండ్లలోకి నీరు చేరడంతో ప్రజలు నష్టపోతున్నారు కాబట్టి ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి అధిక మొత్తంలో నిధులు కేటాయించి, పనులు సక్రమంగా సకాలంలో పూర్తిచేయాలి. మంత్రిగారు మాట్లాడుతూ ఆరు వేల కోట్ల రూపాయలు అన్నారు. ఆ మొత్తం ఎపుడు ఇస్తారు? నాలాలలో పూడికతీత పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కోరుతున్నాను. గత సంవత్సరం వరదల వలన నష్టపోయినవారికి వెంటనే పరిహారం చెల్లించాలని కోరుతున్నాను.

డా.ఎన్.జయప్రకాశ్ నారాయణః అధ్యక్షా, హైదరాబాదు నగరంలో పది నిమిషాలు గట్టిగా వర్షం కురిస్తే ఎన్నో ట్రాఫిక్ జంక్షన్లలో కొన్ని అడుగుల మేర నీరు చేరుతున్నది. మహిళలు భర్త వెనుక పిలియన్ రైడర్‌గా వెళ్లి రోడ్డుమీద దిగుతున్నానని అనుకొని మ్యాన్‌హోల్‌లో పడి కొట్టుకపోయి చనిపోయిన సందర్భాలున్నాయి. ఇది చాలా సిగ్గుచేటు. మనం దీనిని చాలా ఆషామాషీగా చూస్తున్నాం. ఏ పథకం గురించి అడిగినా, వెంటనే మంత్రిగారు గానీ, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు గానీ చెప్పేది ఆరు వేల రెండు వందల కోట్ల రూపాయలతో పనులు చేస్తున్నామని చెబుతారు. నేను శాసనసభ్యునిగా ఎన్నికైన తరువాత మొట్టమొదటిసారి అడిగింది స్టార్మ్ వాటర్ డ్రెయిన్ల గురించి. వారు వెంటనే ఆరు వేల కోట్లు అన్నారు. నా గుండె పగిలిపోయింది. మంచినీటికి 3000 కోట్లు, సీవరేజ్‌కు 3000 కోట్లు. అంటే వేల కోట్ల రూపాయల కేటాయింపు గురించి ఆలోచిస్తున్నాం గానీ, చేయగల పని గురించి ఆలోచించడంలేదు. ఇంతకు ముందు మంత్రిగారు మాట్లాడుతూ నాలాల ఆక్రమణల గురించి చెప్పారు. నాలాల మీద పేదల ఇళ్లు ఉన్నాయి కాబట్టి మేం తొలగించలేకపోతున్నామని, తొలగించడానికి సమయం పడుతుందని చెబుతున్నారు. హైదరాబాదు నగరంలో డ్రెయిన్ల మీద, శ్లాబ్‌లు వేసి మూడు అంతస్తుల భవనాలు నిర్మించడాన్ని నేను స్వయంగా చూశాను. అలాగా సంపన్నులు చాలా మంది డ్రెయిన్లలోకి కొన్ని అడుగుల మేర ఆక్రమించి, విశాలంగా ఉండవలసిన డ్రెయిన్లను చాలా సన్నగా, ఇరుకుగా చేస్తున్నారు. అలాంటి ఆక్రమణలను ఆపివేయడానికి మీకు ఏమిటి అభ్యంతరం? నిర్భయంగా, నిర్మొహమాటంగా డ్రెయిన్ల మొత్తం మీద శ్లాబ్‌లు వేసి మూడంతస్తుల భవనాలు, పెద్ద భవనాలు వెర్టికల్‌గా నిర్మించారు. అవి కూడా మనం కూల్చకపోతే, ఇంకా చట్టం ఎందుకు, అధికారం ఎందుకు, ప్రభుత్వం ఎందుకు, ప్రభుత్వ యంత్రాంగం ఎందుకు? ఆ పని అయినా చేస్తారా అని అడుగుతున్నాను. మరొకటి, కొన్ని చోట్ల ఇళ్ల వారిది కూడా తప్పు ఉంది. వారు ఇల్లు కట్టుకుంటూ, ఇంటి వెనకాల చెత్త, చెదారంతో డెమాలిష్ చేసిన రబ్బిష్ అంతా వేసి, డ్రెయిన్లను పాడుచేసి మరలా వారే సంబంధిత శాసనసభ్యునికి, కమీషనర్‌కు డ్రెయిన్ చోక్ అయిందని అప్లికేషన్ ఇస్తున్నారు. ఆ విధంగా ఏ ప్రాంతంలో అయినా ఎవరైనా డ్రెయిన్లలో రబ్బిష్ వేసినట్లయితే వారిమీద పెనాల్టీ వేయండి. చట్టాన్ని బలోపేతం చేయండి. ఎవరు వేస్తే వారికి పెనాల్టీ వేసి అప్పుడు ఆ రబ్బిష్ క్లియర్ చేయండి. తప్పు చేస్తే తప్పకుండా హెచ్చరించాలి. మూడవది, ఆరు వేల కోట్లు, అరవై వేల కోట్ల రూపాయల కబుర్లు వద్దు మంత్రిగారూ. అంత డబ్బులు లేవు. ఇంకో యాభై ఏళ్లు మనం చేయలేం. చేసినా కూడా రాష్ట్ర ఖజానా ఖాళీ అయిపోతుంది. అప్పులు పెరిగిపోయాయి. చిన్న పనులు రెండే ఉన్నాయి. ఎన్నో చోట్ల మ్యాన్‌హోల్స్, డ్రెయిన్ పైప్స్ గ్రౌండ్ లెవల్‌కు పైన ఉన్నాయి. వరద వచ్చి డ్రెయిన్ పైప్ చోక్ అయిపోయిన తర్వాత డ్రెయిన్ పైప్ నుంచి నీరు వస్తుంది. ఇది చాలా చిన్న పని. దయచేసి వాటిని చేపట్టండి. ఎన్నో చోట్ల స్వీకర్ మ్యాన్‌హోల్స్ నుండి డ్రెయిన్స్‌లోని నీరు వెళ్లాలి, కానీ వెళ్లడంలేదు. స్వీకర్ మ్యాన్‌హోల్స్ సరిగా డిజైన్ చేయకపోవడంవల్ల అవి మట్టితో పూడకపోయి, వేటిలోనుంచి వరదనీరు పోవాలో అవి అన్నీ పూడుకపోయాయి. ఈ పనిని చేయడానికి పది, ఇరవై కోట్ల రూపాయలతో చిత్తశుద్ధితో పనిచేస్తే పూర్తవుతుంది. ఆరు వేల కోట్ల రూపాయల సంగతి చెప్పి మమ్మల్ని భయపెట్టకుండి. ఏ వార్డుకు, ఆ వార్డుకి

అధికారాలు ఇచ్చి మీ మీ వార్డులలో పనిచేయండని, వార్డు కమిటీలను నిజాయితీగా పెట్టి చేయించండి. పని చేయకపోతే వారిని పీకివేయండి. ఆ పని చేస్తారా, లేదా చెప్పండి. ఆరు వేల కోట్లు, అరవై వేల కోట్లు అని చెప్పవద్దు. అంత పెద్ద మొత్తంలో పనులు చేయదలచుకుంటే, చేయడానికి మీకు సమర్థులైన అధికారులు ఉన్నారు. దయచేసి వారికి అధికారాలు ఇచ్చి చిత్తశుద్ధితో ఒక పద్ధతి ప్రకారం చేస్తే, మళ్లీ ఒక్క మహిళ కూడా హైదరాబాద్ నగరంలో డ్రెయిన్‌లో పడి కొట్టుకపోయే పరిస్థితి ఉండకూడదు. అలా జరగడం చాలా సిగ్గుచేటు.

ఉ. 11.10

( Sri Mastan Rao rose to speak)

MR.SPEAKER: Mastan Rao Garu, this is about Hyderabad City only.

SRI AKBARUDDIN OWAISI:- Hon'ble Speaker, Sir, Through you, I would like to bring to the kind notice of the Hon'ble Minister, in Hyderabad City, the basic problem is water logging at junctions. The reasons is that there is no separation for storm water drain and sewerage drain. In storm water drains and storm water nallas, we are having all sewerage flow in that. For that, Late Hon'ble Chief Minister Dr.Y.S. Rajasekhar Reddy was kind enough in giving a package of Rs. 2,000-00 crores for the old city. In that, Rs. 1,200-00 crores were given for separation of storm water drain and sewerage system. Now the work is going on. On the same lines, we should take up the work in the new city area also. There are projects which are ready for distribution of storm water drain and sewerage water drain. For sewerage system, Rs.4,000-00 crores project has already been prepared. I would like to know from the Hon'ble Minister, out of that, have you made any phase-wise approval / sanction and has been sent to the JNURM? One more thing I would like to know from the Hon'ble Minister is, please have coordination between the Hyderabad Metro Water and Sewerage Board and GHMC. Now, there is no coordination between them. HMWSB take up some work, GHMC people take up some work. The same thing is happening in the old city also. We are requesting, in the old city, take up the work of storm water drain separating the drain from sewerage water drain. This has not been taken up.

I request the Honble Minister to call for a meeting of Hyderabad Metro Water and GHMC Officials with the City Legislators and take our views so that proper suggestions and good advice can be given. An amount of Rs.260 crores is lying unspent. If that work is not allotted in a week's time, this Rs.260 crores amount would lapse according to a report appeared in to-day's Deccan Chronicle. In the old city, in my constituency, work has to be taken up. If the works are not taken up, the funds are going lapse. If the contractors are not coming forward, kindly allot those works on nomination basis and black-list those contractors.

Lastly, the Minister wants cooperation from the city Legislators. In my Constituency, there was a nallah encroachment. I have got evicted 350 people from there.

MR. SPEAKER:- Very good.

MR. AKB ARUDDIN OWAISI: And the cheques are not released for the last one year. GHMC has prepared the cheques and they were not given to the people. I request the Minister to see that the cheques are issued and also see that wherever the encroachments are there, they are evicted and the people who are evicted are allotted houses in the Housing Schemes.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు కిషన్‌రెడ్డి గారు నాలాల గురించి చెప్పారు. దాదాపుగా మొత్తం హైదరాబాదులో ఫేజు. I, ఫేజు. II JNNURM లో టేకప్ చేయబోయే పనులకు సంబంధించి ఇప్పటి వరకూ 1952 ఎంక్రోచ్‌మెంట్లు ఐడెంటిఫై చేశాము. అందులో 401 ఎంక్రోచ్‌మెంట్లు రిమూవ్ చేశాము. ఇంకా 1551 ఎంక్రోచ్‌మెంట్లు రిమూవ్ చేయవలసినవి కూడా ఉన్నాయి. వీటన్నింటిని ప్లాన్ చేసుకొని రిమూవ్ చేస్తాము. పెద్దలు జయప్రకాశ్ నారాయణ్ గారు మాట్లాడుతూ రూ.6 వేల కోట్ల ప్రాజెక్టు, లేదా డ్రింకింగ్ వాటర్‌కి రూ.4 వేల కోట్ల ప్రాజెక్టు ఈ లెక్కలన్నీ ప్రజలను, మమ్మల్ని భయపెట్టడానికి ఉన్నాయని వారు చెప్పడం జరిగింది. అధ్యక్షా, నేను ఈ సందర్భంగా గౌరవ పెద్దలకు తెలియచేస్తున్నది ఏమిటంటే ఈ గ్రేటర్ హైదరాబాద్ కార్పోరేషన్ అయిన తరువాత అక్బర్ గారు చెప్పినట్లుగా దీని మీద ఒక ప్రత్యేక దృష్టి పెట్టి గ్రేటర్ హైదరాబాద్‌ని ఈ దేశంలోనే ఒక ఉన్నత నగరంగా తీసుకు రావాలని దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు చేసిన ప్రయత్నం వలన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి మనకు మంజూరై పనులు మొదలు పెట్టింది దాదాపు రూ.5600 కోట్లు. కాబట్టి ఎవర్నీ భయపెట్టడానికో, లేకపోతే అంకెల గారడీ చేసి భయపెట్టడానికో ఈ ప్రభుత్వం సిద్ధంగా లేదు. రూ.5600 కోట్లు జిహెచ్‌ఎంసీలోని JNNURM ఫండ్స్‌తో మేము పనులు మొదలు పెట్టి చేస్తుంటే ఇప్పటికి పూర్తైంది దాదాపు రూ.2800 కోట్లకు సంబంధించిన పనులు. మిగిలిన పనులు జరుగుతున్నాయి. ఇంకా ఖర్చు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అందుకనే గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ గారు చెప్పిన మాస్టర్ ప్లాన్ గురించి చెప్పాను. మాస్టర్ ప్లాన్‌కి సంబంధించి ఫేజు .I లో గానీ ఫేజు.II లో గానీ తీసుకున్న స్టార్మ్ వాటర్ డ్రెయిన్ సిస్టమ్‌లో రూ.6245 కోట్లతో ఒక యాక్షన్ ప్లాన్ ద్వారా తయారు చేశాము. ప్రాజెక్టు రిపోర్టు వచ్చింది. దీన్ని JNNURM కి పంపాలంటే స్టేట్ లెవల్లో ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన ఉన్న కమిటీలో దీన్ని రెవ్యూ చేసి ముఖ్యమంత్రి గారి ఆమోదం తీసుకొని కేంద్ర ప్రభుత్వానికి పంపాలి. దాన్ని వెంటనే పంపించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తున్నది. కాబట్టి ఇందులో ఎలాంటి ఇబ్బంది లేదు.

గౌరవ సభ్యులు డ్రైనేజీకి సంబంధించి తాత్కాలికమైన పనులు మీరు చేయండి దీని వలన వెంటనే కొంత రిలీఫ్ వస్తుంది అన్నారు. దానికి నేను కూడా అంగీకరిస్తున్నాను. గత సంవత్సరం కూడా దాదాపుగా రూ.8 కోట్లు ఖర్చు పెట్టి ఎక్కడైతే వాటర్ లాగింగ్స్ ఉన్నాయో అవి గానీ, డీసిల్టింగ్ గానీ అవన్నీ చేయడం జరిగింది. ఈ సంవత్సరం కూడా రూ.8.8 కోట్లతో మేము యాక్షన్ ప్లాన్ ప్రిపేర్ చేసి దానికి ఒక కంటిజెంట్ ప్లాన్ క్రింద ఇప్పటికే టెండర్లు పిలవడం జరిగింది. డీసిల్టింగ్ చేయడంలో ఒకవేళ ఏవన్నా ఎంక్రోచ్‌మెంట్స్ వచ్చినా కూడా తొలగించడానికి మేము మెషినరీ కూడా తయారు చేసుకొన్నాము. ఏప్రిల్ 30వ తేదీ నాటికి అంటే రెయినీ సీజన్
మొదలు కాకముందే డీసిల్టింగ్ చేయాలనేది ప్రభుత్వం యొక్క ఆలోచన. అలాగే JNNURM క్రింద ఇప్పటికే మంజూరైన..... ముందు చెప్పినట్లుగా ఏదైతే రూ.124 కోట్లకు సంబంధించి మీకు చెప్పానో దానికి సంబంధించి ఇప్పటికే రూ.266.47 కోట్లు మంజూరైతే రూ.91.66 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. అలాగే మురికి నాలా కు సంబంధించి మంజూరైన రూ.74 కోట్లలో రూ.12.70 కోట్లు ఖర్చు చేశాము. ఇందులో రూ.4 కోట్లకు

సంబంధించిన పనులు ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. రూ.62 కోట్లకి JNNURM ఫండ్స్ క్రింద టెండర్లు కూడా పిలవడం జరిగిందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

సివరేజీ మాస్టర్ ప్లాన్ కూడా రెడీగా ఉంది. ఓల్డు సిటీ పనులకు సంబంధించి కొంత ప్రోగ్రెస్ జరుగుతున్నది. దీన్ని ఇంకా తీసుకు రావాలని ప్రయత్నం చేస్తున్నాము. శేరిలింగంపల్లి, రాజేంద్ర నగర్ లకి సంబంధించి ఇటీవలనే టెండర్లు పిలిచాము. రాజేంద్ర నగర్‌లో దాదాపు రూ.360 కోట్లతో మంచి నీళ్లు సప్లై చేయడానికి గాని అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ స్కీము తీసుకు రావడానికి రూ.350 కోట్లతో ఈ ప్రాజెక్టు టెండర్ల దశకు కూడా వచ్చింది. టెండర్ల ప్రక్రియ పూర్తైన తరువాత రాజేంద్ర నగర్‌లో ఈ ప్రాజెక్టును తీసుకు రావడం జరుగుతుంది. కాబట్టి JNNURM ఫండ్స్‌ని ల్యాప్స్ చేసే పరిస్థితి లేదు. ఇటీవల గౌరవ ముఖ్యమంత్రి గారు మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్‌కి సంబంధించి గ్రేటర్ హైదరాబాద్ లో JNNURM ఫండ్స్‌ని సమీక్ష చేసి చాలా ఖచ్చితంగా చెప్పడం జరిగింది. ఫైనాన్స్ డిపార్టుమెంటుకి కూడా వారు ఆదేశాలు ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం నుంచి JNNURM ద్వారా గానీ ఇతర ఏ ఫండింగ్ ఏజెన్సీ నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు వస్తున్నాయో వాటిల్లో ఒక్క పైసా కూడా ల్యాప్స్ కాకూడదు, ప్రతి పైసా వాడుకోవాలి, అందుకు అవసరమైన స్టేట్ గవర్నమెంటు షేర్ మీరు విడుదల చేయండని ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది.

ఎఫెక్టెడ్ పీపుల్స్‌కి చెక్కులు ఇవ్వడంలో ఆలస్యం అయిందని గౌరవ సభ్యులు చెప్పారు. ఆలస్యమైన మాట వాస్తవమే. ఆ చెక్కులన్నీ ఇస్యూ చేయడం జరిగింది. ఇప్పుడు ఎంక్రోచ్‌మెంట్లు రిమూవ్ చేసేటప్పుడు ముందుగా గౌరవ సభ్యుల సహకారంతో తప్పనిసరిగా వాళ్లకు డిస్‌ప్లేస్ చేసేటప్పుడు నష్ట పరిహారం గానీ రిహాబులిటేషన్ చేయడం గానీ వెంటనే చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటాం. గ్రేటర్ హైదరాబాద్‌కి సంబంధించి గౌరవ శాసన సభ్యులతో మెట్రో వాటర్ వర్క్స్‌తో, జీహెచ్‌ఎంసీతో ఒక సమావేశం పెట్టమన్నారు. గత శాసన సభలో కూడా ఈ విధమైన ప్రతిపాదన వచ్చినప్పుడు అప్పుడు కూడా ఒక సమావేశం ఏర్పాటు చేసి గౌరవ సభ్యులందరి ఆలోచనను తీసుకొనే ఏర్పాటు చేశాం. తప్పకుండా ఈ సంవత్సరం కూడా ఈ శాసన సభా సమావేశాల్లో గానీ లేదా అయిపోయిన వెంటనే గౌరవ సభ్యులతో, గ్రేటర్ హైదరాబాద్‌లో ఉన్న మంత్రి వర్యులతో మాట్లాడి టైము తీసుకొని.....

మిస్టర్ స్పీకర్ : సభ్యులు అడిగింది వాటర్ వర్క్స్, జీహెచ్‌ఎంసీ లను కలిపి సమావేశం నిర్వహించమని.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అవును సార్. హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ తోటి గ్రేటర్ హైదరాబాద్ కార్పోరేషన్ అధికారుల సమన్వయంతో సమావేశం ఏర్పాటు చేసి గౌరవ సభ్యుల ఆలోచనతో ముందుకు వెళ్లడానికి ప్రయత్నం చేస్తాము.

ప్రశ్న నెం.233(2080)

MR.SPEAKER: Question No. 233 (2080) is postponed at the request of the Member.

MR. SPEAKER : Now, Q.No.234(2022), Minister for Animal Husbandry.

## సారవంతమైన భూములను చేపల పెంపకానికి మార్చుట

ప్రశ్న నెం. 234 (2022)

శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ (పిఠాపురం)– గౌరవనీయులైన పశు సంవర్ధన, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమలు, పశువైద్య విశ్వవిద్యాలయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) కృష్ణా, గోదావరి డెల్టాలోని వేలాది ఎకరాల సారవంతమైన భూమిని సంబంధిత అధికారులతో కుమ్మక్కై చేపల చెరువులుగా మార్చివేస్తున్న విషయం వాస్తవమేనా ;

(ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమలు, పశువైద్య విశ్వవిద్యాలయశాఖమంత్రి(శ్రీ కె. పార్థసారథి):

(అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ : అధ్యక్షా, ఈ చేపల చెరువులకు సంబంధించి కృష్ణా, గోదావరి డెల్టాలోని వేలాది ఎకరాల సారవంతమైన భూమిని చెరువులుగా మారుస్తున్న విషయం వాస్తవమేనా అని అడిగినప్పుడు, మంత్రి గారు లేదని చెప్పడం జరిగింది. ఇది సత్యదూరం. ఎందుకంటే ఈ మూడు జిల్లాల్లో కృష్ణా, గోదావరి జిల్లాల్లో వేలాది ఎకరాలే కాదు, లక్షలాది ఎకరాలు కూడా చేపల చెరువులుగా మారుతున్న విషయం అందరికీ తెలిసిన విషయమే. అంతేగాకుండా, ఒక చేపల చెరువు వెయ్యాలంటే 10, 15, 20 ఎకరాల్తో అవ్వదు, వందలాది ఎకరాలు చెరువుల క్రింద వేస్తేనే తప్ప కాని విషయం అందరికీ తెలుసు. అయితే, ఇప్పటికే కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల్లో రెండు లక్షల ఎకరాలు చేపలు చెరువులుగా మారిపోవడం ఈ రోజు జరుగుతున్న వాస్తవం, అందరికీ తెలిసిందే. అంతేగాకుండా, ఈ విషయంలో సారవంతమైన భూముల్ని కూడా కొన్నేళ్లుగా పంటలు పండడం లేదని చెప్పి తప్పుడు నివేదికలిస్తూ చేపలు చెరువులుగా మారుస్తున్న మాట వాస్తవమేనా? అదేవిధంగా చేపల చెరువుల తవ్వకానికి సంబంధించి, రైతులకు సంబంధించి వారికి ఏది లాభసాటిగా వుంటే అది వేసుకోవడమనేది జరుగుతూ వుంటుంది. కానీ ఇక్కడ, బలవంతంగా కొంతమంది దగ్గర నుంచి ఈ భూములను సేకరించడంలో కొంతమంది రైతులు చాలా ఇబ్బందులకు గురవ్వడం జరుగుతుంది. అసలు చేపల చెరువుల తవ్వకాలపై వున్న మార్గదర్శక సూత్రాలేమిటో తెలియజెప్పాల్సిందిగా మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎం. ప్రసాదరాజుభి చాలా ఇబ్బందులకు(నరసాపురం) : అధ్యక్షా, ఈ గోదావరి జిల్లాల్లో చేపల సాగు జరుగుతున్న విషయం వాస్తవం. ఎందుకంటే, సుమారు 25 సంవత్సరాల నుంచి డెల్టా ఏరియాలో చెరువుల

తవ్వకమనేది సాగుతోంది. చాలామటుకు ప్రభుత్వ పర్మిషన్ తీసుకుని చెరువులు తవ్వడం జరుగుతుంది. వ్యవసాయానికైతే పది నుంచి ఇరవై వేలు పెట్టుబడి పెడితే, చేపల చెరువులకు సంబంధించి లక్షల్లో పెట్టుబడి పెట్టవలసిన అవసరముంది. ఇదంతా ఆదాయం వచ్చేటువంటి ఈ చెరువుల్లో రైతులు ఎక్కువ మొగ్గుచూపుతున్న విషయం వాస్తవం. అయితే, సిఆర్‌జడ్ భూముల్లోగాని, ప్రభుత్వ భూముల్లో గాని మరి అనాథరైజ్డ్‌గా ఏమన్నా చెరువులు తవ్వితే ఇబ్బంది వుండదు. అయితే రిజిస్టర్డ్ భూముల్లో ప్రభుత్వానికి పర్మిషన్ పెట్టుకుని, మత్స్యశాఖ ద్వారా పర్మిషన్ పొంది చెరువులు తవ్వుతున్న రైతుల్ని ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరముంది. అయితే, మీ ద్వారా మంత్రిగారిని కోరుకుంటున్నాను. మరి వ్యవసాయానికి సంబంధించి అన్ని రకాలుగా ప్రభుత్వం రైతులను ఏ రకంగా అయితే ఆదుకుంటుందో, అదేవిధంగా లక్షలు పెట్టుబడి పెట్టినటువంటి చేపల చెరువుల రైతులకు నష్టం వస్తే వారిని ఆదుకునే పరిస్థితి ప్రభుత్వం ద్వారా లేదు. అయితే ఈ రోజున వ్యవసాయానికి ప్రభుత్వం పన్నుల రూపేణా ఎకరానికి రూ.200 కడితే, ఏవైతే పర్మిషన్ తీసుకున్న చెరువులున్నాయో వాటికి రూ. 500 ఎకరానికి కట్టే పరిస్థితి వుంది. మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. రైతులను ఏ రకంగా పావలావడ్డీకే రుణాలతో మనం ప్రోత్సహిస్తున్నామో, ఈ చేపల చెరువుల రైతులను కూడా ఆ రకంగా ప్రభుత్వం నుంచి రుణ సహాయం అందించి వారిని కూడా ఆదుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ బి. మస్తాన్‌రావు(కావలి) : థాంక్యూ అధ్యక్షా. ప్రత్యేకించి నెల్లూరు జిల్లాలో 2007-2008 లో ఈ మంచినీటి రొయ్యలు ఆక్వాకల్చర్‌కు సంబంధించి.. It is also part of Aquaculture. అప్పుడు గవర్నమెంట్ వాళ్లు చాలా ఎకరాల్లో సాగుచేయడానికి పర్మిషన్ ఇవ్వడం, తరువాత నెక్స్ట్ ఇయర్ వైరస్ వచ్చిన కారణంగా వాటిని అబాన్డన్ చేయడం జరిగింది. వాటికి సంబంధించి గవర్నమెంట్ అంతకుముందు లోన్లు, సబ్సిడీలు కూడా ఇవ్వడం జరిగింది. కానీ, ఈ అబాన్డన్ చేసిన రొయ్యల చెరువుల్లో కట్టలు అట్లాగే వదిలేసి, లోపల వరివేసుకుంటున్న కారణంగా ఏమౌతోందంటే వర్షాకాలంలో నీరు బయటకు పోయేందుకు అవకాశం లేకుండా పక్కనుండేటువంటి వరి పొలాల మీద, ఇతర చెరకు పొలాలమీద పడి ఆ పొలాలన్నీ కూడా దెబ్బతింటున్నాయి. కాబట్టి, అబాన్డన్ చేసినటువంటి రొయ్యల పొలాలకి సంబంధించినటువంటి కట్టలను తీసివేసేదానికి గవర్నమెంట్ చర్యలు తీసుకోకపోవడం వల్ల రైతులు చాలా ఇబ్బందిపడుతున్నారు కాబట్టి, దానికి సంబంధించి మంత్రివర్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మీ ద్వారా కోరుకుంటున్నాను.

శ్రీ పి. రామాంజనేయులు(భీమవరం): అధ్యక్షా, ఈ కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాల్లో చేపల చెరువుల తవ్వకమనేది వాస్తవం. వాస్తవంగా ఈ ప్రాంతం.. మా జిల్లా, చెరువులు తవ్వడం వల్లే కొంత అభివృద్ధి చెందాయి దాంట్లో ఏ మాత్రం సందేహం లేదు. ఈ చెరువులు సారవంతమైన భూముల్లో తవ్వరు. వర్షాధారం... వర్షం వచ్చినప్పుడు ఆ నీరు బయటకు వెళ్లనిచోట, డ్రెయిన్స్ వున్న చోట తవ్వుతారు. దీనికి సంబంధిత అధికారుల నుండి పర్మిషన్ తీసుకునే చెరువులు తవ్వడం జరుగుతుంది. మా ప్రాంతంలో చెరువులు తవ్వడానికి ప్రభుత్వం ప్రోత్సహించాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు(మైలవరం) : అధ్యక్షా, మంత్రి గారు లేదని సత్యదూరమైన సమాధానమిచ్చారు. వాస్తవంగా కృష్ణా, గోదావరి జిల్లాల్లో అడ్డగోలుగా, ఇష్టారాజ్యంగా చెరువులు తవ్వుతున్నారు. ఇవాళ హైకోర్టు కూడా కృష్ణా జిల్లా కలెక్టర్‌ని ఏవిధంగా క్రమబద్ధీకరించారు, ఏ విధంగా అనుమతించారు అని

జూలై, 15 న నిలదీసింది. అదేవిధంగా సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా ఆ పార్టీ, ఈ పార్టీ అని లేకుండా ఇష్టారాజ్యంగా చెరువులు తవ్వుతున్నారు. దయచేసి, అక్కడి వాతావరణ కాలుష్యం గానివ్వండి, ప్రజల మనోభావాలు, గ్రామస్తుల మనోభావాలు దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఏ విధంగా చర్యలు తీసుకుని దీన్ని క్రమబద్ధీకరించాలో చూడాలి, జాగ్రత్తగా చర్యలేవిధంగా తీసుకుంటుందో స్పష్టంగా చెప్పాలని మంత్రి గారిని డిమాండు చేస్తున్నాను.

శ్రీ మర్రి శశిధర్‌రెడ్డి (సనత్‌నగర్): అధ్యక్షా, 2008 వ సంవత్సరంలో నేషనల్ గైడ్‌లైన్స్ ఫర్ మేనేజ్‌మెంట్ ఆఫ్ సైక్లోన్స్ అనేటువంటి డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ తరఫున రిలీజ్ చేసినటువంటి గైడ్‌లైన్స్‌ను, ఇక్కడ కూడా అప్పటి గౌరవ ముఖ్యమంత్రి, దివంగత ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి గారు రిలీజ్ చేయడం జరిగింది. దాంట్లో ఆక్వాకల్చర్‌కు సంబంధించి ఏ విధంగా చర్యలు తీసుకోవాలనేటువంటి దానిపైన కూడా ఒక ప్రత్యేకమైనటువంటి అంశముంది. ఆ గైడ్‌లైన్స్ ప్రకారం యానిమల్ హస్బెండరీ డిపార్టుమెంటు, ఆక్వాకల్చర్ పార్క్స్ మనం ఏర్పాటు చేసుకునేటువంటి అవకాశం వుంది. పొటెన్షియల్ చాలా వుంది. దేశంలో గాని, మన రాష్ట్రంలో గాని. కేవలం పదోవంతు వరకే మనం యుటిలైజ్ చేస్తున్నాము గాని, conversion of cultivable lands is not proper. ఆ రకంగా వుండేటువంటి గైడ్‌లైన్స్‌ని డిపార్టుమెంటు వారేదైనా పరిశీలించారా అనేటువంటిది మంత్రిగారిని అడగదలుచుకున్నాను.

శ్రీ ఎం. మహీధర్‌రెడ్డి(కందుకూరు): అధ్యక్షా, ఈ ఆక్వాకల్చర్‌కు సంబంధించి ఈ తీరప్రాంతంలో ముఖ్యంగా బకింగ్‌హామ్ కెనాల్‌కు అటూ, ఇటూ రెండు పక్కలా కూడా గతంలో ఎప్పుడో బ్రిటీష్ కాలం నుంచి బకింగ్‌హామ్ కెనాల్ కట్టలను కూడా ఆక్రమించుకుని కట్టలు పోసున్నాయి. ఇక్కడ రొయ్యల చెరువులుగా మార్చి, వ్యాధులు తీవ్రంగా వచ్చిన తరువాత వీటన్నింటిని కూడా క్లోజ్ చెయ్యడం జరిగింది. అయితే, వారు తవ్విన చెరువులు మాత్రం ఈ రోజుకు కూడా అట్లాగే వున్నాయి. ప్రతి ఏటా సైక్లోన్ వచ్చినప్పుడల్లా ఈ నీరు బలహీనంగా వున్న ఈ కట్టల మీద నుంచి పొంగి, పక్కనే వున్న పంట పొలాలకు చేటు చేస్తున్నాయి. అయితే, మన ఫిషరీస్ డిపార్టుమెంటు వారు దీనికి సంబంధించి పర్మిషన్స్‌కు అప్లై చేసుకుంటే, ఈ పర్మిషన్స్‌ను వాటికి కూడా ఇంకా కంటిన్యూ చేస్తూ కొనసాగిస్తున్నారు. ఈ రకంగా వాటివల్ల నష్టం జరుగుతున్న ఈ పంటపొలాల పరిరక్షణకు సంబంధించి ఏ రకమైన చర్యలు, జాగ్రత్తలు మీరు తీసుకున్నారని అడుగుతున్నాను.

శ్రీ కొలుసు పార్థసారథి : అధ్యక్షా, 2007 కు ముందు ఈ చెరువులు తవ్వుకోవడానికి ఎటువంటి లైసెన్స్ సిస్టం లేదు. కొంతమంది రైతులు హైకోర్టుకు వెళ్లిన దరిమిలా హైకోర్టు ఉత్తర్వులను అనుసరించి 2007 నుంచి ఈ లైసెన్స్ ఇచ్చే విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ లైసెన్స్ ఇవ్వడానికి జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటుచేసి, ఆ కమిటీలో జాయింట్ కలెక్టర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇరిగేషన్, డిప్యూటీ డైరెక్టర్ గ్రౌండ్ వాటర్ డిపార్టుమెంట్, జాయింట్ డైరెక్టర్ అగ్రికల్చర్, డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్, టెరిటోరియల్ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ ఫిషరీస్ ఆఫీసర్, వీళ్లందరిని కూడా కమిటీలో సభ్యులుగా వేశాము. కమిటీ వారు కూడా కొన్ని నిబంధనలను అనుసరించి పర్మిషన్లు ఇవ్వడం జరుగుతుంది. లేదా బలవంతంగా భూములు తీసుకుంటున్నారని గౌరవ సభ్యులు అడిగారు. బలవంతంగా తీసుకోవడానికి అవకాశం లేదు. క్లియర్ టైటిల్ వున్నవాళ్లకి, లేకపోతే కనీసం 5 సంవత్సరాలు లీజు వున్న వాళ్లకి మాత్రమే పర్మిషన్ ఇచ్చే అవకాశం వుంది కాబట్టి, ఎటువంటి ఒత్తిడి చేసి తీసుకునే పరిస్థితి లేదు. తరువాత, ఫెర్టైల్ అగ్రికల్చర్ ల్యాండ్స్‌ని చెరువులుగా

తవ్వకూడదు అని చెప్పి చాలా స్పష్టమైన ఆదేశాలిచ్చాం. ఎక్కడైతే వ్యవసాయం లాభదాయకంగా వుండదో, లేకపోతే ఎక్కడైతే వర్షాల వల్ల ముంపుకు గురయ్యి భూములు మునిగిపోతూ వుంటాయో అటువంటి భూముల్లోనే ఈ చెరువులు తవ్వడానికి పర్మిషన్ ఇస్తుంది.

ఉ. 11.30

అదేవిధంగా భూమినుంచి బోర్లు వేసి నీళ్లను తోడుకోవడానికి కూడా ప్రభుత్వం పర్మిషన్ ఇవ్వకుండా, ఎక్కడైతే కాలువలు కానివ్వండి, డ్రైనేజి ద్వారా నీళ్లు వెళ్లుతాయో అటువంటి చోటనే పర్మిషన్ ఇచ్చే అవకాశం వుంది. తరువాత ప్రక్క రైతులు ముంపునకు గురౌతున్నారని గౌరవ సభ్యులు ప్రస్తావించారు. దీనికి కూడా ఎక్క డైతే చెరువులు త్రవ్వుతారో, దాని చుట్టు సీపేజ్ చానల్ ఒకదాన్ని త్రవ్వి దాన్ని మెయింటెన్ చేయాల్సిన అవ సరం, బాధ్యత కూడా చేపల చెరువుల యజమానుల మీద వుంది కావున వీటన్నింటిని కూడా ప్రభుత్వం కొన్ని నిబంధనలను అనుసరించే పర్మిషన్లు ఇస్తోంది. నిబంధనలకు వ్యతిరేకంగా పర్మిషన్లను ప్రభుత్వం ఇవ్వడం లేదని గౌరవ సభ్యులకు మీద్వారా తెలియజేస్తున్నాను.

దీని తరువాత ఇంతకుముందు జి.ఓ.కు టైమ్ పర్మిట్ లేదని, ఆ జి.ఓ.ను ప్రభుత్వం కొద్దిగా మాడిఫై చేసి రెండు నెలల్లో ప్రభుత్వం పర్మిషన్ విషయంలో ఒకవేళ "ఎస్ ఆర్ నో" అని చెప్పకపోతే, రైతులు లైసెన్సు వచ్చినట్టుగా భావించి చేపల చెరువులను త్రవ్వుకోవచ్చని కూడా జి.ఓ.లో స్పష్టంగా వుంది. ఇటీవలి కాలంలో కొంత మంది రైతులు ఇన్‌డిస్క్రిమినేట్‌గా భూములన్నింటిని కూడా చెరువులుగా త్రవ్వేస్తున్నారనే ఉద్దేశంతో ఆ రెండు నెలల కాలపరిమితిగా వున్నటువంటి డీమ్డ్ కండీషన్‌ను కూడా తొలగించి, తప్పనిసరిగా ప్రభుత్వం నుండి పర్మిషన్ వచ్చిన తరువాతే చెరువులను త్రవ్వుకోవాలని ప్రభుత్వం చెబుతోంది. కాబట్టి, ఎక్కడ కూడా నిబంధనలకు వ్యతిరేకంగా జరగడం లేదు. ప్రభుత్వం జి.ఓ.ను విడుదల చేసిన తర్వాత కృష్ణా జిల్లాలో ఐదు వేల ఎకారాల వరకు, అలాగే పశ్చిమ గోదావరి జిల్లాలో 3,400 ఎకరాల్లో క్రొత్తగా చేపల చెరువులను త్రవ్వారు.

అదేవిధంగా గౌరవ సభ్యులు మాట్లాడుతూ, ఇప్పటికే కొన్ని చెరువులను త్రవ్వారని, అందులోని వ్యవ సాయం చేస్తున్నారని కూడా చెప్పారు. దానిమూలంగా నష్టపోయిన వాళ్లకు నష్టపరిహారం చెల్లించాలని, అదేవి ధంగా చేపల చెరువుల త్రవ్వకానికి ఆర్థిక సహాయాన్ని గానీ, పావల వడ్డీకి ఋణాలు గానీ ప్రభుత్వం ఇస్తుందా అనే విధంగా అడిగారు. కానీ ప్రభుత్వం వద్ద అటువంటి ప్రతిపాదన ఏది లేదని మీద్వారా గౌరవ సభ్యులకు తెలి యజేస్తున్నాను.

(ప్రజారాజ్యం పార్టీ గౌరవ సభ్యురాలు, శ్రీమతి వంగా గీతావిశ్వనాథ్ గారు అవకాశం ఇవ్వాలని కోరారు.)

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ అయిపోయింది కదమ్మ! వంగా గీతా గారు మాట్లాడండి.

శ్రీమతి వంగా గీతావిశ్వనాథ్: అధ్యక్షా, మినిస్టర్ గారు మాట్లాడుతూ, నిబంధనలు వున్నాయని, అదేవి ధంగా ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలకనుగుణంగానే చేపల చెరువులు త్రవ్వుకోవడానికి పర్మిషన్లు ఇవ్వడం జరుగుతోందని చెబుతున్నారు. కానీ, అది వాస్తవం కాదు. ఒకసారి మంత్రిగారిని జిల్లాల్లో పర్యటించి చూడమ నండి. ఎన్నో సారవంతమైన భూముల్లో కూడా ప్రభుత్వం పర్మిషన్లు ఇచ్చిన సంఘటనలున్నాయి.

అదేవిధంగా మేము మంత్రిగారిని ఒక ప్రశ్నడిగాం. ఏమిటంటే, పర్యావరణ పరిరక్షణ కోసం, అదేవిధంగా ఒకవేళ ప్రక్క రైతులు భూములను ఇవ్వకపోతే గనుక దీంట్లో నుంచి సిపేజ్ వచ్చి ఆ ప్రక్క రైతులు వేసుకున్నటువంటి పంటలన్నీ కూడా నాశనమైపోయే పరిస్థితులున్నాయి. కాబట్టి వీళ్ల హక్కుల పరిరక్షణ కొరకు ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటారు? అలాగే పర్యావరణ పరిరక్షణ కోసం కూడా ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందో మంత్రిగారిని తెలియజేయవలసిందిగా నేను మీద్వారా కోరుతున్నాను.

శ్రీ కొలుసు పార్థసారధి: అధ్యక్షా, నేను అదే విషయం చెప్పడం జరిగింది. ఏమిటంటే, ఎవరైనా సరే చేపల చెరువులను త్రవ్వితే, దాని చుట్టు సిపేజ్ చానల్‌ను ఒకదాన్ని త్రవ్వి, దాన్ని చేపల చెరువు యజమానే మెయింటెన్ చేయాల్సి వుంటుంది. దానిమూలంగా ప్రక్క పంట పొలాలకు గానీ, పంటలకు గానీ, వేరే ఏ విధమైనటువంటి ఇబ్బందులు కలుగవు. అదేవిధంగా దీంట్లో ప్రొహిబిటెడ్ మెడిసిన్స్ గానీ, యాంటిబయాటిక్స్‌ను గానీ వాడకూడదనేటటువంటి ప్రభుత్వ నిబంధనలున్నాయి. ఈ ప్రొహిబిటెడ్ మెడిసిన్స్ గానీ, యాంటిబయాటిక్స్‌ను గానీ వాడకూడదనే నిబంధనలను అలాగే పొల్యూషన్‌ను క్రియేట్‌చేస్తారో వాటిని వాడకూడదని భారత ప్రభుత్వం ఎప్పటికప్పుడు గజిట్ ద్వారా ప్రత్యేకంగా ఉత్తర్వులనిస్తోంది. దానికి విరుద్ధంగా ఏమైనా ప్రొహిబిటెడ్ మెడిసిన్స్ గానీ, యాంటిబయాటిక్స్‌ను గానీ వాడుతున్నట్టు ఎక్కడైనా సమాచారం వున్నా, అదేవిధంగా పర్యావరణానికి ఇబ్బందికరంగా వున్న పరిస్థితులను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినట్లైతే, తప్పకుండా పరిశీలించి ప్రభుత్వం బాధ్యులపై చర్యలు తీసుకుంటుందని నేను మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ నెంబర్: 235 (1773)

## మల్కాజ్‌గిరిలో పార్కు స్థలాల దురాక్రమణ

ప్రశ్న నెం. 235 (1773)

శ్రీ ఎ. రాజేందర్(మల్కాజగిరి) – గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేసారా:

అ) మల్కాజిగిరి మునిసిపాలిటి పరిధిలోని వివిధ కాలనీలలో వున్న మునిసిపల్ పార్కుల వివరాలు ఏమిటి;

ఆ) సదరు పార్కులకు చెందిన స్థలాలను ఆక్రమించుకుంటున్నారన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

**మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి సమాధానం (శ్రీ ఆనం రామనారాయణరెడ్డి):**

అ) మల్కాజిగిరి సర్కిల్‌లోని వివిధ కాలనీలలో 31 పార్కులు వున్నాయి.

ఆ) లేదండి.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదండి.

శ్రీ ఎ.రాజేందర్: అధ్యక్షా, మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలో మునిసిపల్ పార్కులు ఏ విధంగా అన్యాక్రాంతమైనాయనే విషయాన్ని మీద్వారా సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. నేను కూడా మల్కాజిగిరి మునిసిపాలిటిలో 2000వ సంవత్సరం నుంచి 2005వ సంవత్సరం వరకు మునిసిపల్ కౌన్సిలర్‌గా పనిచేయడం జరిగింది. అప్పుడున్న పార్కుల విషయాన్ని దాదాపు 31 పార్కులని గౌరవ మంత్రిగారు సమాధానం మొదటి ప్రశ్నకు చెబుతున్నారు. అదేవిధంగా రెండవ ప్రశ్నకు సమాధానం ''లేదండి'' అని మంత్రిగారు చెబుతున్నారు. మునిసిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు అటు మునిసిపల్ కమీషనర్ గారిని, ఇటు మంత్రిగారినికూడా తప్పుదో వపట్టిస్తున్నారు. ''లేదండి'' అని సమాధానం సబబుకాదనిపిస్తుంది. ఎందుకంటే, గతంలో దాదాపు మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలో 70 కిపైగా మునిసిపల్ పార్కులు వుండేవి. కానీ, 31 పార్కులని అధికారికంగా ప్రభుత్వం లెక్కలు చెబుతోంది. మరి ఏ విధంగా కోర్టుల్లో వాదనలున్నాయి? కొంత మంది కోర్టులకు వెళ్లి అక్కడినుంచి స్టే తెచ్చుకుని అక్కడ నిర్మాణాలు చేపడుతున్నారు. ఆ విధంగా ఎన్ని కోర్టుల్లో పెండింగ్‌లో వున్నాయి, ఎన్ని ఈ విధంగా అన్యాక్రాంతమవుతున్నాయో మంత్రిగారు చెప్పలేదు. ''లేదండి'' అని ఒక మాటతో మంత్రిగారు సమాధానం చెప్పడమనేది చాలా బాధాకరం.

ఇప్పటికైనా సరే, నేను వివరాలతో సహా మంత్రిగారికి చూపిస్తాను. నా నియోజకవర్గ పరిధిలోని మౌలాలి, వసంతపురి, ప్రశాంత్‌నగర్‌లో వున్నటువంటి ఎన్ని మునిసిపల్ పార్కులు గ్రాబ్ అయ్యాయో నేను వాటి వివరాలను ప్రభుత్వానికి తెలియజేస్తాను. అన్యాక్రాంతమైన ప్రభుత్వ పార్కు స్థలాల్లో అక్రమ నిర్మాణాలు అవుతున్నాయి. ఇదేవిధంగా పరిస్థితులు కొనసాగినట్లైతే, వచ్చే రోజుల్లో మాత్రం టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం వల్ల స్మశానాలు గానీ, చెరువులు, కుంటలు గానీ ఏమి మిగలవు. గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ వారు ఎన్నో పెద్ద, పెద్ద ప్రణాళికలకు వేల కోట్ల రూపాయలతో రూపకల్పన చేస్తుంటే, టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల, అవినీతి అక్రమాలకు పాల్పడడం వల్ల, ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా నడుస్తున్నారు. వారిని ప్రభుత్వం కట్టుదిట్టం చేసి, ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా చూడాలని నేను మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు పార్కుల గురించి అడిగినప్పుడు, మల్కాజిగిరి నియోజకవర్గపరిధిలో మునిసిపల్ పార్కులు 31 వున్నాయని నేను మొదటి ప్రశ్నకు సమాధానంగా చెప్పాను. అదేవిధంగా ఎంక్రోచ్‌మెంట్స్ వున్నాయనే ప్రశ్నకు సమాధానంగా ''లేవని'' నేను చెప్పడం కూడా జరిగింది.

మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలో 59 మునిసిపల్ ఓపెన్ స్పేసెస్ కూడా వున్నాయి. ఓపెన్ స్పేసెస్ మాత్రం పార్కుల క్రిందికి రావు. ఇవి మునిసిపల్ ప్రాపర్టీస్ అని, వీటిని ప్రొటెక్ట్ చేయాలనేటటువంటి ఉద్దేశంతో, ప్రభుత్వం గత సంవత్సరంలో తీసుకున్నటువంటి నిర్ణయం మేరకు ఈ 31 పార్కులకు ప్రహారీగోడను నిర్మించి, వీటిని ప్రొటెక్ట్ చేయడానికి తీసుకున్న ప్రయత్నంలో 19 పార్కులకు ప్రహారీగోడను నిర్మించడం జరిగింది. మరో రెండు ప్రస్తుతం ప్రొగ్రెస్‌లో వున్నాయి. అలాగే మరొక పది పార్కులకు ప్రహారీగోడను నిర్మించేపనులను ఈ సంవత్సరపు బడ్జెట్‌లో తీసుకోవడం జరగుతోంది.

అలాగే ఓపెన్ స్పేసెస్‌లో 59 వున్నాయి. అందులో పదహారింటిని ప్రొటెక్ట్ చేయడం జరిగింది. నాలుగు పనులు ప్రోగ్రెస్‌లో వున్నాయి. మిగిలినటువంటి 39 పనులను కూడా ఈ సంవత్సరం బడ్జెట్‌లో తీసుకుంటాం. ఈ పనులకు గాను సుమారు రూ.3.04 కోట్లు ఖర్చు అవుతుందని మాకున్నటువంటి సమాచారం. అభివృద్ధిచేసినటువంటి 31 పార్కుల గురించి మాత్రమే గౌరవ సభ్యులకు మీద్వారా తెలియజేయడం జరిగింది. ఇందులో మూడు మాత్రం కోర్టు కేసుల్లో వున్నాయని మీద్వారా వారికి తెలియజేస్తున్నాను.

శ్రీ ఎ.రాజేందర్: అధ్యక్షా, ఓపెన్ స్పేసెస్‌లో వున్నవాటి విషయాన్ని నేను గతంలో ఎన్నో పర్యాయాలు ప్రభుత్వానికి చెప్పడం జరిగింది. ప్రభుత్వం మునిసిపల్‌శాఖ ఆధ్వర్యంలో ఓపెన్ స్పేసెస్‌లో వున్న వాటి దగ్గర బోర్డులను పెట్టి ప్రొటెక్ట్ చేయాలని, వాటిని క్రమబద్ధీకరించాల్సి వుందని, ప్రాపర్టీస్ మునిసిపలిటి ఆధీనంలో వుందన్నట్టుగా బోర్డులను నిర్మించాలని నేను అధికారుల దృష్టికి తెచ్చినప్పటికి కూడా టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, సక్రమంగా స్పందించడం లేదు. ఇప్పుడు మంత్రిగారు చెప్పిన విధంగా, 59 ఓపెన్ స్పేసెస్‌లో వున్నాయని చెప్పారు. వాటిని కూడా బోర్డులను నిర్మించి, ఎంక్రోచ్‌మెంట్ కాకుండా ఆ స్థలాల్ని కాపాడాలని నేను మీద్వారా మంత్రిగారిని మరొక పర్యాయం కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు తన నియోజకవర్గ పరిధిలో వున్నటువంటి పార్కుల విషయాన్ని మాత్రమే అడిగారు కాబట్టి నేను అంతవరకే చెప్పాను. కానీ, మొత్తం మీద 175 స్థలాలున్నాయి. పార్కులుగా 31 వున్నాయి. ఓపెన్ స్పెసెస్ 59 వున్నాయి, కమ్యూనిటీ హాల్స్‌లో 31 వున్నాయి. అలాగే గ్రేవ్ యార్డ్స్‌లో మరో 17 వున్నాయి. అలాగే ఆలయాల్లో వున్నటువంటివి 17, మిగిలినటువంటివి మరో ఇరవై మేరకు వున్నాయి. మొత్తం కలిపి 175 వున్నాయి. వీటినన్నింటిని కూడా ప్రొటెక్ట్ చేయడానికి, నిధులను ఏర్పాటు చేసుకుంటూ, ప్రతి సంవత్సరం కూడా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోంది. అలాగే, గత సంవత్సరం కూడా కొన్నింటిని తీసుకున్నాం. అలాగే ఈ సంవత్సరం కూడా కొన్ని కార్యక్రమాలను తీసుకుంటాం. అయితే, గౌరవ సభ్యులు అడిగినట్టుగా, ఓపెన్ స్పేసెస్‌ను కమర్షియల్ ఏరియాస్ క్రింద కన్వర్ట్ చేయడానికి మాత్రం మనకు చట్టప్రకారం వీలు కాదు. ఇటీవల కోర్టులు కూడా ప్రభుత్వానికి ఖచ్చితమైన నిర్ణయాలను దాని మీద సూచించడం జరిగింది. ఓపెన్ స్పేసెస్‌అనేవి కేవలం ఓపెన్ స్పెసెస్‌ను పబ్లిక్ యుటిలిటి క్రింద వుంచాల్సిందే తప్ప కమర్షియల్ ఏరియాస్ క్రింద వాటిని కన్వర్ట్ చేయడానికి మాత్రం వీలు కాదని చెబుతూ, కోర్టు నిర్ణయం కూడా వుంది. కాబట్టి మొత్తం 175 ప్రభుత్వ స్థలాలు ఏవైతే మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలో వున్నాయో, వాటిని అన్ని విధాలుగా కూడా ప్రొటెక్ట్ చేయడం మా యొక్క బాధ్యతగా ప్రభుత్వం చేయడం జరుగుతోందని మీద్వారా నేను గౌరవ శాసనసభ్యుడికి తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ నెంబర్: 236 (1864).

ఉ.11.40

## కొత్త చౌక ధరల దుకాణాలు

ప్రశ్న నెం. 236 (1864)

సర్వశ్రీ కె.ఇ.కృష్ణమూర్తి(డోన్), పల్లె రఘునాథరెడ్డి(పుట్టపర్తి), ఎం.చంద్రశేఖర్(జడ్చెర్ల), జి.గోవర్ధన్(కామారెడ్డి), పి.సాయిడ్డి (ఇచ్ఛాపురం) – గౌరవనీయులైన ఆహార, పౌర సరఫరాలు, లీగల్ మెట్రాలజి, వినియోగదారు వ్యవహారాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని అనేక చౌకధరల దుకాణాలకు డీలర్లు లేరన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఇన్‌చార్జీలు నడుపుతున్న దుకాణాలు ఎన్ని వున్నాయి;

ఇ) క్రొత్త చౌకధరల దుకాణాలను తెరవడానికి ఏదైనా డిమాండ్ వుందా;

ఈ) క్రొత్త చౌకధరల దుకాణాలను తెరవడానికి మార్గదర్శక సూత్రాలు ఏమిటి?

**ఆహార, పౌర సరఫరాలు, లీగల్ మెట్రాలజి, వినియోగదారు వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ జూపల్లి కృష్ణారావు):**

అ) అవునండి. కార్డు హోల్డర్ల సౌకర్యార్థం పొరుగున ఉన్న చౌకధరల దుకాణం డీలర్లు ఇన్‌ఛార్జీలుగా కొన్ని చౌకధరల దుకాణాలు నడుస్తున్నాయి.

ఆ) ఇన్‌ఛార్జీలు 2139 చౌకధరల దుకాణాలను నిర్వహిస్తున్నారు.

ఇ) అవునండి.

ఈ) ప్రతి చౌకధర దుకాణం, తన స్వయంభరణ శక్తిని పెంపొందించుకోవడం కోసం దానికి కొన్ని కార్డులను చేర్చడంతోపాటు, కార్డు హోల్డరు, చౌకధర దుకాణం మధ్య ఒక కిలోమీటరు దూరం ఉండేటట్లు చూడడానికి రేషన్ కార్డులను హేతుబద్ధీకరణ చేసిన తర్వాత క్రొత్త చౌకధర దుకాణాలను తెరవడానికి 17-9-2007 తేదీగల ఎం.ఎస్.నెం. 35 జి.ఓ.ను ప్రభుత్వం జారీచేసింది.

శ్రీ కంబాలపాడు ఈడిగ కృష్ణమూర్తి: (శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి): అధ్యక్షా, ఈ సబ్జక్ట్‌లో ప్రధానమైనటువంటి మూడు ప్రశ్నలున్నాయి. మంత్రిగారిచ్చిన సమాధానంలో (ఆ) ప్రశ్నకు సమాధానంగా 2,139 చౌకధరల దుకాణాలను ఈ రాష్ట్రంలో నిర్వహిస్తున్నారని చెప్పారు.

15.02.2010వ తేదీన కలెక్టర్ ఆఫీసు నుంచి వచ్చిన ఆదేశాల మేరకు పౌరసరఫరా శాఖ అధికారులు ఇంటిగ్రేటెడ్ సర్వేను నిర్వహించారు. ఈ ఇంటిగ్రేటెడ్ సర్వేలో నా నియోజకవర్గమైన డోన్ పట్టణంలోనే దాదాపు 26 చౌకధరల దుకాణాలుంటే, వాటినన్నింటిలో కూడా తాత్కాలికంగా ఇంచార్జ్‌లను నియమించారు.ఈ తాత్కాలిక ఇంచార్జ్‌లకు ప్రభుత్వం ఇచ్చేటటువంటివి రూ.550.00 ల కమీషనే గాక, తీరా ఇంటిగ్రేటెడ్ సర్వేలో తేలిందేమిటంటే, ఈ 26 షాపుల్లో దాదాపు 2,243 బోగస్ కార్డులున్నట్టు సర్వేలో నిర్ధారణ అయింది. బహుశా ఈ విషయం మంత్రిగారి దృష్టికి కూడా వచ్చింటుందని నేను భావిస్తున్నాను. అంటే ఒక షాపు మీద ఆ తాత్కాలిక ఇంచార్జ్ దాదాపు రూ.522.00 లు అతను సంపాదించడమేగాకుండా, సగటున వంద కార్డుల చొప్పున అతని వద్ద బోగస్ కార్డులున్నాయంటే, దాదాపు వేలల్లో ఆరు సంవత్సరాలల్లో లక్షల రూపాయలను అక్రమ సంపాధనను ఈ చౌకధరల దుకాణాల డీలర్లు ఆర్జిస్తున్నారనే మాట వాస్తవమా కాదా అని చెబుతూ నేను నా మొదటి ప్రశ్నగా మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. తదుపరి మిగితా ప్రశ్నల గురించి అడుగుతానని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు(చిలకలూరిపేట): అధ్యక్షా, రాష్ట్రంలోగానీ, గుంటూరు జిల్లాలో గానీ చౌకధరల దుకాణాలు అనేక గ్రామాల్లో ఖాళీలు వున్నాయి. వేకెన్సీ వున్నటువంటి చౌకధరల దుకాణాలను డ్వాక్రా గ్రూప్ లకు కేటాయించి, వాస్తవంగా అర్హులైనటువంటి తెల్ల కార్డు రేషన్ కార్డుదారులందరికి రేషన్‌ను సక్రమంగా పంపిణీ చేయడం లేదు. అంతేగాకుండా, ప్రభుత్వ నిబంధనలననుసరించి చౌకధరల దుకాణాల డీలర్లను రాష్ట్రంలో ఎక్కడ కూడా ఎంపిక చేయడం లేదు. అధికార పార్టీ నాయకుల అండదండలతో వారు చెప్పిన పేర్లను మాత్రమే చౌకధరల దుకాణాల డీలర్లుగా ఎంపిక చేయడం జరుగుతోంది. కనుక ఈనాడు అర్హులైన నిరుపేద లకు నిత్యావసర సరుకులైన బియ్యం, పంచదార, కిరోసిన్ వంటివి సక్రమంగా అందడం లేదనేది మొదటి అంశం.

రెండవదేమిటంటే, చౌకధరల దుకాణాల డీలర్లకు ఒక్కొక్క క్వింటాల్‌కు వున్న కమీషన్‌ను రూ.12.92 పై సల నుంచి రూ. 20/-ల మేరకు ప్రభుత్వం పెంచింది. అది కేవలం సరుకు రవాణా చార్జీలకు మరియు చౌకధ రల దుకాణపు అద్దెలకు సరిపోతుంది ఈరోజున. సక్రమంగా ఈరోజున చౌకధరల దుకాణాల్లో నిత్యావసర సరు కుల పంపిణి జరగకపోవడానికి గల ప్రధానమైనటువంటి కారణం కూడా ఏమిటంటే, డీలర్లకు సరైన కమీషన్ లేకపోవడమే. కనుక డీలర్లకు సరైన కమీషన్‌ను పెంచి, ప్రతి పేదవాడికి కూడా బియ్యం, కిరోసిన్ మరియు పంచ దార ప్రతి మాసం అందేవిధంగా చూడాలి. అదేవిధంగా ఇటీవలి కాలంలో కిరోసిన్ మరియు పంచదార కోటాను కూడా ప్రభుత్వం తగ్గించడం జరిగింది. పేదవాడికి మాత్రం సక్రమంగా సరుకులను చౌకధరల దుకాణాల ద్వారా రాష్ట్రంలో ఎక్కడ కూడా అందడం లేదు. అలాగే, ఎక్కడ కూడా డీలర్లు సరైన పద్ధతుల్లో సరుకులను తూకం వేయడం లేదు. కొలతల్లో తప్పులు దొర్లుతున్నాయి, సరైన విధంగా కొలతలను వేసి సరుకులను పంపిణి చేసేటటువంటి పరిస్థితి రాష్ట్రంలో ఎక్కడా కనబడడం లేదు. కనుక చౌకధరల దుకాణాల మీద ప్రత్యేకంగా విజిలె న్స్‌ను వేయాలి గతంలో నిఘా విభాగం పటిష్టంగా వుండేది. ఈనాడు ఆ పరిస్థితి లేదు. ఈనాడు చౌకధరల దుకాణాలపై ఎక్కడ కూడా విజిలెన్స్ దాడులు నిర్వహించడం లేదు. చౌకధరల దుకాణా డీలర్లు మాత్రం వారి ఇష్టారాజ్యంగా సరుకులను బ్లాక్ మార్కెట్లో అమ్ముకోవడమే ధ్యేయంగా పనిచేస్తున్నారు.

అధ్యక్షా, ఒకే ఒక విషయం ఏమిటంటే, రాష్ట్రంలో రైస్ మిల్లర్ ఓనర్స్‌ను ఎవరైతే వున్నారు వారే ట్రాన్స్ పోర్ట్ ఏజెంట్స్‌గా వుండి, డిపోలో బియ్యాన్ని దించుకోకుండా నేరుగా రైస్ మిల్లుల్లో సరుకులను దించుకుంటు న్నారు. గుంటూరు జిల్లాకు సంబంధించి మేము అనేక ఉదాహరణలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చాం. తాత్కాలిక చర్యలను ప్రభుత్వం తీసుకుంటుంది తప్ప, కఠినంగా బ్లాక్ మార్కెట్‌ను నిరోధించేటటు వంటి చర్యలను మాత్రం ప్రభుత్వం తీసుకోవడం లేదు. అదేవిధంగా కోర్టుకు వెళ్లి స్టే తీసుకుని వచ్చినటువంటి వారిని రాజకీయ జోక్యంతోటి మరల ఎవరైతే అవకతవకలకు పాల్పడుతున్నారో, వారినే తిరిగి డీలర్లుగా నియ మిస్తున్నారు. కనుక పౌరసరఫరాల శాఖ మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చేదేమిటంటే, గుంటూరు జిల్లాలో అనేక అవకతవకలు జరిగినాయి, డైరెక్టుగా చీరాల వేర్ హౌస్‌కు, రైల్వే గోడౌన్స్‌కు చౌకధరల డిపోల నుండి కూడా సరుకులు తరలిపోవడం జరిగింది. కనుక వీటిమీద కఠినమైన చర్యలు తీసుకోవాలని మీద్వారా మేము ప్రభు త్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

శ్రీ గంప గోవర్ధన్: అధ్యక్షా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం కార్డు హోల్డర్‌కు దుకాణం వున్న ప్లేస్‌కే ఒక కిలోమీటరేవుండాలనే నిబంధన వుంది. రాష్ట్రంలో ఒక్కొక్క గ్రామ పంచాయతీలో చాలా హాంలెట్స్ వున్నాయి. వారు నివసిస్తున్న ప్లేస్ నుంచి రెండు నుంచి మూడు కిలోమీటర్ల దూరం నడుచుకుంటూ వచ్చి సరుకులను తీసుకుపోవడానికి ప్రతినెల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. అలాగ చౌకధరల దుకాణానికి రెండు, మూడు కిలోమీటర్ల దూరంలో నివాసం వున్నటువంటి కార్డు హోల్డర్లకు ప్రభుత్వం ఏమైనా నిబంధనల్లో సడ లింపు ఇచ్చి, ఆ యా ప్రాంతాల్లోనే దగ్గరగా చౌకధరల దుకాణాన్ని ఏమైన ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసు కుంటుందా? అదేవిధంగా ఎన్నికల సమయంలో ప్రజలకు ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు హోల్డర్లందరికి ఒక్కొక్కరికి నెలకు ముప్ఫై కిలోల బియ్యం చొప్పున ప్రతి నెల ఇస్తామని వాగ్ధానం చేసింది. కానీఇంతవరకు ఆ వాగ్ధానాన్ని నెర వేర్చలేదీ ప్రభుత్వం. ఎప్పటి లోగా ముప్ఫై కిలోల బియ్యాన్ని ప్రభుత్వం ఇస్తుందో చెప్పవలసిందిగా నేను మీద్వారా మంత్రిగార్ని కోరుతున్నాను.

చివరగా ఒక ప్రశ్న ఏమిటంటే, రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లకు సరఫరా చేస్తున్నటువంటి బియ్యం కోటాను తగ్గించారు. కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి, ఎప్పటిలోగా దాన్ని పునరుద్ధరిస్తారో చెప్పవల సిందిగా నేను ప్రభుత్వాన్ని మీద్వారా డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు, శ్రీ కె.ఇ. కృష్ణమూర్తిగారు మాట్లాడుతూ, డోన్ నియో జకవర్గంలో 26 టెంపరరీ ఇంచార్జ్‌లను పెట్టారని, 2,243 బోగస్ కార్డులను ఐడెంటిఫై చేయడం జరిగిందని ప్రస్తావించారు. రేషన్‌షాప్స్‌కు సంబంధించి డోన్ మండలం మరియు టౌన్‌లో మొత్తం షాపులు 68 వున్నాయి. ఇందులో రెగ్యులర్‌గా 22 చౌకధరల దుకాణాలు నడుస్తున్నాయి. ఇంకా ఏడు షాపులను ఇతర షాపులకు ట్యాగాన్ చేయడం జరిగింది. 39 షాపులు టెంపరరీ ఆపరేషన్ ద్వారా నడుస్తున్నాయి. ఎప్పుడైతే వీటిని తాత్కా లికమైనవని ప్రభుత్వం గుర్తించడం జరిగిందో, వాటిని నోటిఫై చేసి, నిన్ననే ఈ డీలర్‌షిప్పుల సెలెక్షన్ గురించి అభ్యర్థులను ఇంటర్వ్యూ కూడా నిర్వహించడం జరిగింది. ఇంకా కొన్ని కేసులు కోర్టుల్లో నిల్వలో వున్నాయి. ఆ విధంగా నిల్వల్లో వున్న కేసుల్లో కూడా స్టేలను వెకేట్ చేయించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది.

రాష్ట్రం మొత్తంలో ఈనాడు 43,000 చౌకధరల దుకాణాలకు గాను, 2,139 దుకాణాలు ఖాళీగా వున్నాయి. ఇందులో సుమారు 966 షాపులు డీలర్లుగా వున్న వ్యక్తులు చనిపోయిన కారణంగా ఖాళీలు ఏర్ప డ్డాయి. మిగితా 1173 దుకాణాల డీలర్లపై కేసులు పెట్టిన కారణాన ప్రభుత్వం వారిని సస్పెండ్ చేయడం జరి గింది. కోర్టులో వీటికి సంబంధించిన కేసులు విచారణలో వున్నాయని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తు న్నాను.

అధ్యక్షా, గౌరవ సభ్యులు, బోగస్ కార్డుల ఏరివేత విషయాన్ని ప్రస్తావించారు. ఈ విషయం డోర్ టు డోర్ సర్వేలో, వెరిఫికేషన్‌లో 2,243 కార్డులను బోగస్ కార్డులుగా అధికారులు గుర్తించడం జరిగింది. వీటిని గ్రామ సభలను నిర్వహించి, మళ్లీ గ్రామ సభల్లో వెరిఫై చేసిన తరువాత నిజమైనటువంటి లబ్ధిదారులకు అన్యాయం జరగకుండా మరల ఆ కార్డు హోల్డర్లందరిని తొలగించకుండా, రెస్టోర్‌చేసి, అక్రమంగా వున్న కార్డు లను మాత్రమే ఏరివేయడం జరుగుతుంది.

గౌరవ సభ్యులు, శ్రీ పుల్లారావు గారు మాట్లాడుతూ, చౌకధరల దుకాణాల ఖాళీల గురించి ప్రస్తావించారు. రాష్ట్రం మొత్తంలో వున్న చౌకధరల దుకాణా డీలర్ షాపుల గురించి ప్రస్తావించారు. ఎక్కడెక్కడైతే వేకెన్సీలున్నాయో, వాటికి గల ప్రధానమైనటువంటి కారణం, గతంలో వారు చేసినటువంటి అక్రమాల కారణంగా వారిపై కేసులు నమోదైన కారణంగా ఆ దుకాణాలను సస్పెండ్ చేయడం జరిగింది. కేసులు కోర్టులో నిల్వలో వున్నాయి. కోర్టు తుది ఉత్తర్వులు వెలువడిన వెంటనే, వాటిని మరల ఇంటర్వ్యూలు నిర్వహించి, అర్హత వున్న వాటిని తిరిగి రెస్టోర్ చేసేటటువంటి కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని నేను మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

నిత్యావసర సరుకుల పంపిణీ సక్రమంగా జరగడం లేదని, అధికార పార్టీ నాయకుల అండదండలతో చౌకధరల దుకాణాల డీలర్లను ప్రభుత్వం నియమిస్తోందని గౌరవ సభ్యులు, శ్రీ పుల్లారావు గారు ప్రస్తావించారు. గౌరవ సభ్యులకు మీద్వారా తెలియజేసేదేమిటంటే, చౌకధరల దుకాణాల డీలర్లను సెలెక్టు చేసేది ప్రజాప్రతినిధులు కాదు. వీరిని ప్రభుత్వాధికారైన రెవిన్యూ డివిజినల్ అధికారి ఆయన పరిధిలోని చౌకధరల దుకాణా డీలర్లను నియమిస్తారు. నియామకాలను ఇంటర్వ్యూ ద్వారా, వారి యొక్క అర్హత, ప్రతిభ ఆధారంగా వారి నియామకం వుంటుంది తప్ప పార్టీల ప్రాతిపదికగా మాత్రం కాదని నేను గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అట్లాగే చౌకధరల దుకాణా డీలర్లకు ఇచ్చే కమీషన్‌ను పెంచాలని గౌరవ సభ్యులు ప్రభుత్వానికి సూచించారు. కమీషన్ గతంలో వున్నదానికంటే, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెంచడం కూడా జరిగింది.

అట్లాగే, కిరోసిన్ మరియు పంచదార కోటా గురించి కూడా గౌరవ సభ్యులు ప్రస్తావించారు. వారికి తెలియజేసేదేమిటంటే, రాష్ట్రంలో ఎక్కడ కూడా కిరోసిన్ కోటాను తగ్గించలేదు. స్ట్రీమ్‌లైన్ చేసి కోటాను రెగ్యులేట్ చేయడం మాత్రమే జరిగింది. ఎక్కడ కూడా కోటాను తగ్గించలేదు. అట్లాగే పంచదార విషయంలో కూడా, భారత ప్రభుత్వం కేటాయించినటువంటి విధంగానే పంపిణీని రాష్ట్ర ప్రభుత్వం చేస్తుంది తప్ప, ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వ పరంగా ఏమి చేయడంలేదు. గతంలో అవలంభించినటువంటి పద్ధతులవల్ల మరియు గతంలో పంచదారను ఇంపోర్ట్ చేసుకున్న కారణాన ఈ ఇబ్బందులొస్తున్నాయి.

తరువాత కొలతల విషయానికి సంబంధించి గౌరవ సభ్యులు మాట్లాడుతూ, తూకాలు, కొలతలను సక్రమంగా పాటించడం లేదని, పాత పద్ధతుల్లోనే అంటే బాటలు, తక్కెడలతో కొలతలను తూస్తున్నారని ప్రస్తావించారు. ఆ విషయంలో కూడా గౌరవ ముఖ్యమంత్రిగారితో సమీక్షలో చర్చించి, అవకాశముంటే ఎలక్ట్రానిక్ ఇక్విప్‌మెంట్స్ ద్వారా వేయ్‌మెంట్స్ చేసే విధానాన్ని పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను.

చౌకధరల దుకాణాల అక్రమాలపై విజిలెన్స్ దాడులను ప్రభుత్వం సక్రమంగా నిర్వహించడం లేదని గౌరవ సభ్యులు ప్రస్తావించారు. ఆ విషయంలో నేను స్పష్టంగా చెప్పాను. రాష్ట్రం మొత్తంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ద్వారా నాలుగు వేల కేసులను రిజిష్టర్ చేయడం జరిగింది. కేవలం రేషన్ షాప్స్‌కు సంబంధించిన డీలర్లపై నమోదు చేసిన కేసుల సంఖ్య 1,009 ఒక సంవత్సర కాలంలోనే అనే విషయాన్ని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. వీరు అక్రమంగా చేసినటువంటి లావాదేవీల వల్ల మొత్తం 22,112 క్వింటాళ్ల

బియ్యాన్ని సీజ్ చేయడం జరిగింది. అట్లాగే 2,41,735 లీటర్ల కిరోసిన్‌ను సీజ్ చేయడం జరిగింది. కేసులను రిజిష్టర్ చేయలేదనే మాట మాత్రం వాస్తవం కాదు. కేవలం ఒకే ఒక సంవత్సర కాలంలో 1009 చౌకధరల దుకాణాల యజమానులపైన వివిధ కారణాలతో కేసునులను నమోదు చేయడం జరిగింది.

ఉ.11.50

అట్లాగే గౌరవ సభ్యులు జనార్దనరెడ్డి గారు మాట్లాడుతూ డీలర్ షాపులు వినియోగదారులకు 1 కిలో మీటరు కంటే ఎక్కువ దూరంలో ఉన్నాయన్నారు. వీటిని స్ట్రీమ్‌లైన్ చేసి, 1 కిలోమీటరు దూరం కంటే ఎక్కువ ఉన్నచోట ఆ దూరం తగ్గించేందుకు కొత్తగా షాపులను ఎంపిక చేస్తున్నాము. చేసి, దూరం తగ్గించి ప్రజలకు మేలు చేసే కార్యక్రమం చేస్తున్నాము.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి : అధ్యక్షా, మంత్రి గారు తమ సమాధానంలో 39 షాపులు 6 సంవత్సరాల నుంచి టెంపరరీగా నడుస్తున్నాయన్నారు. ఈ 6 సంవత్సరాలలో అక్రమంగా సంపాదించిన డీలర్సుపై ఆర్ఆర్ యాక్టు కింద రికవరీ సాధిస్తారా? కొత్త షాప్సు కొరకు నిన్ననే నోటిఫికేషను ఇచ్చామని మంత్రి గారన్నారు. కొత్తగా ఇచ్చేటప్పుడు మార్గదర్శక సూత్రాలు పాటించారా? అందులో ఎస్‌సిలకు, మహిళలకు రిజర్వేషన్సు పాటించి, ఫిజికల్లీ ఛాలెంజ్డ్ వారికి రిజర్వేషను పాటించలేదని మంత్రి గారి దృష్టికి తెస్తున్నాను.

అదే విధంగా మా కర్నూలు జిల్లాలో నిన్న 10వ తరగతి పాసైన అబ్బాయి అప్లికేషను పెట్టుకుంటే అతడికి రిటెన్ ఎక్జామినేషన్ పెట్టారు. మా కర్నూలు జిల్లాలో ఇంతవరకూ 30 సంవత్సరాల నుంచి పంపిణీ వ్యవస్థ నడుస్తున్నప్పటికీ ఎన్నడూ రిటెన్ ఎగ్జామినేషన్ పెట్టలేదు. నిన్న పెట్టారు. నేను అడిగేది, ఒక ఊరిలో 10 వ తరగతి పాసైన అబ్బాయి, ఎం.ఎ. చదివిన అబ్బాయి దరఖాస్తు చేసుకుంటే, రిటెన్ ఎగ్జామినేషను పెట్టి ఏ విధంగా రిజల్టు తెస్తారు? మంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ బి. సత్యానందరావు (కొత్తపేట): అధ్యక్షా, ప్రజా పంపిణీ వ్యవస్థ చాలా ముఖ్యమైనది. వాస్తవంగా మాట్లాడాలంటే ఎవరెన్ని మాట్లాడినా రాజకీయాలకు అతీతంగా ఈ వ్యవస్థ నడిచినపుడే దానికి మంచి ఫలితాలు వస్తాయి. పార్టీ వేధింపుల వల్ల చౌక దుకాణాల మీద 6ఎ కేసులు వస్తున్నాయి. దాని వల్లే ఇన్‌ఛార్జిలను వేయాల్సివస్తోంది. ఇన్‌ఛార్జిల వల్ల సరిగ్గా పంపిణీ జరగడం లేదు. పేదలు ఇబ్బంది పడుతున్నారు. ఇది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా అని అడుగుతున్నాను. 6ఎ కేసులు త్వరితగతిన పరిష్కరించి, ఇన్‌ఛార్జిలు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఆలాగే శివారు గ్రామాలలో షాపుల దూరాన్ని రీస్ట్రక్చర్ చేయాల్సినవి చాలా గ్రామాలున్నాయి. అటువంటి పాయింట్స్ చూసి రీస్ట్రక్చరింగ్ చేసే ఏర్పాటు చేయాలి.

మూడవది, కండిషన్సు సరిపోక డీలర్సు తప్పు చేస్తున్నారా లేక కావాలనే తూకాల్లోనూ, పంపిణీలోనూ వేరే విధంగా ఆదాయం కోసం చేస్తున్నారా దేనికోసం చేస్తున్నారో గమనించి, ఈ పిడిఎస్ వ్యవస్థను మరింత

పటిష్టం చేయడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తోందా? సక్రమంగా పంపిణీ చేయడానికి ఏ విధమైన చర్యలు తీసు కుంటోందో చెప్పాలని కోరుతున్నాను.

جناب سید احمد پاشاہ قادری (Sri Syed Ahmed Pasha Quadri, Charminar Constituency): جناب اسپیکر صاحب! ایک اہم مسئلہ پر میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہتا ہوں کہ آج دیڑھ، دو سال سے راشن کی دوکانوں کے ذریعہ عوام کو تکلیف ہو رہی ہے۔ خصوصاً صبح چار، پانچ بجے سے خواتین راشن کی دکانوں پر جا کر بیٹھتی ہیں۔ 2139 دوکانوں کو merge کیا گیا، اور اس کی جگہ متبادل دکانوں کو روک دیا گیا۔ پہلے تو یہ کہ اس طریقہ سے دوکانوں کے کم ہونے اور دھاندلیوں کی وجہ سے عوام کو اناج برابر نہیں مل رہا ہے۔ 2007ء کا ایک جی۔او۔ ہے جس کے ذریعہ راشن کی دوکانوں کو ایک کیلومیٹر کے فاصلہ پر رکھنے کا حکم دیا گیا ہے۔ میں سمجھتا ہوں کہ یہ عوام کے لئے انتہائی تکلیف دہ ہے، اس فاصلہ کو کم کیا جانا چاہئے۔ دیڑھ دیڑھ، دو دو کیلومیٹر کے فاصلہ پر کارڈ ہولڈر رہتے ہیں، اور دوکان کا فاصلہ بڑا دور کا ہوتا ہے۔ نزدیک کے علاقوں میں دوکانوں کا ہونا اور راشن کی دوکانوں میں آبادی کے حساب سے اضافہ ہونا بہت ضروری ہے۔ دو سال سے اس پر ہائی کورٹ کا اسٹے ہے، میں پوچھنا چاہتا ہوں کہ حکومت اس اسٹے کو کیوں vacate نہیں کرواتی؟ محکمہ سول سپلائیز کے عہدہ دار مل کر راشن کی دوکان والوں کو وہ اسٹے دلوائے ہیں۔ محکمہ کے لوگوں کا اس میں سازباز ہے، اس لئے حکومت نے آج تک اس اسٹے کو vacate نہیں کروایا۔ میں آپ کے ذریعہ حکومت سے کہنا چاہتا ہوں کہ عوام کی ایک اہم اور بنیادی ضرورت کی تکمیل کے لئے راشن کی نئی دوکانوں کا ہونا ضروری ہے۔ آپ بتائیے، کتنے لوگوں کو اس سلسلہ میں پریشانی ہو رہی ہے، کیونکہ یہاں حکومت کی طرف سے کوئی نگرانی نہیں ہے۔ غریب لوگ راشن کی دوکانوں پر چار چار گھنٹے لائن لگا کر ٹھہرتے ہیں، اور ان کو راشن نہیں ملتا۔ آپ نے پہلے گیاس کا تیل کم کر دیا شکر کم کر دی، اور آج مرکز سے اناج منگوانے میں آپ ناکام ہو چکے۔ جو بھی requirement ہو، آپ کو مرکز سے اس کو منگوانا چاہئے، جو ضرورت کے مطابق ہو۔ لیکن آج راشن کی دوکانوں کی قلت ہونے کی وجہ سے غریب لوگوں کو نقصان ہو رہا ہے اور غریب لوگ تکلیف اٹھا رہے ہیں۔ میں آپ کے ذریعہ کہنا چاہتا ہوں کہ اس سلسلہ میں ڈپارٹمنٹ کے لوگ ملوث ہیں جو ہائی کورٹ کے اس اسٹے کو vacate نہیں کروا رہے ہیں۔ آپ اس اسٹے کو فوراً vacate کروائیے، راشن کی دوکانات کا اضافہ کیجئے، اور اناج میں جو دھاندلیاں ہو رہی ہیں، اس کی enquiry کر کے خاطیوں کے خلاف کاروائی کیجئے۔

శ్రీ ఎం. విజయప్రసాద్(విశాఖపట్నం-వెస్ట్) : థేంక్స్ అధ్యక్షా. అధ్యక్షా, ఈ చౌక దుకాణాల ద్వారా పంపిణీ అనేది ఎంతో ప్రతిష్టాత్మకమైన పథకం. కొన్ని వేల కోట్ల రూపాయలను సబ్సిడీగా ప్రభుత్వం వెచ్చిస్తోంది. మంత్రి గారు ఇందాకా మాట్లాడుతూ 1.5 కిలోమీటర్ల దూరంలో ఒక చౌకదుకాణం ఉండేలా ఆలోచిస్తున్నామ న్నారు. నా నియోజకవర్గం విశాఖ పశ్చిమలో 5 కిలోమీటర్లకు పైబడి ఏరియా వుంది. అందులోని ఆస్వాని పాలెం నుంచి పెద్ద వాళ్లు ట్రాక్ దాటి ఐటిఐ జంక్షనుకు వస్తున్నారు. చౌకదుకాణం నుంచి సరుకులు తీసుకువెళ్ల డానికి వాళ్లు ఇబ్బందులు పడుతున్నారు. ఇదివరకే కలెక్టరు గారి దృష్టికి తేవడం జరిగింది. దానికి సెపరేట్‌గా ఒక రేషన్ డిపోని ఎలాట్ చేయమని కోరాం. అదింకా పెండింగులో వుంది. అది ఏమైందో చెప్పాలి. అలాగే, చాక లిగెడ్డ అని కంచరపాలెంకు కొంచెం దూరంలో వుంది. దానికి జ్ఞానాపురం డిపోలో ఎలాట్‌మెంటు ఇచ్చారు. అది కూడా దూరంలో వుంది. అందువల్ల చాకలిగెడ్డలో ఒకటి, ఆస్వానిపాలెంలో ఒకటి ఇవ్వాలి. అలాగే టైమింగ్స్

సరిగా పాటించడం లేదు. నాలుగైదు రోజులకే సరుకు అయిపోయిందని అంటున్నారు. అందువల్ల పేదలు ఇబ్బంది పడుతున్నారు. సరైన పద్ధతిలో వీటిని నిర్వహించాలని కోరుతున్నాను.

శ్రీ డి. వై. దాస్ (పామర్రు): అధ్యక్షా, దీపం పథకం కింద పట్టణాల్లో 4 లీటర్లు, పల్లెటూళ్లలో 2 లీటర్లు కిరోసిన్ ఇస్తున్నారు. నా నియోజకవర్గంలో ప్రజలు పల్లె ప్రాంతంలో ఉన్నవారు. వాళ్లంతా గగ్గోలు పెడుతున్నారు. కాబట్టి ఈ పల్లెటూరిలో వున్నవారికి కూడా పట్టణవాసులతో సమానంగా 4 లీటర్ల కిరోసిన్‌ను ఇస్తే , పేదవాళ్ల ఇబ్బందులను కొంతవరకైనా తీర్చిన వాళ్లం అవుతామని తమ దృష్టికి తెస్తున్నాను అధ్యక్షా.

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ): అధ్యక్షా, ఈ ఇన్‌ఛార్జిలతో సంవత్సరం, 6 మాసాలు నడిపిస్తున్నారు. దీని వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రెండవది, ప్రతి 250 కార్డులు ఉండేచోట తండాలు గాని, గూడెములు గాని 2-3 కిలోమీటర్ల దూరం పోయి రేషను తీసుకోవాల్సి వస్తోంది. దాని కోసం ఒక రోజు పనులు మానుకోవలసి వస్తోంది వారికి. కాబట్టి 250 కార్డులు వుంటే వాటిని సెపరేట్‌గా బైఫర్‌కేషన్ చేయాలని కోరుతున్నాను. మూడవది, టైమింగ్సు మెయింటైన్ చేయడం లేదు. రేషన్ రాగానే 2-3 రోజులు ఇస్తున్నారు. తర్వాత షాపు మూసేస్తున్నారు. తర్వాత మిగిలిన రేషనును అమ్ముకుంటున్నారు. అందుకే రేషన్ రాగానే 10-15 రోజులు ఉదయం నుంచి సాయంత్రం వరకూ తెరిచిపెట్టి, రేషను ఇచ్చేలా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, కృష్ణమూర్తి గారు మాట్లాడుతూ మినిమం క్వాలిఫికేషను 10వ తరగతి పెట్టారు, రిటెన్ ఎగ్జామినేషనులో పి.జి. వాళ్లు వస్తే ఎట్లా చేస్తారని అడిగేరు. ఇప్పటివరకూ ఏవైతే ఆథరైజ్డ్ నామినేషన్సు పైన షాప్సు ఉన్నాయో అవి మా దృష్టికి రాగానే మొట్టమొదటగా వాటిని ఫిలప్ చేసే కార్యక్రమం చేస్తున్నాము. ఈ ప్రాసెస్‌లో లోకల్ ఉన్న వాళ్లు ఎగ్జామ్ పెట్టారు అధ్యక్షా. ఈ ఎగ్జాం పేపర్ 10వ తరగతి స్టాండర్డులోనే ఫిక్సు చేశారు తప్ప, పి.జి. స్టాండర్డులో లేదు. అట్లాగే ఎగ్జామ్‌కి కొన్ని మార్కులు, ఓరల్ టెస్టుకి కొన్ని మార్కు ఉంటాయి. రెండింటినీ కంబైన్ చేసి, ఆ కార్యక్రమం చేస్తారు.

గౌరవ సభ్యులు 6ఎ కేసుల గురించి మాట్లాడేరు. ఈ 6ఎ కేసులు ఎన్‌ఫోర్సుమెంటు అఫీషియల్సు, ఆర్‌డివో, ఎమ్మార్వోలు పెట్టారు.

మ. 12.00

ఈ కేసుల్లో కొన్ని లీగల్ ప్రాసెసెస్ ఇన్‌వాల్వై ఉంది. హై కోర్టులో ఈ విధంగా కేసులు ఉన్నాయి. ఈ మధ్య కాలంలో సంబంధిత లీగల్ అఫీషియల్స్‌ని పిలిచి, రెవ్యూ చేయడం జరిగింది. వీలైనంత త్వరలో వీటిని రెగ్యులర్‌గా ప్రాసెస్ చేసి, వీటిని క్లోజ్ చేసి, మళ్లీ ఫిలప్ చేసే కార్యక్రమాన్ని చేస్తాము. పాషాఖాద్రీ గారు రేషన్ షాప్స్ మెర్జర్ గురించి చెప్పారు. ప్రభుత్వం ఒక ఆలోచన చేసి, ఎక్స్‌పర్‌మెంట్ బేసిస్‌లో ఈ వెహికిల్స్ ఏవైతే ఉన్నాయో, వాటిని ఉమెన్ గ్రూప్స్‌కి ఇవ్వాలని ప్రయత్నం చేస్తోంది. దీని విషయం లీగల్ డిపార్ట్‌మెంట్‌కి రెఫర్ చేయడం జరిగింది. అది వచ్చిన తరువాత దీని గురించి ఆలోచిస్తాము.

جناب جوپلی کرشنا راؤ (Sri Jupalli Krishna Rao, Hon'ble Minister, Food & Civil Supplies):

جناب سید احمد پاشاہ قادری صاحب نے جیسے کہا کہ راشن کی دوکانوں کی قلت ہے، یہ صحیح ہے ۔ اس کو streamline کرکے regular کرنے کے لئے پورے رنگا ریڈی ڈسٹرکٹ میں ہم تقریباً 800-900 نئ راشن کی دوکو کانیں کھول رہے ہیں ۔ ہائی کورٹ نے جو اسٹے دیا، ہم نے رنگا ریڈی ڈسٹرکٹ میں پورے اسٹے vacate کروائے ہیں، اور حیدرآباد میں جو اسٹے ہے، اس کو vacate کرنے کے لئے بھی کوشش جاری ہے ۔ معزز ممبر نے جو کچھ بھی مسئلہ اٹھایا ہے، اس کے ساتھ انصاف کرنے کی ہم پوری پوری کوشش کریں گے ۔ اس سے پہلے کیروسین شہروں میں دس لیٹر دیا جاتا تھا، اس کو ہم نے آٹھ لیٹر کیا ہے ۔

అలాగే, విజయకుమార్ గారు మాట్లాడుతూ, వారి నియోజకవర్గం లోని అశ్వనిపాలెం ఐదు కి.మీ. డిస్టెన్స్‌లో ఉందని చెప్పారు. తప్పకుండా అక్కడి సమాచారం తెప్పించుకొని ప్రజలకు ఇబ్బంది కాకుండా, స్ట్రీమ్ లైన్‌చేసి, ఆ దూరాన్ని తగ్గించడానికి, అవసరమైతే ఎక్స్‌ట్రా షాప్ క్రియేట్ చేయడానికి కార్యక్రమం చేస్తాను. సభ్యులు దాస్‌గారు మాట్లాడుతూ, పట్టణాల్లో నాలుగు లీటర్స్ కిరోసిన్‌ని ఇచ్చి, రెండు లీటర్స్ మాత్రమే గ్రామాల్లో ఇస్తున్నారని, గ్రామాల్లో కూడా నాలుగు లీటర్ల చొప్పున ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం గతంలో 75వేల కిలో లీటర్స్ కిరోసిన్‌ని ఇవ్వగా నేడు దాన్ని 55వేల కిలోలీటర్స్‌కి, ఈ కొత్త గ్యాస్ కనెక్షన్స్ ఇచ్చిన దగ్గర తగ్గించింది. దీన్ని రెట్టింపు చేయాలని మేము కూడా అడగడం జరిగింది. వారు దీన్ని రెస్టోర్ చేస్తే దాని గురించి ఆలోచన చేస్తాము. గౌరవ సభ్యులు రంగారెడ్డి గారు మాట్లాడుతూ, తండాల్లో షాప్స్, ఎక్కువ డిస్టెన్స్‌లో ఉన్నాయని చెప్పారు. ఈ విషయంలో సమాచారాన్ని రాష్ట్ర వ్యాప్తంగా తెప్పించుకొంటున్నాము. డెఫినెట్‌గా, ఎక్కడా ఎవరికీ ఇబ్బంది కాకుండా స్ట్రీమ్‌లైన్ చేసి అవసరమైన షాప్స్ వచ్చే ఏర్పాటు చేస్తున్నాము.

ప్రశ్న నెం.237(1626)

MR. SPEAKER: Question No.237(1626) is postponed at the request of the Member.

## భీమవరంలో కొబ్బరి పరిశోధనా కేంద్రం

ప్రశ్న నెం.238 (1833)

శ్రీ పి. రామాంజనేయులు – గౌరవనీయులైన వ్యవసాయ ఉద్యానవన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) రాష్ట్రంలో కొత్తగా కొబ్బరి పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా :

ఆ) అయితే, భీమవరంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో సదరు కేంద్రాన్ని ఏర్పాటు చేసే అవసరాన్ని ప్రభుత్వం గుర్తించిందా :

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకొనే చర్యలేమిటి?

**వ్యవసాయ ఉద్యానవన శాఖ మంత్రి (శ్రీఎన్. రఘువీరారెడ్డి):**

**అ) లేదండి.**

**ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదండి.**

**ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదండి.**

శ్రీ పి. రామాంజనేయులు : అధ్యక్షా, మా భీమవరం నియోజకవర్గంలో 'కృషి విజ్ఞాన కేంద్రం' ఉంది. దాంట్లో 'కొబ్బరి పరిశోధనా కేంద్రాన్ని' ఏర్పాటు చేస్తే మా వెస్ట్ గోదావరి జిల్లా ప్రాంతాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. మా ప్రాంతంలో ప్రతి ఇంటికి ఒక కొబ్బరి చెట్టు, ప్రతి పొలం గట్టున కొబ్బరి చెట్లు ఉంటాయి. ఈ కొబ్బరి చెట్ల పెంపకం నిమిత్తం రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలు తక్కువగా ఉన్నాయి. గత 15 సంవత్సరాల నుండి ఈ కొబ్బరి కాయకు వైరస్ తెగులు సోకి మచ్చ వస్తోంది. ఇప్పటి వరకు దీని విషయంలో ఎటువంటి చర్యలనూ ప్రభుత్వం తీసుకోలేదు. రోజు రోజుకి కొబ్బరి దిగుబడి, నాణ్యత తగ్గిపోతోంది. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. అంబాజీ పేటలో ఒక రీసెర్చ్ సెంటర్ ఉంది. అక్కడ నల్ల నేల, ఒండ్రు నేల సాయిల్ ఉంది. మా ప్రాంతంలో ఇసుకనేల, ఎర్ర నేల ఉంది. మా ప్రాంతంలో రిసెర్చ్ స్టేషన్ పెడితే బాగుంటుంది. మా ప్రాంతంలో అధికశాతం రైతులు ఈ కొబ్బరిపై ఆధారపడి ఉన్నారు. ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మా ప్రాంతంలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయాలని మా ప్రాంతానికి ఇన్‌ఛార్జ్ మంత్రిగా కూడా వ్యవహరిస్తున్న ఈ మంత్రి గార్ని కోరుతున్నాను.

శ్రీ జుత్తు జగన్నాయకులు(పలాస) : అధ్యక్షా, రాష్ట్రంలో ఎక్కువగా కొబ్బరి పంట పండించే జిల్లా కోనసీమ. దీని తరువాత స్థానం శ్రీకాకుళం జిల్లాదే. పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లో ఈ పంటను ఎక్కువగా పండిస్తున్నారు. 15వేల హెక్టార్ల భూమిలో రైతులు పంట పండిస్తున్నారు. గతంలో ఒక పరిశోధనా కేంద్రం సోంపేట మండలం బారువ గ్రామంలో ఉండేది. దాన్ని ఇచ్ఛాపురం, కవిటి మండలంలో పెట్టడం జరిగింది. ప్రస్తుతం కవిటి మండలం నుండి కూడా దీన్ని తరలించి తాడేపల్లి గూడెంలో ఉన్న పరిశోధనా మండలానికి అటాచ్ చేశారని తెలిసింది. తాడేపల్లి గూడెం మా ప్రాంతం నుండి సుదీర్ఘమైన దూరంలో ఉంటుంది. అక్కడ నుండి మా జిల్లాకు ఏవైనా సూచనలు, సలహాలు అందాలంటే, చాలా కష్టతరంగా ఉంది. ఈ పంటలకు ఎర్రమట్టి తెగులనేది సోకి, ఈ కొబ్బరి కాయలపై మచ్చలు ఏర్పడి నాలుగైదు సంవత్సరాల నుండి పంట దిగుబడి పూర్తిగా పడిపోయి, సరైన పంట రాకపోవడం వల్ల, గిట్టుబాటు ధర రాకపోవడం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారు. హెడ్ ఆఫీస్ అంబాజీపేటలో ఉన్నట్లు తెలిసింది. మా ప్రాంతంలో కొబ్బరి పండించే రైతులు ఎక్కువగా ఉన్నందున మా ప్రాంతంలో మినీ సబ్ స్టేషన్‌ని ఏర్పాటు చేయాలని మంత్రి గార్ని కోరుతున్నాను.

శ్రీ ముదునూరి ప్రసాదరాజు : అధ్యక్షా, డెల్టా ప్రాంతంలో కొబ్బరి ప్రధానమైన పంట. గత కొంత కాలంగా కొబ్బరి రైతులు కొబ్బరి కాయకు వచ్చే వైరస్ వల్ల, మార్కెటింగ్ సౌకర్యాలు లేకపోవడం వల్ల, మార్కెట్‌లో సరైన గిట్టుబాటు ధర రాకపోవడం వల్ల నష్టాలను ఎదుర్కొంటున్నారు. డెల్టా ఏరియాలో కొబ్బరి పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరాము. డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మా జిల్లాలో అగ్రికల్చర్ యూనివర్శిటీని ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే మా ప్రాంతంలో 'కొబ్బరి కొనుగోలు కేంద్రాన్ని' ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. 1990-92వ సంవత్సరంలో ఐదు రూపాయలుగా ఉన్న కొబ్బరి ధర నేడు రూపాయి, రూపాయిన్నరకు పడిపోయింది. ఇలా వ్యత్యాసం ఉండడం వల్ల దిగుబడి తగ్గింది, రైతులు నష్టపోతున్నారు. వ్యవసాయ శాఖ కొబ్బరి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి వంగా గీతావిశ్వనాథ్ : అధ్యక్షా, సోదర శాసనసభ్యులు కొబ్బరి గురించి చెప్పడం జరిగింది. ఉభయ గోదావరి జిల్లాల్లో ఈ కొబ్బరి పంట ఎక్కువగా ఉంది. కొబ్బరికి నల్లి తెగులు వ్యాపించి గత కొన్ని సంవత్సరాలుగా పంటను నాశనం చేస్తోంది. అది నేటికి కూడా పోలేదు. దీనివల్ల కొబ్బరి కాయ సైజు తగ్గిపోవడం, రేటు బాగా పడిపోవడం జరుగుతోంది. ఈ కొబ్బరి పంట మీద కొబ్బరి రైతులు, అలగే వలుపు , దింపు కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారు. రైతులు అనేక విధాలుగా ఆందోళన చేసిన తరువాత, పార్లమెంట్ సభ్యులు 'నాఫెడ్' కేంద్రాలను, కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. ఈ విషయంలో నేటి వరకు ఎటువంటి చర్యలు గైకొనలేదు. కాబట్టి రైతులతో సంప్రతించి 'నాఫెడ్' కేంద్రాలను, కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. కొబ్బరి రైతులకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని, రైతులను, కార్మికులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు ఉభయ గోదావరి జిల్లాల్లోనూ, శ్రీ కాకుళం జిల్లాలో పెద్దఎత్తున కొబ్బరి పంట పండిస్తున్నారు. గత ఎనిమిది, పది సంవత్సరాలుగా ఈ కొబ్బరి పంటకు ఎర్రనల్లి, నిల్లి తెగులు సోకుతోంది. దీని వల్ల రైతులు నష్టపోతున్నారు. దీనికి సంబంధించి కోకోనట్ బోర్డు నుండి, రాష్ట్ర ప్రభుత్వం నుండి పెద్ద ప్రయత్నాన్ని చేశాము. సైంటిస్టులు తీసుకొన్న నిర్ణయాన్ని, వారిచ్చిన అభిప్రాయాన్ని తెలియజేస్తున్నాను. మంచి యాజమాన్య పద్ధతుల ద్వారా ఇంట్రి కల్టివేషన్, ఇంట్రిక్ క్రాప్స్ ద్వారానే దీన్ని కంట్రోల్ చేయడానికి అవకాశం ఉంటుంది. దీనికి సంబంధించి, ఎప్పటికప్పుడు మన విస్తరణ అధికారులు, మన శాస్త్ర వేత్తలు రైతులకు చెపుతున్నారు. గౌరవ సభ్యులు రామాంజనేయులు గారు ఒక ప్రత్యేకమైన రిసెర్చ్ స్టేషన్ని ఏర్పాటు చేయాలని అడిగారు. అంబాజీపేట though it is situated in East Godavari District, 70 కిమీ దూరంలో ఉంది. నేను వారికి, మిగిలిన సభ్యులకు కూడా అస్యూర్ చేస్తున్నాను.

మ. 12.10

అంబాజీ పేటలో వున్నటువంటి రీసర్చ్ సెంటర్ను మరింత బలోపేతం చేసి, మరింత రీసర్చ్ అంటే ఈ మధ్య వస్తున్న కొత్త కొత్త తెగుళ్లకు కూడా రీసెర్చ్ ద్వారా నివారణను కనుగొనడానికి ఆ సెంటర్స్ను స్ట్రెంగ్తెన్ చేయడం జరుగుతుంది. వారు చెప్పినట్లు ఒక కృషి విజ్ఞాన కేంద్రం ఉంది. అది 'ఉండి ' కి 3 లేక 4 కిలో మీటర్ల దూరంలో వుంది. ఆ కృషి విజ్ఞాన కేంద్రంలో ఈ కొబ్బరికి సంబంధించి రీసర్చ్ పనులు చేస్తే బాగుంటుందని వారు చెబుతున్నారు. ప్రస్తుతానికి అక్కడ అగ్రికల్చర్ మరియు వెటర్నరీకి సంబంధించి మాత్రమే యాక్టివిటీస్ జరుగుతున్నాయి. తప్పకుండా,యూనివర్శిటీ వారితో మాట్లాడి, ఐసిఆర్ వారితో మాట్లాడి అక్కడ కొబ్బరికి సంబంధించి రీసర్చ్ వుండే విధంగా ప్రత్యేకమైన ప్రయత్నాలు కూడా మేం చేయిస్తున్నాము.

గతంలో శ్రీకాకుళంలో ఒక రీసర్చ్ స్టేషన్ వుండేదని, దానిని తీసివేయడం జరిగిందని సభ్యులు తెలియజేస్తున్నారు. That I will find out and try to sort out the issue. అలాగే వంగా గీత గారు, రాజు గారు కొనుగోలు కేంద్రాల గురించి చెప్పారు. ఆరోజు నేను వెస్ట్ గోదావరికి పోయినప్పుడు , రాజు గారు ఈ

విషయమై మమ్మల్ని అడిగినప్పుడు మేము పాలకొల్లులో నాఫెడ్ ద్వారా కొత్తగా ఒక కొనుగోలు కేంద్రాన్ని కూడా ప్రారంభం చేయడం జరిగింది. ఆ కేంద్రం అక్కడ ప్రారంభం చేసి ఒక వారం రోజులు అయింది. ఇప్పటికే వెస్టు గోదావరి జిల్లాలో 2 కొనుగోలు కేంద్రాలు, ఈస్టు గోదావరి జిల్లాలో 4 కొనుగోలు కేంద్రాలు వున్నాయి. ఏదైతే ఈ 30 పర్సెంట్ ఎమ్ఎస్‌పి వుందో దానిని రింకిల్ కొబ్బరి కొనేందుకు మార్చి చివరివరకూ నాఫెడ్ వారు అవకాశం యిచ్చారు. అది ఈ 31 వ తేదీకి అయిపోతుంది. దానిని ఎక్స్‌టెండ్ చేయవలసిందిగా మేము భారత ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

ఇంతకు ముందు వారు లక్ష క్వింటాల్స్ కొబ్బరిని కొనడానికి అవకాశం యిచ్చారు. ఇప్పటి వరకూ 20 వేల క్వింటాల్స్ మనం కొన్నాము. తప్పకుండా నేను వారికి అష్యూర్ చేస్తున్నాను. భారత ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకు వచ్చి ఆ కొనుగోలు కేంద్రాలను ముందు ముందు కొనసాగించే ప్రయత్నాలు చేస్తాము.

శ్రీ సి.ప్రభాకర్ (దెందులూరు): అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లా దెందులూరు నియోజక వర్గం నాది. నా నియోజక వర్గంలో కొబ్బరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అయినప్పటికీ ఆ కొనుగోలు కేంద్రం ద్వారా అక్కడున్న రైతులకు ప్రయోజనం లేకుండా పోతోంది. కారణం అక్కడున్న కొందరు మధ్యదళారీల చేతిలో ఆ కొనుగోలు కేంద్రం వుందని తమ దృష్టికి తీసుకు వస్తున్నాను అధ్యక్షా. కేవలం అక్కడ పలుకుబడి వున్న వ్యక్తులు కొందరు రైతుల నుండి బయటే కొనుగోలు చేస్తున్నారు. దళారీలు అమ్మితే తప్ప రైతు నేరుగా తానే కొనుగోలు కేంద్రానికి తమ కొబ్బరి పంటను అమ్ముకునే అవకాశం లేని పరిస్థితుల్లో ఈ రోజు కొనుగోలు కేంద్రాలు పని చేస్తున్నాయి. కాబట్టి, ఈ విషయంపై ప్రభుత్వం స్పందించి తగు దర్యాప్తు చేపట్టాలి. ఆ రకంగా చేస్తున్న దళారీలను అరికట్టే బాధ్యత ఈ ప్రభుత్వం మీద వుంది అధ్యక్షా. కాబట్టి తక్షణమే ప్రభుత్వం తగు చర్య తీసుకోవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను అధ్యక్షా.

శ్రీమతి పి. రాజేశ్వరీ దేవి(గన్నవరం) : అధ్యక్షా, అవకాశం యిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మాది ఈస్టు గోదావరి జిల్లా సార్. మా జిల్లాలో ప్రత్యేకత కోనసీమ సార్. కోన సీమంటే అందాలసీమ. మరి యిక్కడ ప్రతి యింటా కొబ్బరి చెట్లుంటాయి. కొడుకును తల్లిదండ్రులు ఏ రీతిగా పెంచి పెద్ద చేసి కొడుకు మీద ఆధారపడి బ్రతుకుతారో. ఆ విధంగా మా కోనసీమలో ఎంత పేదవారు అయినా సరే, ప్రతి యింటా కనీసం 4 లేక 5 కొబ్బరి చె ట్లయినా వుంటాయి. వాటిని పెంచి దాని మీద ఆధారపడి అక్కడి వారు బ్రతుకుతుంటారు. మొన్న యిక్కడ కొబ్బరి కొనుగోలు కేంద్రాలు పెట్టారు. కాని అవి వారికి అంతంత మాత్రంగానే ఉపయోగపడ్డాయి. ఈ కొనుగోలు కేంద్రం పెట్టడంతోబాటు,అక్కడ కొబ్బరి రేటు కూడా పెంచితే , అది సామాన్య ప్రజలకు కూడా ఉపయోగపడుతుంది. వారి జీవనోపాధి గడిచే పరిస్థితి వుంటుంది. కాబట్టి నేను మీ ద్వారా మంత్రి గారికి తెలియజేసేదేమంటే, అటు కొబ్బరి కాయ రేటు పెంచే విధంగా కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుందని అధ్యక్షా.

శ్రీ పి. రామాంజనేయులు : అధ్యక్షా, గౌరవ మంత్రి గారికి చిన్న సూచన . ఒక కొబ్బరి కాయ కొడితే సర్వపాపాలూ పోతాయంటారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారికి తెలియజేసేదేమంటే క్యూలో వెళ్లే ప్రతి భక్తుడూ కూడా ఒక కొబ్బరి కాయ కొట్టి లోపలికి వెడితే కొబ్బరికాయ మార్కెటు రేటు నిలబడుతుంది. ఆ

భక్తుడికి అది పెద్ద భారం కూడా కాదు. కాబట్టి ఈ ప్రపోజల్‌ను వారు పెడితే చాలా బాగుంటుందని మీ ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా , రూ. 4,450 లు కొబ్బరి కొనుగోలుకు ఎమ్ఎస్‌పి వుంది. కాకపోతే యిక్కడ ఇన్‌ఫీరియర్ క్వాలిటీ వుంది కాబట్టి , మనం ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకుని ఫెయిర్ యావరేజ్ క్వాలిటీకి అనుగుణంగా రూ. 3,900 కొనడానికి అవకాశం యిచ్చారధ్యక్షా. మనం ఈ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించే నాటికి మార్కెటులో రేటు రూ. 2,500 క్వింటాలు వున్నది అధ్యక్షా. అలాంటిది మనం ఈస్టు గోదావరిలో 4, వెస్టు గోదావరిలో 2 కొనుగోలు కేంద్రాలను ఓపెన్ చేసిన తర్వాత ఈ రోజు మార్కెట్ రేటు రూ. 3,200 వరకూ ఇంప్రూవ్ అయింది అధ్యక్షా.

సభ్యులు ప్రభాకర్ గారు దళారులను గురించి చెప్పారు. అసలు దళారులకు అవకాశమే లేదు. వారి యొక్క అవసరం కూడా యిక్కడ లేదు. ది రీజన్ ఈజ్ పట్టేదారు పాస్ బుక్ వుండి ఏ ఒక్క రైతు కొబ్బరిని అమ్మేందుకు అక్కడికి తీసుకువచ్చినా కూడా కొబ్బరి తప్పకుండా కొనుగోలు చేయడం జరుగుతుంది అధ్యక్షా. ఈ విషయాన్ని గౌరవ సభ్యులు అడిగారు. ఇది అన్ సీజన్. సీజన్ ముందు ముందు వుంది. కాబట్టి, భారత ప్రభుత్వాన్ని మనం కోరుదాం. రైతులకు స్టెబిలైజ్డ్ ప్రైస్ వచ్చే వరకూ కూడా ఈ ఎమ్ఎస్‌పి తో కొనుగోలు కేంద్రాలను కొనసాగనిస్తాం అధ్యక్షా.

సభ్యులు రామాంజనేయులు గారు తిరుమలలో ప్రతి భక్తుడూ కూడా ఒక కొబ్బరి కాయను కొట్టాలని చెప్పారు. ఒకటి కాదు అధ్యక్షా, మొక్కుబడులను బట్టి కొందరు భక్తులు అక్కడకు పోయి వంద, వేయి కొబ్బరి కాయలు కూడా కొడుతూ వుంటారు. మరి ఎండోమెంట్సు మినిష్టరు గారు వారు యిద్దరూ కూర్చుని మాట్లాడి చేస్తే బాగుంటుంది. నిజంగా It is a great concern. ఎందుకంటే కొబ్బరి కాయలు కొనే వారు లేరు. రేటు లేదు అంటున్నారు కాబట్టి ఆవిధంగా చేయడం , అది మంచిదే. నేను కూడా ఒక రైతుగా భక్తులందరినీ కోరుతున్నాను,ఒకటి కాదు వంద, వేయి, మీ మొక్కుబడిని బట్టి క్యూలో కాయలను తీసుకు వెళ్లి కొట్టవలసిందిగా. దేవుడు డెఫినెట్‌గా కోరికలు తీరుస్తాడు కాబట్టి ఆ విధంగా చేయమని కోరుతున్నాను. ఆ విధంగా కొబ్బరి కాయలను ఎక్కువగా కొని కొడితే, రైతులకు కూడా ఉపయోగకారిగా వుంటుంది అధ్యక్షా. కాబట్టి, నేను కూడా వారితో ఏకీభవిస్తున్నాను అధ్యక్షా.

ప్రశ్న నెం.239(1913)

MR. SPEAKER: Question No.239(1913) is postponed at the request of the Member.

## ప్రభుత్వ ఆసుపత్రులలో మందుల సరఫరా

ప్రశ్న నెం.240(1690)

సర్వశ్రీ షేక్ మస్తాన్ వలి(గుంటూరు-ఈస్ట్), జి. వెంకట రమణా రెడ్డి (భూపాల్‌పల్లి)- గౌరవనీయులైన ఆరోగ్య శ్రీ , 104,108, వైద్య మౌలిక సదుపాయాల కల్పన శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా:

అ) ప్రభుత్వ ఆసుపత్రుల కోసం ఔషధాల కొనుగోలు, పంపిణీలో అవినీతి విధానాలు చోటు చేసుకున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, కొనుగోళ్లలో ఒక సమగ్ర విధానాన్ని రూపొందించడానికి ఏవేని ప్రత్యేక చర్యలను చేపట్టారా;

ఇ) గుంటూరు జనరల్ ఆసుపత్రిలో ఔషధాల సరఫరాలో లోపభూయిష్ట వ్యవస్థ కారణంగా రోగులు తీవ్ర

ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా;

ఈ) అయితే, రోగుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

**ఆరోగ్య శ్రీ , 104,108, వైద్య మౌలిక సదుపాయాల కల్పన శాఖ మంత్రి ( శ్రీ పితాని సత్యనారాయణ ):**

అ) లేదండీ.

ఆ) లేదండీ.

ఒక నూతన సేకరణ విధానాన్ని రూపొందించి, 19.10.2009 తేదీగల ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ (ఎం1) శాఖ జి.ఓ.ఆర్.టి నెం. 1357 ద్వారా ఉత్తర్వులు జారీ చేయడమయింది. ఈ విధానం 2010, జనవరి 1 వ తేదీ నమండి అమలు లోకి వచ్చింది.

ఇ) లేదండీ.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ షేక్ మస్తాన్ వలి : అధ్యక్షా, మేము ప్రభుత్వ ఆసుపత్రుల కోసం, ఔషధాల కొనుగోలు, పంపిణీ విధానంలో అవినీతి చోటు చేసుకున్న విషయం వాస్తవమేనా అంటే మంత్రి గారు లేదండీ అన్నారు. దానికి ఒక నూతన సేకరణ విధానం ద్వారా జీవో నెంబరు యిచ్చారు. దాని ద్వారా కొనుగోలు చేస్తున్నామని చెప్పడం జరిగింది.

అయితే, ఈ రాష్ట్రంలో ఆన్‌లైన్ సిస్టం ద్వారా మెడిసెన్స్, డ్రగ్స్ కొనుగోలు చేస్తున్నామని చెప్పడం జరిగింది. మరి ఈ రోజు మార్కెట్‌లో బయట దొరుకుతున్నటువంటి మందులు చాలా తక్కువ రేట్స్‌కు దొరుకుతున్నప్పటికీ , ఈ మందులను కంపేర్ చేసుకుంటే మరి ఈ హాస్పటల్ మందుల రేట్స్ఎక్కువగా

వున్నట్లు మేం చూడటం జరిగింది అధ్యక్షా. మరి ఈ సిస్టెమ్ ద్వారా వీళ్లు కొనుగోళ్లు చేస్తున్నప్పుడు ఎంత పెద్ద ఎత్తున ప్రభుత్వం రేటు హెచ్చిస్తున్న పరిస్థితిలో అక్కడ అవకతవకలు జరుగుతున్నటువంటి మాట వాస్తవమే అధ్యక్షా. మా దృష్టికి కొన్ని విషయాలు వచ్చాయి. వాటిని రాసి మీ ద్వారా మంత్రి గారికి యిస్తాం అధ్యక్షా.

అదొకటే కాదు అధ్యక్షా, ఆంధ్ర రాష్ట్రంలో 1958 లో ఎస్టాబ్లిష్ చేయబడిన 1177 బెడ్సు కలిగినటువంటి హాస్పటల్ ఈ రోజు గుంటూరు జిల్లాలోని జనరల్ హాస్పటల్. అది అతి ప్రాచీనమైనటువంటి హాస్పటల్. మనిషికి సంబంధించిన ముఖ్యమైన 7- 8 పార్టులకు సంబంధించిన అన్ని విభాగాలూ వున్నటువంటి హాస్పటల్ అధ్యక్షా. దానిలో ఎపిహెచ్ఐడి సి ద్వారా వీరు మందులు కొనుగోలు చేస్తున్నాము, సప్లై చేస్తున్నామని చెప్పడం జరిగింది.

కలెక్టరు గారు ఛైర్మన్‌గా, నేను మెంబరుగా వున్నప్పుడు హాస్పటల్ డెవలెప్‌మెంట్ విషయమై జరిగే మీటింగులో దీనిని గురించి ఉదహరించడం జరిగింది అధ్యక్షా. అందులోకూడా ఒక స్పష్టమైన విధానం లేదని కూడా మేం మీటింగులో తెలియజేయడం జరిగింది.

మ.12.20

కొన్ని మందులు మూడు నెలలకు ఒకసారి, కొన్ని ఆరు నెలలకు ఒకసారి, మరికొన్ని సంవత్సరానికి ఒకసారి సరిపడా కొంటారు. కొనే విధానాన్ని చూస్తే పాస్‌బుక్‌ద్వారా తీసుకుంటున్నామని అంటున్నారు. డెలివరి సిస్టమ్ చూస్తే ఎక్కడ, ఏ పేషెంట్‌కు వాడారనేది కనపడటంలేదు. ఎక్స్‌పైరి డేట్ అయిన మందులు కూడా కనపడతాయి. గుంటూరు హాస్పటల్‌లలో ఎప్పుడు అడిగినా కేవలం మూడు, నాలుగు మందులు తప్ప వేరే మందులు కనపడవు. బ్రూఫెన్, యాంటి-మలేరియా మందులు, క్రోసిన్, ఇవి మూడు తప్ప మిగిలినవి కనపడవు. జి.జి.హెచ్.లో ఎక్స్‌రే యూనిట్‌ను కాకుండా బయట ఉన్న ఎక్స్‌రే యూనిట్‌ను అక్కడ పనిచేస్తున్న డాక్టర్లు ప్రిఫర్‌చేస్తున్నారు. ఫలానా స్కానింగ్ సెంటర్‌కు వెళ్లి చేయించుకోండని చెబుతున్నారు. సుమారు 4 జిల్లాలనుండి రమారమి 20,000 నుండి 25,000 మంది ఈ హాస్పటల్‌కు వస్తుంటారు. బయట ఉన్న దళారులు స్కానింగ్ సెంటర్స్ పెట్టుకుని మెయింటైన్ చేస్తూ ఉండటంవలన వారి బిజినెస్ ఎక్కువగా జరుగుతోంది. ప్రభుత్వ ధర్మాసుపత్రిని అధర్మాసుపత్రిగా మారుస్తున్నారు. కనుక దీనిపై ఒక కమిటివేసి మందుల కొనుగోలుకు సంబంధించి జరుగుతున్న లోపాలను అరికట్టాలి. లోకల్ హాస్పటల్ డెవలప్‌మెంట్ కమిటిలో మెంబర్‌గా కూడా ఈ విజ్ఞప్తిని మంత్రిగారికి చేస్తున్నాను.

శ్రీ పితాని సత్యన్నారాయణ: గౌరవసభ్యులు మస్తాన్‌వలిగారు ప్రశ్నలో ''ప్రభుత్వ ఆసుపత్రులకోసం ఔషధాల కొనుగోలు, పంపిణీలో అవినీతి విధానాలు చోటుచేసుకున్న విషయం వాస్తవమేనా'' అని అడిగితే దానికి సమాధానంగా, 'ఎ' ప్రశ్నకు సమాధానంగా ''జరగలేదండీ'' అని చెప్పాను, ''అయితే,.............'' అని మరొక ప్రశ్న అడిగారు. 'కాదు' అనే విషయాన్ని వారి దృష్టికి తీసుకువచ్చాను. ఈ ప్రభుత్వం క్రొత్త విధానం తీసుకురావాలనే ఉద్దేశ్యంతో జి.ఓ.ఆర్.టి.నంబర్.1357 ప్రకారం 19-10-2009 నాడు క్రొత్త విధానం రూపొందించిన మాట వాస్తవం. ఈ రాష్ట్రంలో గతంలో ఉన్న విధానం స్థానంలో క్రొత్త విధానం తీసుకురావాలనే ఒక ఆలోచన చేశాము. 2003-04లో రూ.62.60 కోట్లు మాత్రమే మెడికల్ బడ్జెట్‌ను కేటాయించారు. కాని 2008-09 నాటికి రూ.164 కోట్లు, అదేవిధంగా 2009-10 నాటికి రూ.168 కోట్లకు, 2010-11 నాటికి

వచ్చేసరికి రూ.185 కోట్లు కేటాయించటం జరిగింది. ఈ మెడిసిన్స్‌కు సంబంధించి డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌కు 40%, వైద్యవిధాన పరిషత్‌కు 18%, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌కు 40%, అదేవిధంగా ప్రివెంటివ్ మెడిసిన్‌కు 2% వరకు ఇవ్వటం జరుగుతోంది. మొత్తం కొనుగోలు విధానంలో 80% ఎ.పి.హెచ్.ఎమ్.డి.సి.ద్వారా కొనుగోలు జరుపుతున్నాము. అదేవిధంగా డి.ఎమ్.అండ్ హెచ్.ఓ.ద్వారా 10% జరుగుతోంది. క్రొత్త విధానంద్వారా పారదర్శకత తీసుకురావాలనే లక్ష్యంతో 1-1-2010 నాటికి ఈ పాలసీని ఇంప్లిమెంట్ చేయాలని సాఫ్ట్‌వేర్ తయారుచేయాలనే ఆలోచన చేయటం జరిగింది. కొత్త విధానంలో ఇన్‌వెంటరీ సిస్టమ్‌ద్వారా ఏ హాస్పటల్‌లో ఏ మెడిసిన్ ఉన్నది, ఎప్పుడు ఎక్స్‌పైరి అవుతుందనేది కూడా తెలుస్తుంది. క్రొత్త విధానంద్వారా ప్రతి జిల్లాకు ఒక మెడికల్ స్టోర్ రూపంలో ఇన్‌వెంటరి విధానం తీసుకురావటం జరుగుతుంది. ప్రతి బ్యాచ్‌ను ల్యాబరేటరీకి పంపి అక్కడ అది మంచిదని తేలితేనే ఆ మెడిసిన్‌ను ఆ హాస్పటల్‌కు లేక స్టోర్‌కు పంపించే విధానం ఉంటుంది. అదేవిధంగా ఎసెన్షియల్ మెడికల్ లిస్ట్, ఎడిషనల్ మెడికల్ లిస్ట్ ఉంటుంది. సభ్యులు మస్తాన్‌వలిగారు చెప్పినట్లు భవిష్యత్తులో పెనుమార్పులు తీసుకువచ్చి అవకతవకలు లేని విధానాన్ని అవలంభిస్తాము. అదేవిధంగా ప్రతి హాస్పటల్‌లో మెడిసిన్స్ ఎవైలబుల్‌గా ఉండే విధానాన్ని కూడా తీసుకువస్తాము. హాస్పటల్స్ డెవలప్‌మెంట్ కమిటీలకు ఎమ్.ఎల్.ఎ.లు ఛైర్మన్‌లుగా ఉన్నారు. మీరు కూడా ఈ మెడిసిన్స్ ఎవైలబిలిటీని ఎప్పటికప్పుడు మానిటర్ చేయండి. భవిష్యత్తులో పి.హెచ్.సి.నుండి వైద్య విధాన పరిషత్‌వరకు మెడిసిన్స్ ఆన్‌లైన్‌లో కన్పిస్తాయి. వచ్చే నెలనుండి క్రొత్త మెడికల్ పాలసీని ఇంప్లిమెంట్ చేయాలనే లక్ష్యంతో ఉన్నాము. భవిష్యత్తులో ఎప్పుడైనా, ఎక్కడైనా తప్పులు జరిగినట్లయితే అవి బహిర్గతమయ్యే అవకాశాన్ని ఈ ప్రభుత్వం కల్పించింది. ఎక్స్‌రేల విషయంలో ఎక్కడైనా తప్పులు జరుగుతున్నట్లయితే ప్రభుత్వం దృష్టికి తీసుకురండి. వాటిని అరికట్టటానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

## స్వల్పవ్యవధి ప్రశ్నలు

## మెదక్ జిల్లాలో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గోడౌన్ల నిర్మాణం

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.240-ఎ (1532-ఎఫ్)

సర్వశ్రీ చెరుకు ముత్యంరెడ్డి(దుబ్బాక), పి. కిష్టారెడ్డి(నారాయణఖేడ్), ఎ. మోహన్(మానకొండూరు), కె. శ్రీధర్(పెదకూరపాడు), టి. నర్సారెడ్డి (గజ్వేల్)- గౌరవనీయులైన ఆహార, పౌరసరఫరాలు, లీగల్ మెట్రాలజి, వినియోగదారుల వ్యవహారాలశాఖ మంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) ప్రజలకు కలుగుతున్న అసౌకర్యాలను నివారించటానికి బ్యాంక్ గ్యారంటీ, ఎఫ్.సి.ఐ.తో ధాన్యం పండించే ప్రాంతాలలోని ప్రతి శాసనసభ నియోజకవర్గంలో ఎఫ్.సి.ఐ. గోదామును నిర్మించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

ఆ) అయితే, మెదక్ జిల్లాలో చేపట్టిన ప్రతిపాదనల సంఖ్య ఎంత?

**ఆహార, పౌరసరఫరాలు, లీగల్ మెట్రాలజి, వినియోగదారుల వ్యవహారాలశాఖ మంత్రి (శ్రీ జూపల్లి కృష్ణారావు):**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ చెరుకు ముత్యంరెడ్డి: అధ్యక్షా, ఈ క్వశ్చన్‌ను అనుమతించినందుకు ప్రత్యేకంగా తమరికి అభినందనలు. మంత్రిగారికి మరియు సివిల్ సప్లైస్ అధికారులకు మనవిచేస్తున్నాను. ఇది చాలా ఇంపార్టెంట్ క్వశ్చన్. దీనికి సమాధానం చెబుతూ "లేదండి, ఈ సమస్య ఉత్పన్నం కాదండి" అని చెబుతున్నారు. ప్యాడి పండించే ప్రతి నియోజకవర్గంలో ఎఫ్.సి.ఐ. గోదాములు కట్టటానికి లేదండి అని చెబుతున్నారు సర్. వీటిని కట్టటానికి గవర్నమెంట్‌నుండి ఎటువంటి సింగిల్ ఎన్.పి. అవసరంలేదు. 25% నుండి 30% దీనిపై సబ్సిడి వస్తుంది. 5% నుండి 7% గ్యారంటి ఎఫ్.సి.ఐ. ఇచ్చినట్లయితే గోదాములు కడతారు. ఈ గోదాములు కట్టటానికి స్టేట్ గవర్నమెంట్ తరపున సింగిల్ ఎన్.పి. కూడా అవసరం లేదు. గ్రామీణ ప్రాంతంనుండి డివిజనల్ హెడ్‌క్వార్టర్‌కు వెళ్లి, డివిజనల్ హెడ్‌క్వార్టర్‌నుండి సనత్‌నగర్‌కు వచ్చే శ్రమ ట్రాన్స్‌పోర్ట్ రూపంలో తప్పుతుంది. డీజిల్‌ను మనం ఇంపోర్ట్ చేసుకుంటున్నాము. మనం ఈ ట్రాన్స్‌పోర్టేషన్ తగ్గించినట్లవుతుంది. దీనిద్వారా డీజిల్‌ను ఆదాచేయవచ్చు. దీనిద్వారా రూపాయిన్నరనుండి రెండు రూపాయలవరకు బియ్యం ధర తగ్గించవచ్చని నేను ఛాలెంజ్ చేస్తున్నాను. దీనిపై గవర్నమెంట్‌కు ఎటువంటి ఆర్థికభారం లేదు. ఎఫ్.సి.ఐ. గోదాములు కట్టటానికి ప్రైవేటువారు సిద్ధంగా ఉన్నారు. సెంట్రల్ గవర్నమెంట్ 30% సబ్సిడి ఇస్తుంది. ఎక్కువ గ్యారంటీ కూడా అవసరం లేదు, 5% నుండి 7% ఇచ్చినట్లయితే, గోదాములు కట్టినట్లయితే, రైస్ మిల్స్ దగ్గరనే ఇచ్చినట్లయితే, ఎటువంటి ఎక్స్‌పెండిచర్ లేకుండా కిలోకు రెండు రూపాయలు బియ్యం ధర తగ్గుతుంది. ఈవిధంగా చేస్తే లాభం జరుగుతుంది. లాభం జరిగేందుకు, ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవటానికి గవర్నమెంట్‌కు ఎటువంటి ఇబ్బంది లేదు. ఇమ్మీడియెట్‌గా ఇది టేకప్ చేయాలి. ఎఫ్.సి.ఐ.ద్వారా ఇది చేయవచ్చు. తగినట్లుగా చేయాలని తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు: అధ్యక్షా, గోదాములకు సంబంధించి ఈ రాష్ట్రంలో 35 లక్షల మెట్రిక్ టన్నుల స్టోర్ చేసుకునే వీలున్న గోదాములు ఉన్నాయి. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్, స్టేట్ వేర్‌హౌసింగ్, అదేవిధంగా పి.పి.పి. (పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్)లో గోదాములు ఉన్నాయి. ప్రొక్యూర్‌మెంట్‌కు సంబంధించి దేశంలోనే అత్యధికంగా మన రాష్ట్రంలో సుమారు 90 లక్షల మెట్రిక్ టన్నులను మనం ప్రొక్యూర్‌చేయటం జరిగింది. జనరల్‌గా ఎఫ్.సి.ఐ. నార్మ్స్ ప్రకారం గోదాముల నిష్పత్తి 2.5 టైమ్స్ మనం యాక్చ్యువల్‌గా ప్రొక్యూర్‌మెంట్ చేయటానికి ఉంటే సరిపోతుంది. గత సంవత్సరం 90 లక్షల మెట్రిక్ టన్నులను ఈ 35 లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల కెపాసిటీతో చేయటం జరిగింది. ఆ ప్రకారం చూస్తే మనకు 13 వేల మెట్రిక్ టన్నుల గ్యాప్ ఉన్నది. ఈ నిష్పత్తి ప్రకారం మనకు 6 లక్షల మెట్రిక్ టన్నుల గోదాములు అదనంగా కావాలి. దీనికి సంబంధించి రాష్ట్రప్రభుత్వం ఎఫ్.సి.ఐ.ను సంప్రదించటం జరిగింది. స్టేట్ లెవెల్ కమిటి కూడా క్లియర్ చేయటం జరిగింది. నేషనల్ లెవెల్లో హైలెవెల్ కమిటి అప్రూవల్ కోసం వెయిట్ చేస్తున్నాము. అప్రూవల్ రాగానే టెండర్స్ కాల్‌ఫర్ చేసి ఈ గోదాములు క్రియేట్ చేస్తాము. ఇంతేకాకుండా అదనంగా ఈ రాష్ట్రంలో ఈనాడు నిర్మాణమవుతున్న ప్రాజెక్ట్‌లవలన భవిష్యత్తులో వచ్చే రిక్వైర్‌మెంట్స్‌కు సంబంధించిన ప్రొజెక్షన్స్ కూడా ఇవ్వటం జరిగింది. దానిని కూడా మేము గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు ఫార్వాడ్ చేస్తాము. ఎక్కడెక్కడైతే అవకాశం ఉన్నదో అక్కడక్కడ గోదాములు కన్‌స్ట్రక్ట్ చేసే కార్యక్రమం చేస్తాము.

మ.**12.30**

శ్రీ చెరుకు ముత్యం రెడ్డిః సార్, సెంట్రల్ గవర్నమెంటు దాకా పోవలసిన అవసరం లేదు. ఇక్కడి మార్కెటింగ్ మినిస్టర్ గారు, ఈ మినిస్టర్ గారు ఇద్దరూ కలిసి గ్యారంటీ ఇస్తే గొడౌన్స్ కట్టించి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. దాని వలన 50 శాతం ట్రాన్స్‌పోర్ట్ కాస్ట్ అయినా తగ్గుతుంది. కాబట్టి దయచేసి తమరు ఆలోచించండి. రాష్ట్ర బడ్జెట్ మిగలాలి సార్.... ఆటోరిక్షాలలో వెళ్లాల్సి రావడం వల్ల రాష్ట్ర బడ్జెట్ మిగలకుండా మనం డీజిల్ ఇంపోర్ట్ చేసుకోవలసిన అవసరం ఏమున్నది సార్? అన్ని డిపార్ట్‌మెంట్లను ప్రక్షాళన చేస్తే డీజిల్ ఇంపోర్ట్ చేసుకునే అవసరమే రాదు సార్. ఇదిచాలా ఇంపార్టెంట్ విషయం ..... సెంట్రల్ గవర్నమెంటు దగ్గరికి పోవాల్సిన అవసరం లేదు సార్. నేను మంత్రిగా ఉన్నప్పుడు చేశాను. ఐదు/ ఏడు సంవత్సరాల గ్యారంటీ ఇస్తే వాళ్లు కన్‌స్ట్రక్ట్ చేస్తారు. దానివల్ల గవర్నమెంటు చేతులు కాలాల్సిన అవసరం లేదు. గవర్నమెంటు సింగిల్ నయాపైసా పెట్టనవసరం లేదు. ఈ మంత్రి గారు, మార్కెటింగ్ మంత్రి గారు ఇద్దరూ కలిసి కాన్‌స్టిట్యుయన్సీ హెడ్‌క్వార్టర్స్‌లో గొడౌన్స్ కట్టించవచ్చు. ఎందుకంటే ఎఫ్‌సిఐ సీనియర్ ఏరియా మేనేజర్ ఐదేళ్లు ఒటారు కాబట్టి వారి దగ్గర గ్యారంటీ తీసుకుంటే అయిపోతుంది. ఈజీ స్కీం సార్ ఇది. దయచేసి బాగా ఆలోచించమని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్ ఎగ్జామిన్ దిస్ ......

శ్రీ జూపల్లి కృష్ణారావుః అధ్యక్షా, ఈ గొడౌన్ల నిర్మాణానికి సంబంధించి ఎఫ్‌సిఐ గ్యారంటీ ఇవ్వాలి. అట్లాగే గౌరవ సభ్యులు కోరిన ప్రకారం సివిల్ సప్లైస్ శాఖ ద్వారా మండల హెడ్‌క్వార్టర్స్‌లో ఒక సివిల్ సప్లైస్ గొడౌన్ కన్‌స్ట్రక్ట్ చేసే విషయం పరిశీలిస్తాము. మనమయితే ఫుడ్‌కార్పోరేషన్ ద్వారా ఎఫ్‌సిఐ గొడౌన్ నుండి ఎమ్ఎల్ఎస్ పాయింట్ వరకు ట్రాన్స్‌పోర్ట్ చేస్తున్నాము. దానికి గాను రు. 90 కోట్లు సంవత్సరానికి ఖర్చు

చేస్తున్నాము. అది ఆదా కావటం కొరకు దానిని పరిశీలన చేస్తాము. ఏమాత్రం అవకాశమున్నా ప్రయత్నం చేస్తాము.

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ ఎగ్జామిన్ ఇట్...... ఎస్ఎన్క్యు నెంబర్ 1530 మినిస్టర్ ఫార్ సివిల్ సప్లైస్ ........ మినిస్టర్ గారూ, ఐ థింక్ ది మెంబర్ ఈజ్ నాట్ హియర్ ..... జస్ట్ టెల్ ది ఆన్సర్ ........

## కుత్బుల్లాపూరు నియోజకవర్గంలో రేషన్ దుకాణాలకేటాయింపు

**ప్రశ్న నెం. 240–బి (1530–హెచ్)**

శ్రీ కూన శ్రీశైలం గౌడ్ (కుత్బుల్లాపూర్) – గౌరవనీయులైన ఆహార, పౌర సరఫరాలు, లీగల్ మెట్రాలజీ, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) ప్రభుత్వం, గత కొద్ది సంవత్సరాలుగా హైదరాబాదు చుట్టుపక్కల ప్రాంతాలలో, ముఖ్యంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రేషను దుకాణాలను మంజూరు చేయనందున ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) రేషను దుకాణాల కేటాయింపు కోసం రేషను దుకాణాల సంఘం హైకోర్టు నుండి స్టే ఉత్తరువులను పొందిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) స్టే ఉత్తరువులను ఖాళీ చేయించడానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోని విషయం వాస్తవమేనా;

(ఈ) నిత్యావసర సరుకుల కేటాయింపు కోసం వేలాది రేషను కార్డులు పెండింగులో వున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఉ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**ఆహార, పౌర సరఫరాలు, లీగల్ మెట్రాలజీ, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ జూపల్లి కృష్ణారావు):**

(అ) లేదండీ. రాష్ట్రంలో కార్డుల హేతుబద్ధీకరణకు తాత్కాలికంగా 2850 కొత్త చౌకధరల దుకాణాలను తెరవడానికి ప్రభుత్వం 17.09.2007 తేదీగల ఎం.ఎస్.నెం. 35 జీఓలో ఉత్తరువు జారీచేసింది.

(ఆ) అవునండీ. గౌరవ హైకోర్టు 29.09.2008 తేదీన నెం. 9085/09 రిట్ పిటీషన్‌లో విభజన ఉత్తరువులను నిలిపివేసింది.

(ఇ) లేదండీ. కౌంటరు అఫిడవిటు దాఖలు చేయడంపై, జారీ అయిన ఉత్తరువులు, ఎం.ఎస్.నెం. 35 జీఓలో జారీ అయిన మార్గదర్శక సూత్రాలకు విరుద్ధంగా లేవని గౌరవ హైకోర్టు అభిప్రాయపడింది. 23.06.2009 తేదీగల డబ్ల్యూ.పి.ఎం.పి. నెం. 1780/09 లోని స్టే ఉత్తరువులను రద్దు చేసింది.

(ఈ) లేదండీ. అర్హత గలిగిన రేషను కార్డులన్నింటికీ నిత్యావసర సరుకులను పంపిణీ చేయడమవుతున్నది.

(ఉ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

మిస్టర్ స్పీకర్ః బ్రేక్ ఫార్ టెన్ మినిట్స్.....

(సభ మధ్యాహ్నం 12.33 గంటలకు వాయిదా పడింది)

మ.1.00

(The House re-assembled at 1.00 P.M. with the Hon'ble Dy.Speaker in the Chair)

MR.DEPUTY SPEAKER : Now we will go on to moving of Demands.

## 2010–2011 సంవత్సరానికి వార్షిక ఆదాయ–వ్యయ పట్టిక (బడ్జెట్)–

## i) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు

SRI ANAM RAMNARAYAN REDDY : Sir, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs.4313,19,61,000/- under Demand No. XVII (17) - Municipal Administration and Urban Development."

SRI VATTI VASANTH KUMAR : (Deputizing the Hon'ble Minister for Panchayat Raj, Minister for Rural Development) : Sir, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs. 3347,65,40,000/- under Demand No.XXXI (31) – Panchayat Raj."

SRI VATTI VASANTH KUMAR : Sir, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs. 3544,27,80,000/- under Demand No.XXXII (32) – Rural Development."

MR.DEPUTY SPEAKER : Demands moved. Cut Motions from 580-767 are deemed to have been moved(అనుబంధము). We shall now go into the Demands.

## ii) సంక్షేమ డిమాండ్లపై చర్చ (కొనసాగింపు)

SRI AKBARUDDIN OWAISI : Hon'ble Deputy Speaker Sir, The first batch of Demands coming up for discussion consists of Welfare Sector and Housing. These Demands relating to Social Welfare, Tribal Welfare, Backward Classes Welfare, Minorities Welfare, Women Development and Child Welfare, Disabled Welfare and Housing account for budgetary allocations of Rs. 8,422 crore.

The allocation looks impressive. But, it actually works out to just 7.4% of the State's total budgetary allocations of Rs.113.660 crore even though all the weaker sections (Women, SC, ST, BC and Minorities) account for 90% of the state's population. This shows how inadequate these allocations are for these sections in general and the Minorities in particular.

Sir, when we talk about B.C. Welfare, for the year 2009-10, the amount allocated is very meager. Out of Rs. 630 crore, only Rs.330 crore has been released. 48% of the amount has not yet been released. Only eight days are left for the financial year to end. But, still that amount has not yet been released. The same situation is there for SCs. 48% of the allocated budget has been released. The rest 52% of the allocated fund is yet to be released for SCs. In the case of Minorities also, the same situation prevails. The applications, are received r™èþ the Minorities Welfare Department and the amount allocated and the budget released again amounts to 30% shortfall.

Sir, the Chief Minister has reiterated that " Welfare of Minorities has always been a priority for our Government." For providing coaching to the Minorities students, for entrance to professional Colleges, the Centre for Educational Development of Minorities, is functioning under the aegis of Osmania University. A provision of Rs.237 crore has been made in budget estimates for the year 2010-11 for Minorities Welfare Department. Allocations are made, but if we have to go into the details, we are very saddened to say that many of the Schemes have been abandoned. Many of the Schemes have been left and they were not attended to.

The Annual Plan document dismisses " welfare of Minorities' in just one paragraph. "To assist Weaker Sections of Minorities for their economic development under various schemes, an amount of Rs.231.93 crore was provided in the budget for the year 2010-11. To promote literacy among Minorities, an amount of Rs. 165.40 crore under the State plan outlay and Rs. 45 crore under Central share is provided in the budget 2010-11 under scholarships and reimbursement of tuition fees," it points out.

The Socio- Economic survey 2009-10 is no better as it devotes only 2 pages out of 276, to Minorities Welfare. The survey briefly discusses the budgetary allocations and achievements of A.P. State Minorities Commission, A.P. State Finance Corporation, A.P. Wakf Board, Urdu Academy, CEDM and A.P. State Haj Committee, etc.

Before I go into the Demands, and outcome budget for Minorities Welfare and analysis of the narrative in the socio- economic survey, I would like to lodge my strong protest over dis-continuance of budgetary allocations for certain schemes for minorities namely, Repairs to Masjids, Repairs to Churches and Assistance for Christian Pilgrimage. There is no provision for Grant-in-aid to A.P.State Wakf Board next year.

Similarly, no financial allocation was made for several schemes of Urdu Academy- namely, Construction of Urdu Ghar cum Shadhikhanas, A.P. Open Urdu Schools, Provision of Infrastructure Facilities to Urdu Schools, Provision of Computers to Urdu Madarasas, Financial Assistance to Urdu Medium Schools and Printing of Urdu Medium Text Books.

Sir, when I was going through the Minutes of the 169th Meeting of SLBC of Andhra Pradesh, I was very surprised to see that injustice has been caused not only to Minorities but also to the BCs. The Annual Target units - 4140, Sponsored units - 6705, Sanctioned units - 2847. Out of the 4140 units, the grounded are only 1249. Only 30% have been grounded. The Financial year is going to close within a week. If we see, Rajiv Abyudaya Yojana Scheme, the Annual Target units - 13,015, the Sponsored units - 7757, the Sanctioned units - 4343. Out of the target of 13,015 units, the grounded are only 2249. That is only 17%. This is the injustice, which has been meted out to Backward Classes. This is not my document, but the document of 169th Meeting of SLBC of Andhra Pradesh, which was also attended by the Hon'ble Chief Minister. This is the state of Minorities in the State of Andhra Pradesh.

I would like to draw your attention to page No. 153. Action Points - all the banks are requested to complete the process of grounding before February, 2010. This is what

is written in the book. When was this meeting conducted? The meeting was conducted on 8th of March, 2010 and this what is have to they are mentioning about in the Government Document. Is this the justice? When we see the status of Minorities, which the Government claims, they are the champions of the Minorities and protecting the rights of the Minorities, the ground reality is totally different. The annual target for Minorities is Rs.4 crore. Number of applications - 1791 amounting to Rs.4 crore. Number of applications received - zero. Percentage of target – zero. Amount spent – zero. Is this what is being given to Minorities? Is this what is being given to BCs, SCs, and STs? Where is this Government heading to? Hardly, eight days are left. If this amount is not utilized, the funds will get lapsed. This is the reality.

Sir, I would also like to point out the various schemes, which have been stopped. For Minorities Welfare, Development of Minorities, Women and Children in Urban and Rural Areas on lines of DWCRA for the year 2008-2009, Rs.3 crore was allotted. For 2009-2010, not even a single rupee has been given under this Head of Account. This scheme has totally been abolished. I want to know the reasons for the same. For Integrated Development of Minorities in the Old City of Hyderabad, for the year 2005-2006, Rs.80 crore was allotted and again, in 2007-2008, Rs.50 crore was allotted and for the year 2009-2010, no amount has been given. Why this injustice to minorities Sir? Under Assistance of Voluntary Organizations for Health Camps, for the year 2005-2006, Rs.15 crore was allotted. For the years, 2007-2008, 2008-2009, 2009-2010 and for 2010-2011, no amount was allotted.

For Construction of Hostel Buildings, an amount of Rs.5 lakh was allotted for the year 2008-2009. But this year – zero. For Construction of Residential School Buildings, Rs.3 lakh was allotted for the year 2008-2009 and this year, not even a single rupee has been given. For Development of Properties other than Wakf, (Churches, Gurudwaras, etc, Rs.1.50 crore was allotted last year. But this year – zero. Sir. For Micro Credit to Self Help Groups (SHGs), Rs.3 crore was allotted in the last year's Budget and in this year's budget, not even a single rupee has been allotted. Under M.A.D.Scheme, Rs.2 crore was allotted and this year, it is zero. Subsidy on Bankable Schemes, Assistance for Christian pilgrimages Rs. 2 crore was sanctioned but this year it is zero. For Repairs to Churches, Rs. 1 crore was allotted last year whereas, this year it is zero.

Coming to the A.P. Wakf Board, for repairs, maintenance and protection of Wakf Properties, last year Rs.6.5 crore was allotted and this year it is zero. Under ther than Wakf Institutions, Grant- in- aid to A.P. State Wakf Board, last year, we had Rs.65 lakh but this year, the Grant- in-aid has been reduced to Rs.30 lakh. Grant- in- aid as revolving fund to A.P. State Wakf Board for Development of Wakf institutions, in the year 2008 and 2009 we had Rs. 1.30 crore and this year the amount is zero. And again if we see preparing Scheme for Developing Wakf Institutions, we had Rs. 60 lakh but in 2009-2010, it is zero. For repairs to Masjids, last year Rs. 4 crore was allotted and this year only Rs.85 lakh have been allotted.

మ.1-15 to 125 p.m.

